In Public domain. Digitization Muthulakshmi Research Academy

संस्कृत अकाडमी ग्रन्थमाला - 94

सुरपुरसङ्क्षिप्तराजकीयेतिहासः



सम्पादनं तेलुगु अनुवादश्च

डा. के. वरलक्ष्मीः
उपनिदेशिका

संस्कृत अकाडमी
राष्ट्रियसंस्कृतसंस्थानेन मानिता आदर्शशोधसंस्था
उस्मानियाविश्वविद्यालयः
हैदराबाद्
2013

In Public domain. Digitization Muthulakshmi Research Academy

In Public domain. Digitization Muthulakshmi Research Academy

संस्कृत अकाडमी ग्रन्थमाला - 94

सुरपुरसङ्क्षिप्तराजकीयेतिहासः

सम्पादनं तेलुगु अनुवादश्च

डा. के. वरलक्ष्मीः

उपनिदेशिका

संस्कृत अकाडमी

राष्ट्रियसंस्कृतसंस्थानेन मानिता आदर्शशोधसंस्था

उस्मानियाविश्वविद्यालयः

हैदराबाद्

2013

In Public domain. Digitization Muthulakshmi Research Academy

Sanskrit Academy Series—94
Surpurasankshiptarajakeeyetihasah—Edited by
Dr. K. Varalakshmi

ISBN—978-93-80171-29-6
This publication has been brought out with the financial assistance of Rashtriya Sanskrit Sansthan, (Deemed University) Ministry of Human Resource Development Govt. of India, New Delhi

Publisher & Chief Editor: Director

Sanskrit Academy

Year: 2013
Copies: 300
Price: Rs. 100/-

Copies can be had from:
Director
Sanskrit Academy
Adarsha Shodha Sansthan
Osmania University
Hyderabad-500 007
Phone & Fax : 040-27070281
Email: sanskritacademyhyd@gmail.com
Web: osmania.ac.in\sanksritacademy

Printed at : Karshak Art Printers, Hyderabad

In Public domain. Digitization Muthulakshmi Research Academy

प्राक्कथनम्

सुरपुरसङ्क्षिप्तराजकीयेतिहासः इति ऐतिहासिकी रचना सुरपुर संस्थानस्याविर्भावं विकासमवनतिञ्च वर्णयति। क्रि.श. 1515 तमे वर्षे आविर्भूतं सुरपुरसंस्थानम् अन्तिमनृपस्य राजा वेङ्कटनायकस्य दुर्मरणात् क्रि.श. 1858 तमे वर्षे विलयमगच्छत्। रचनेयं कर्गदेषु उपलभ्यमाना हस्तलिखिता मातृका। मातृकायां षष्ठि पृष्ठानि सन्ति। तेलुगुपाठकलोकः स्वराज्ये प्रवृत्तमितिहासं जानन्त्विति धिया संस्कृतरचनेयं तेलुगुभाषया अनूदिता।

रचयिता – रचनायाः मङ्गलश्लोकानाम् अन्ते रचयितुः नाम उल्लिखितमस्ति। ततोऽप्यधिकं विवरणं रचनायां कुत्रापि नोपलभ्यते। सूरिविजयः इति अस्यैव रचयितुः अन्यरचनां संस्कृत अकाडमी अमुद्रापयत् यत्र विवरणं प्राप्यते। रचयिता पेरुमाल् गुण्डाचार्यः प्रवरनाम्ना श्रीनिवासः इति। वाधूल सीताम्बावेङ्कटार्यौ अस्य पितरौ आस्ताम्। सुरपुरवास्तव्य इत्यपि ज्ञायते।

कालः – रचनायाः कालविषये न किमपि विवरणम् उपलभ्यते। अस्यैव रचयितुः सूरिविजयः इति अन्यरचनायाः कालः क्री.श. 1961। अतः सुरपुरसङ्क्षिप्तराजकीयेतिहासः इति रचना क्री.श. 1961 तमवर्षात् पूर्वं वा तदनन्तरं वा रचिता स्यात्। सुरपुरसंस्थानस्य राजानः गोसलवंशीया इति प्रख्यातिं गताः। अस्य वंशस्य मूलपुरुषः कल्पनायकः इति अवगम्यते। रचनान्ते वंशावलिं रचयिता प्रादात्। संस्कृतरचनेयं सुरपुरराज्ञां पराक्रमं, मुगलचक्रवर्तिना सह आयोधनं, सुरपुरशासने आङ्ग्लशासकानां चञ्चुप्रवेशं, ततः जातां संस्थानस्य अवनतिं, अन्तिमराज्ञा राजावेङ्कटनायकेन कृतां स्वातन्त्र्यसमरक्रान्तिं, तस्य आत्मत्यागं, सुरपुरसंस्थानस्य विध्वंसनञ्चोप वर्णयति।

रचनावैशिष्ट्यम् – सरलसंस्कृतभाषया उपनिबद्धमिदं गद्यं काव्यत्वेन परिगणयितुं न शक्यते। यतो हि 'तददोषौ शब्दार्थौ सगुणावनलङ्कृती पुनः क्वापि' इति काव्यप्रकाशकारः 'मम्मटः' स्पष्टयति। गद्यरचनायामस्यां माधुर्यप्रसादौजोगुणाः न लक्ष्यन्ते। अलङ्काराणां च्छाया न सन्दृश्यते।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

रसनिवेशः नैव लक्ष्यते। शब्दार्थौ अदोषौ भवेतामित्यपि काव्यलक्षणं निर्दिशति। किन्तु रचनायामस्यां सन्ति दोषाः। तर्हि कथमिदं मुद्रणार्हमस्ति इति आलोच्यते चेत् कारणं भवितुमर्हति सुरपुरसंस्थानस्य नायकानां संस्कृतविद्वत्पोषणम् संस्कृतिपरिरक्षणञ्च। महान् विद्वान् 'डाँ .वि .राघवन् ' 'मद्रास् ओरियण्टल् लैब्ररीतः' 'सुरपुरराजुल वंशावलिः' नाम 'तेलुगु कैफियत्' सङ्गृह्य तदाधारेण 'सुरपुरसंस्थानचरित्रं' व्यलिखत्।

सुरपुरनायकाः रामभक्तस्य गुहस्य वंशीयाः, तेषां जीविका आखेटः, प्रान्तीयभाषया बेडर इति व्यवहृताः, मैसूरस्थरत्नगिरितः महाराष्ट्रस्य दक्षिणभागं प्रति आगता इति 'डाँ .वि .राघवन् ''सुरपुरसंस्थानचरित्रं' इति रचनायामुदलिखत्। श्रीमान् सुरवरं प्रतापरेड्डिमहोदयः 'गोलकोण्डकवुलु' नाम्न्यां सञ्चिकायामपि सुरपुरपण्डितानां संस्कृतसाहित्यं प्रति कृतां साहितीसेवां व्यावर्णयत्।

मेदास् टेलर् इति ब्रिटिष् सर्वकारस्य प्रतिनिधिः सुरपुरे क्रि.श. 1841तम वर्षतः क्रि.श. 1852तम वर्षपर्यन्तं न्यवसत्। अस्य संरक्षणे एव सुरपुरसंस्थानस्य अन्तिमनृपतिः राजा वेङ्कट नायकः अवर्धत। तं राजानं राजनीतिज्ञञ्चाकरोत्। टेलरः हैदराबाद्संस्थानाधिपतेः निजामात् स्वीकृतात् ऋणात् सुरपुरं सकुशलममुञ्चत् टेलरः अकुण्ठितदीक्षया सुरपुरस्य अराचकतां दुःस्थितिञ्च

COLONEL MEADOWS TAYLOR 1872.
By permission of Messrs. Chancellor & Son, Dublin
Frontispiece.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

दूर्यकरोत्। स एवं [illegible] राजभवनं सुरपुरे निर्मापितवान्। तद्भवनम् अद्यापि विराजते। टेलर् मञ्जिल् नाम्ना अन्तर्जाल-पुटेषु दरीदृश्यते। कर्णाटकस्य चारित्रकस्थलेषु अन्यतममस्ति। सुरपुरसंस्थानं विलुप्तं गतं चेदपि सः प्रदेशः सोरपुर इति आधुनिकनाम्ना व्यवह्रियते। साम्प्रतं सोरपुरं कर्णाटकस्य गुल्बर्गामण्डलान्तर्गतं जातम्।

यदा राजा वेङ्कटनायकः राज्यपालनाय अर्हः सञ्जातः तदा तस्मै राज्याधिकारं दत्वा वराडमण्डलस्य मण्डलाधिकारिपदवीं वोढुं सुरपुरात् निरगच्छत्। तस्य जीवनकालः क्रि.श. 1808 तमवर्षादारभ्य क्रि.श.1876 तम वर्षपर्यन्तमासीदिति स्वेनैव रचितेन जीवनचरितेन ज्ञायते। 'The Story of My Life' इति नाम्ना तत्पुस्तकं स्वजीवनस्यान्तिमकाले टेलरः व्यरचयत्। सुरपुरे यावन्तं कालं न्यवसत् तावत्पर्यन्तं जाताः घटनाः सर्वा अपि टेलरः व्यावर्णयत्। स्वस्य निर्गमनानन्तरं सञ्जातं सुरपुरस्यान्तिमनृपतेः दुर्मरणमपि उदलिखत्।

इत्थं त्रिचतुराः रचयितारः सुरपुरस्य काञ्चन विशेषान् व्यलिखन्। पुर्णेतिहासस्तु एतासु रचनासु नोपलभ्यते। 'सुरपुरसङ्क्षिप्तराजकीयेतिहासः' इति रचनायामेव पूर्णं चरित्रं सङ्क्षिप्ततया वर्णितम्।

पेरुमाल् गुण्डाचार्यः प्रवरनाम्ना श्रीनिवासः 'सुरपुरसङ्क्षिप्तराजकीयेतिहासः' इति रचनायाः कर्ता सुरपुरवास्तव्यः एव। यद्यपि प्राक्तनैः विद्वद्भिः सुरपुरसंस्थानस्य विशेषाः वर्णिताः तथापि 'सुरपुरसंङ्क्षिप्तराजकीयेतिहासः' इति रचनायां संस्थानस्य समग्रसमाचारः निक्षिप्तः। तं समाचारं संस्कृतलोकः पठित्वा संस्कृत भाषायाः, संस्कृतसाहित्यस्य च परिरक्षकाणां सुरपुरनायकानां श्रेष्ठत्वं, भारतीयेतिहासे सुरपुरसंस्थानस्य महत्वञ्च जानात्विति धिया 'सुरपुरसंङ्क्षिप्तराजकीयेतिहासः' इति रचनां संस्कृत अकाडमी मुद्रणार्थं स्व्यकरोत्। सुरपुरसंस्थानस्य विकासेन संस्कृतक्षेत्रस्य उन्नतिः सांस्कृतिक वैभवस्य विकासः, संस्थानस्य अवनत्या संस्कृतक्षेत्रस्य ह्रासः संस्कृतेः विनाशश्च अजायत।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

पिठापुरं, विजयनगरं, उर्लाम्, लक्कवरं, कर्वेटिनगरं, गद्वाल्, नूजिवीडु, मुक्तेश्वरं, वेङ्कटगिरिः, सङ्गमवलसः, सुरपुरम् इत्यादीनि आन्ध्रदेशीयानि प्रसिद्धसंस्थानानि आसन्। संस्कृतभाषायाः साहित्यस्य च पोषणे विकासे च महत् योगदानं कृतवत्सु संस्थानेषु अन्यतमं सुरपुरसंस्थानम्। तत्संस्थानस्य इतिहासावलोकनेन वयम् आधुनिकभारतीयाः विशिष्य संस्कृतज्ञाः संस्कृतभाषाक्षेत्रस्य विनाशः कथमभूदिति अवगच्छेम। हैद्राबादसंस्थानस्य निजामः, अवरङ्गजेबः, आङ्ग्लेयाश्च संस्थानं व्यनाशयन्निति स्पष्टयत्ययं सुरपुरसङ्क्षिप्तराजकीयेतिहासः।

सुरपुरसंस्थानस्य संस्कृतपण्डिताः – संस्कृतक्षेत्रं प्रति तेषां योगदानम्

सुरपुरसंस्थानं संस्कृतपण्डितान् अपोषयत् ये च संस्कृतक्षेत्रं प्रति महद् योगदानम् अकुर्वन्। सुरपुरे शतमर्षणगोत्रस्थाः श्रीशैलतिरुमलबुक्कपत्तन वंशजाः पण्डितवरेण्याः आसन्। तेषां नामानि रचानाश्च अत्र प्रस्तूयन्ते।

क्र. सं	नाम	रचनाः
1.	वेङ्कटाचार्यः	1. देशिकाशतनामस्तोत्रम्
		2. काव्यालङ्करसङ्ग्रहः
2.	अण्णयार्यः (द्वितीयः)	1. आचार्यविंशतिः
		2. अभिनवकर्णामृतम्
		3. रसोदरभाणः
		4. तत्त्वगुणादर्शचम्पूः
		5. आनन्दतारतम्यखण्डनम्
		6. व्यवहारिकत्वखण्डनसारः
		7. देशिकयशोभूषणम्
3.	श्रीनिवासः (द्वितीयः)	नीतिशतकम्

In Public domain. Digitization Muthulakshmi Research Academy

4. श्रीनिवासाचार्यः

1. मञ्जराजचम्पूः
2. दुर्मदनिर्मथनम्
3. जाम्बवतीपरिणयम् – काव्यम्
4. तत्त्वमार्ताण्डप्रभामण्डलम् –वेदान्तम्
5. राजशेखरचरितम् – काव्यम्
6. सुरपुरवेङ्कटगुरुचरितम्
7. शतघण्टावधानम्
8. श्रीनिवासविलासः
9. वीरशैवशिरस्तदानम्
10. दुर्विग्रहणीग्रहम्
11. किरीटिवेङ्कटाचार्यविजयवैजयन्ती नाटकम्
12. राजवंशरत्नावलिः
13. लक्ष्मीसरस्वतीदण्डकम्
14. विष्णुस्तुतिव्याख्या
15. रहस्यत्रयसारार्थः
16. गङ्गास्तुतिः
17. आङ्ग्लेयजर्मनीयुद्धविवरणम्
18. प्रपत्तपदवी
19. हयग्रीवपञ्चाशत् (प्राकृतम्)
20. नरकेसरिस्तुतिः (प्राकृतम्)
21. दशावतारस्तोत्रम्
22. विजयदशमीनिर्णयः (तेलुगु)

5. रङ्गाचार्युलु

1. गुणरत्नाकरम् 2. पद्मिनीपरिणयचम्पूः

6. वेङ्कटाचार्यः

1. सिद्धान्तवैजयन्ती
2. सिद्धान्तरत्नावलिः

In Public domain. Digitization Muthulakshmi Research Academy

सुरपुरसङ्क्षिप्तराजकीयेतिहासः इति गद्यरचना हस्तलिखितप्रतिम् आधारीकृत्य संशोध्य तेलुगु भाषया अनूद्य संस्कृत अकादम्या प्रकाश्यते।

राष्ट्रियसंस्थानस्य वित्तीयसहायेन इयं कृतिः मुद्राप्यते। अकादमी राष्ट्रियसंस्कृतसंस्थानस्य उपकुलपतिभ्यः प्राचार्येभ्यः श्रीमद्भ्यः राधावल्लभत्रिपाठिवर्येभ्यः कार्तज्ञ्यं निवेदयति।

प्रतिपदं प्रत्येकस्मिन् कर्मणि चानुपमं प्रोत्साहनं कुर्वद्भ्यः प्रबन्धसमितेः अध्यक्षेभ्यः प्राचार्येभ्यः एस्. सत्यनारायणमहोदयेभ्यः अन्येभ्यः सदस्येभ्यः धन्यवादं समर्पयति।

कृतेरस्याः सम्पादनकर्मणि सहकारं दत्तवद्भ्यः अकादमी कर्मचारिभ्यः कार्तज्ञ्यं विनिवेदयति।

डा. के. वरलक्ष्मीः
उपनिदेशिका
संस्कृत अकादमी
उस्मीनिया विश्वविद्यालयः
हैदराबाद्

In Public domain. Digitization Muthulakshmi Research Academy



1



2

1&2 – मेदास् टेलरः इति आङ्गलसर्वकारप्रतिनिधिना सुरपुरे निर्मितं स्वनिवासभवनं भवनान्तर्भागश्च। भवनमेतद् अद्यापि सुरपुरे (गुल्बर्गा मण्डलान्तर्गते आधुनिकनाम्ना व्यवह्रियमाणे सोरपुरे) विराजते। टेलर् मञ्जिल् इति प्रसिद्धिं गतम्।



THE

STORY OF MY LIFE

BY THE LATE

COLONEL PHILIP MEADOWS TAYLOR

EDITED BY HIS DAUGHTER

WITH A PREFACE BY HENRY REEVE

(1877)

NEW EDITION, WITH INTRODUCTION AND NOTES

BY

HENRY BRUCE

HUMPHREY MILFORD

OXFORD UNIVERSITY PRESS

LONDON EDINBURGH GLASGOW NEW YORK

TORONTO MELBOURNE CAPE TOWN BOMBAY

3

3. मेदास् टेलरेण रचितं पुस्तकं 'The Story of My Life ' यस्मिन् सुरपुरसंस्थानस्य अन्तिमनृपतेः राजा वेङ्कटप्पनायकस्य कालीनाः विशेषाः व्यावर्णताः।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

In Public domain. Digitization Muthulakshmi Research Academy

सुरपुरसङ्क्षिप्तराजकीयेतिहासः

सुरपुरेतिहासलेखकेभ्यः सनमोवाकं कार्तज्ञम्
पदे पदे प्रस्खलतस्सन्तस्सन्त्ववलम्बनम्
निराभरणसुन्दरीगीः

पेरुमाल्गुण्डाचार्यः
विद्याभूषणम्
सुरपुरम्

In Public domain. Digitization Muthulakshmi Research Academy

– श्रीः –

गोसलवंशीयानां चरित्रमतिसहजधैर्यवीर्यवताम्।
यत्नं करोमि लिखितुं सदमलप्रशस्तिकीर्तिजुषाम्।।
मम साहसं प्रगल्भं क्षाम्यन्तु बुधा विमत्सराः कृपया।
अवलम्बनमीहेऽहं सविनयमितिहासतत्वविदाम्।।
अन्तिमनृपतेः शौर्यं स्मरणीयं मरणभीतिबहुदूरम्।
स्वातन्त्र्यानलपूतं वरमतिविशुद्धत्यागसुखम्।।
वेङ्कटनृपतेर्हृदयं स्वायत्तस्वाभिमानसर्वस्वम्।
भगवद्भक्तिसुपूतं कठोरमरिचित्तविक्षोभम्।।
स्वातन्त्र्यालयमध्यस्थनंदादीपस्य त्यागिनः।
वेङ्कटनृपतेः कीर्त्यै राजतां च कृतिर्मम।। **कृष्णदासः**

మిక్కిలి సహజమైన ధైర్యాన్ని, వీరత్వాన్ని కలిగిన నిర్మలమైన ప్రశస్తి, కీర్తి కలిగిన గోసలవంశీయుల చరిత్రను రాయటానికి ప్రయత్నిస్తున్నాను.

అసూయారహితులైన విద్వాంసులు కృపతో నా సాహసాన్ని, ప్రగల్భత్వాన్ని క్షమించగలరు. ఇతిహాసతత్త్వజ్ఞుల ఆసరాను వినయ పూర్వకముగా కోరుకొనుచున్నాను.

మరణభీతినెరుగని, స్వాతంత్ర్యాగ్నిచే మిక్కిలి పవిత్రమొందిన, శ్రేష్ఠమైన, సుఖత్యాగముచే పవిత్రమొందిన, అంతిమనృపతి శౌర్యము స్మరింపదగినది.

వేంకటనృపతి హృదయము స్వాయత్తము, స్వాభిమానమే సర్వస్వముగా భావించునట్టిదియు భగవంతునిభక్తిచే పవిత్రము నొందినదియు కఠినమైనదియు శత్రుహృదయములను కంపింప చేయునదియు అయివున్నది.

స్వాతంత్ర్యమనెడి దేవాలయము మధ్యలోనున్న అఖండ దీపమువంటి త్యాగశీలియైన వేంకటనృపతి యొక్క కీర్తికొరకు నా కృతి వెలుగొందుగాక.

కృష్ణదాసః

In Public domain. Digitization Muthulakshmi Research Academy

सुरपुरसङ्क्षिप्तराजकीयेतिहासः

–प्रस्तावना–

दक्षिणदेशे स्वस्य पास्पर्धिनं फिरङ्गीसैन्यं सुरपुरराज्यभूपालस्य छिन्नकरवेङ्कटनायकस्य विकोशखड्गिणां सहायेन साहसेन केवलं क्षात्रधर्मस्य कृते कृतेन अपरिहार्यं बलिदानेन च सम्प्राप्तं जयं स्वकीयजयमित्येव विनिश्चित्य असपत्नं राजकीयप्रभावं विस्तारयन्तस्तदात्वे भूपालानां मिथः अन्तःकलहान् जनयन्तः षड्यन्त्ररचनानुकूलैः न्यायान्यायोपायैः कूटनीतिपराः क्रिस्तुमतं तन्मठाधिपैरेकेत्र प्रचारयन्तोऽन्यत्र पूर्वसमुद्रतीरप्रदेशान् संस्थानानि च स्वाधीने आनयन्तः कुटिलकुतन्त्रैः वङ्गदेशं वशीकृत्य अन्तःकलहैः अधिकारहेतोः क्रियमाणैर्युद्धैः जीर्णमिव मृतमिवावस्थितम् अवशेषं गोसलसाम्राज्याधिपं सालभञ्जिकावत् कृत्वा आङ्ग्लसाम्राज्यविस्तारकृत्यं विधातुं यतमानाः आङ्ग्लाः उद्युक्ताश्चासन्।

సురపురసంక్షిప్తరాజకీయేతిహాసః

ప్రస్తావన

దక్షిణదేశములో తమ శత్రువైన ఫిరంగిసైన్యమును సురపురరాజ్యభూపాలుడైన ఛిన్నకర వేంకట నాయకుని వికోశ ఖడ్గధారులైన సైనికుల సహాయముతోను, సాహసముతోను క్షాత్రధర్మము కొరకే చేసిన అపరిహార్యమైన బలిదానముతోను జయించగా, ఆ జయమును తమదిగానే భావిస్తూ శత్రుశేషరహిత రాజకీయప్రభావమును విస్తరింపజేస్తూ, ఆనాటి రాజుల మధ్య అంతర్గతకలహాలను సృష్టిస్తూ, షడ్యంత్రరచనకనుకూలమైన న్యాయ-అన్యాయోపాయాలతో కూటనీతిపరులు ఒకప్రక్క క్రైస్తవమతమును ఆ మఠాధిపతులచే ప్రచారం చేయిస్తూ, మరొకప్రక్క పూర్వసముద్రతీర ప్రదేశాలను, సంస్థానాలను ఆక్రమిస్తూ, కుటిలకుతంత్రములతో వంగదేశమును వశపరచుకొని, అధికారానికై అంతఃకలహములతో జరుగుతున్న యుద్ధాలతో జీర్ణించిపోయినట్లుగా, జీవన్మృతుడుగా మిగిలిన గోసలసామ్రాజ్యాధిపతిని కీలుబొమ్మను చేసి బ్రిటిషుసామ్రాజ్యమును విస్తరిల్లజేయుటకు ఆంగ్లేయులు ఉద్యుక్తులైయుండిరి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

स्वसाम्राज्यस्थापनाय शनैः शनैः कबलितसम्पूर्णं भारतम् आङ्ग्लसिंहं धिःकृत्य पराधीनतामसहमाना झान्सीलक्ष्मीदेवी निर्जितभया धीरा निस्सहाया एकाकिनी स्वातन्त्र्यसर्वस्वा उत्तरदेशे भारतमातुश्चरणयोः स्वबलिदानप्रथमम्लानपुष्पं अर्पितवती।

समस्तभरतखण्डे महीशूरवडोदाबृहद्राज्ये वङ्गपाञ्चालराजपुत्रस्थान-महाराष्ट्रादिस्वातन्त्र्यप्रियाणामतुलितवीर्यवतां राज्यानां धीराः वीरा अपि आङ्ग्लविभवमुरीकृत्य अवनतशिरसः कलङ्किता अभवन्।

हैद्राबादसंस्थाननिजामः परदेशीयानाम् आङ्ग्लानां सहायको भूत्वा तेषां साम्राज्यस्थापनहेतुरभवत्। तैः सह भारतीयस्वातन्त्र्यसमरदमने तनुमनधनैः प्रायतत। एवं सति दक्षिणदेशे मुख्यतः कर्णाटके प्रथमतः कित्तूरराज्ञीनरगुन्दभूपालौ आङ्ग्लसैन्यविरुद्धे युध्यमानौ स्वर्गतौ।

తమ సామ్రాజ్యస్థాపనకై మెల్లమెల్లగా భారత దేశాన్నంతటినీ కబళించిన బ్రిటిషుప్రభుత్వమనే సింహాన్ని ధిక్కరించి, జయమొందిన ధీరురాలు, నిస్సహాయురాలు, ఒంటరి, స్వాతంత్ర్యమునే సర్వస్వంగానెంచిన, పరాధీనతను సహించని ఝాన్సీలక్ష్మీదేవి ఉత్తరభారతప్రాంతంలో భారతమాత చరణములందు తన బలిదానరూపంలో వసివాడని మొదటి పువ్వునుగా అర్పించినది.

సమస్తభరతఖండమందు మహీశూరవడోదా రాజ్యమందు, వంగ, పాంచాల, రాజపుత్ర, మహారాష్ట్ర మొదలైన స్వాతంత్ర్యాన్ని ఇష్టపడేటటువంటివి, పోల్చగరాని వీర్యవంతములైనవి అయిన రాజ్యముల యొక్క ధీరులు, వీరులు కూడా ఆంగ్లవైభవమునకు తలవంచినవారై కళంకితులైరి.

హైద్రాబాద్ సంస్థానపు నిజాము పరదేశీయులైన ఆంగ్లేయులకు సహాయకుడుగా నిలచి వారి సామ్రాజ్య స్థాపనకు కారకుడాయెను. వారితో కలసి స్వాతంత్ర్య సమరము నణచుటకై తనుమనధనములతో ప్రయత్నించెను. ఇట్టి స్థితిలో దక్షిణదేశములో ముఖ్యంగా కర్ణాటకలో తొలుతగా కిత్తూరురాణి నరగుందభూపాలుడు ఆంగ్లేయుల సైన్యమునకు విరుద్ధంగా పోరాడుతూ స్వర్గస్థులైరి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

स्वातन्त्र्यप्रियाणामग्रेसरः सुरपुरसंस्थानान्तिमराजः वीराधिवीरो गोसलवंशीयो वेङ्कटनायकः स्वातन्त्र्यप्रेम्णा आङ्लाधिकारं तृणीकृत्य स्वदेशसदभिमानाग्नावात्मानं महान्तं काष्ठभारमिति मत्वाऽतिहृष्टः पपात। तं स्वातन्त्र्याग्निं ज्वलन्तं जीवन्तं चाकार्षीत्। तस्य स्वातन्त्र्यप्रेम आत्माभिमानं धर्मरक्षणतत्परता संस्कृतिप्रीतिः कलाभिमानं विदुषां पोषणं च तद्वंशीयेषु पूर्वभूपालेषु सुस्पष्टमभवन्नेव। अतस्तेषां चरित्रं सांस्कृतिकवैभवं चादितः ज्ञातुं समञ्जसमेव।

उत्तरस्यां दिशि निजामः पश्चिमे आदिलशाही महाराष्ट्रराज्ये। तयोर्मध्ये गोसलनायकाः प्रायः स्वतन्त्राः। आदौ अवरङ्गविरुद्धं पश्चात् आङ्ग्लविरुद्धं योद्धारः प्रथितयशसश्च ।

–कल्पनायकः–

नायकानां प्रथमो नाम्ना कल्पनायक इति प्रथितः। क्रि.श. पञ्चदश च पञ्चदश तमे संवत्सरे कीर्तिमवाप।

స్వాతంత్ర్యప్రియులలో అగ్రేసరుడైన సురపుర సంస్థానపు అంతిమరాజు, వీరాధివీరుడు, గోసలవంశీయుడు వేంకటనాయకుడు స్వాతంత్ర్యప్రేమతో ఆంగ్లేయుల అధికారాన్ని తృణీకరించి స్వదేశసదభిమానాగ్నిలో తన్ను తాను అతి గొప్ప కాష్ఠభారమునుగా భావిస్తూ చాలా సంతసిల్లుచూ ఆహూతాయెను. ఆ స్వాతంత్ర్యాగ్ని ప్రజ్వరిల్లునట్లు, చల్లారకుండునట్లు గావించెను. అతని స్వాతంత్ర్యప్రేమ, కళాభిమానము, విద్వాంసుల పోషణ, అతని వంశీయులైన పూర్వపు రాజులయందు సుస్పష్టములుగానే ఉన్నాయి. కావున వారి చరిత్రను, సాంస్కృతికవైభవమును ఆరంభమునుండి తెలుసుకొనుట సమంజసమే.

ఉత్తరాన నిజాము, పడమట మహారాష్ట్రయందు ఆదిల్ షాహి, వారిరివురి నడుమ గోసలనాయకులు బహుశా స్వతంత్రులు. తొలుత ఔరంగజేబుతో, పిమ్మట ఆంగ్లేయులతో విరోధమును కలిగి యుండి యశస్సును పొందిన యోధులు.

-కల్పనాయకుడు-

నాయకులలో మొదటివాడు కల్పనాయకుడని పేరుపొందినాడు. క్రీ.శ. 1515వ సంవత్సరములో కీర్తిగాంచెను.

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

आदौ सः बलारीमण्डले हिरेतुंबुल इति स्थाननिवासी। तस्य सप्त पुत्रा आसन्। तदानींतनकाले विजयनगरसाम्राज्ये आनेगुन्दी मठाधिकारी साम्राज्यसंरक्षणाय तुङ्गभद्रनदीं यावत् चतुःशतघोटकारोहिणः गोर्कल् सङ्गमेश्वरचिक्कजन्तकल् इति स्थानेषु स्थापितवान्। कल्पनायकोऽन्य तमोऽश्वारोही। स महत्कार्यं कृत्वा मण्डलाधिकारिणा हतोऽभवत्। सः क्रि.श. पञ्चदश च त्रयोविंशतिवर्ष पर्यन्तमासीत्। तस्मादेव सुरपुरस्य राज्ञां सन्ततिरारभते। तदा प्रभृति तेषामितिहासे स्वातन्त्र्यप्रियता संस्कृतिरक्षणं भगवद्भक्तिपराकाष्ठतेत्यादयो दरीदृश्यन्ते। कल्पनायकस्य कनीयान् सुतः हनुमनायकः। पित्रा सह सातारामहाराष्ट्रभूपतेः सारसगढ सामन्तगढ युद्धेषु स्तुत्यं साहसं प्रदर्शितवान्। सन्तुष्टेन तेन नृपतिना

తొలుత అతడు బళ్ళారిమండలంలో 'హిరేతుంబుల' అనే ప్రాంతనివాసి. అతనికి ఏడుగురు కొమరులు ఉండిరి. ఆనాటి విజయనగర సామ్రాజ్యములో 'ఆనెగుంది' మండలాధికారి సామ్రాజ్యసంరక్షణకై తుంగభద్ర నది వరకు నాలుగువందల మంది అశ్వారోహులను 'గోర్కల్', 'సంగమేశ్వర్', 'చిక్కజంతకల్' అను స్థానములందు నియోగించెను. కల్పనాయకుడు ఆ అశ్వారోహులలో ఒకడిగానుండినాడు. మహత్త్వపూర్ణ కార్యమును నిర్వహించి మండలాధికారిచే హతుడాయెను. అతడు క్రీ.శ. 1523 వ సంవత్సరము వరకు జీవించెను. అతనినుండియే సురపురరాజ సంతతి ఆరంభమాయెను. ఆనాటినుండి వారి ఇతిహాసమందు స్వాతంత్ర్య ప్రియత్వం, సంస్కృతిరక్షణ, భగవద్భక్తి పరాకాష్ఠత మొదలయినవి కానవచ్చెడివి. కల్పనాయకుని చివరి కొడుకు హనుమనాయకుడు. తండ్రితో పాటు సాతారామహారాష్ట్రభూపతి యొక్క 'సారసగఢ్', 'సామంతగఢ్' యుద్ధములందు మెచ్చదగిన సాహసాన్ని ప్రదర్శించెను. సంతసిల్లిన ఆ రాజు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

तस्मै इण्डी हिप्परिणी अलमेक सिन्धगी बागेवाडि जालतवाड मुद्दबिद्वल निडुगुन्दी ग्रामेषु पञ्चशतं करधनं प्रतिसंवत्सरं प्राप्तुं अधिकारः प्रदत्तः। कल्पनायकस्तु धैर्यसाहसाभ्यां सामन्तगढ सारसगढदुर्गौ जित्वा सातारनृपतये दत्तवान्।

–चिक्कहनुमनायकः–

अयं ततोऽप्यधिकं प्रदेशं जित्वा मुद्गल् मुदरेड्डीतः नैरदुर्गं जलदुर्गमिति दुर्गे स्ववशीकृतवान्। मुद्गलस्थान एव गोसलपेट इति भागं क्रीतवान्। तदा प्रभृति गोसलवंशीयास्ते। अनन्तरं स "तावरगोरिदेशगत" इति अधिकारं स्ववशे कृतवान्। एवं चिक्कहनुमनायकस्य अभिवृद्ध्यधिकारौ पुरोभिवृद्धिं गतौ।

అతనికి 'ఇండీ', 'హిప్పరిణీ', 'అలమేక', 'సింధగీ', 'బాగెవాడి', 'జారుతవాడ', 'ముద్దబిద్వల', 'నిడుగుందీ' గ్రామములందు ఐదువందల రూపాయల పన్నును ప్రతి సంవత్సరము తీసుకొనుటకు అధికారము నొసగెను. కల్పనాయకుడును ధైర్యసాహసములతో 'సారసగఢ్', సామంతగఢ్' దుర్గములను జయించి రాజునకర్పించెను.

-చిక్కహనుమనాయకుడు-

ఇతడు అంతకంటె ఎక్కువప్రదేశమును జయించి 'ముద్గల్ ముదరెడ్డి'నుండి 'నైరదుర్గము', 'జలదుర్గము' అను రెండు దుర్గములను వశపరచుకొనెను. ముద్గలప్రాంతమందే 'గోసలపేట' అను భాగాన్ని కొన్నాడు. ఆనాటినుండి వారు గోసలవంశీయులైనారు. తదుపరి అతడు 'తావరగోరిదేశ గతు'డను అధికారమును కైవసము చేసికొనెను. ఇట్లు చిక్కహనుమ నాయకుని అభివృద్ధి అధికారములు పురోభివృద్ధినొందినవి.

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

एष एवादौ जलदुर्गे निवसन् पश्चात् कक्केरी ग्रामं विस्तृत्य राजधानीमकरोत्। तद्ग्रामे पञ्चाशदुत्तरद्विशत "भाग" भूमिं सोमनाथमन्दिराय दानं दत्तवान्। चिक्कहनुमनायकः 1513तः 1538 पर्यन्तमासीत्।

एवं नायकानामधिकारः आरब्धः।

चिक्कनायकस्य पुत्रौ झम्पनायक गड्डे पामनायकौ। एतयोस्समये न कोऽपि विशेषः। विजयपुरस्य सुलतानः गड्डेपामनायकस्य ज्येष्ठपुत्राय लिङ्गनायकाय गुडगुण्टराज्यमावहत्।

गड्डेपामनायकस्य कनीयान् पुत्रः गड्डे पिड्डनायकः असाधारणधैर्यशाली साहसी च। एष मोगलसाम्राट् शासितदेवपुरं वागिनगिरिं च तदधिकारिभ्यां नागनाथवसन्तरायाभ्यां युद्धे पराजिताभ्यां स्ववशे कृतवान्। एतौ तस्य पुरतः स्थातुं न शक्तावभूताम्। स एव वागिनगिरिं राजधानीं चकार।

ఈతడే తొలుత జలదుర్గమందు నివసిస్తూ తదుపరి 'కక్కేరి' గ్రామమును విస్తరిల్లజేసి రాజధానినిగా చేసికొనెను. ఆ గ్రామమందు రెండు వందలయాభైభాగముల భూమిని సోమనాథమందిరానికై దానమొసంగెను. చిక్క హనుమనాయకుడు క్రీ.శ. 1513 వ సంవత్సరము నుండి క్రీ.శ. 1538వ సంవత్సరము వరకు జీవించెను.

ఇవ్విధముగా నాయకుల అధికారము ఆరంభమాయెను.

చిక్కహనుమనాయకునికి ఝంపనాయకుడు, గడ్డెపామ నాయకుడు అను ఇద్దరు కొడుకులు ఉండిరి. వీరిరివురి కాలమందెట్టి విశేషము కానరాదు. విజయపురపు సుల్తాను గడ్డె పామనాయకుని పెద్ద కొడుకైన లింగనాయకునికి గుడగుంటరాజ్యమునొసగెను.

గడ్డెపామనాయకుని చిన్న కొడుకు గడ్డె పిడ్డనాయకుడు అసాధారణ ధైర్యశాలి సాహసి అయివుండెను. ఈతడు మొగలు సామ్రాట్టు శాసనమందున్నట్టి దేవపురమును, వాగినగిరిని ఆ రెంటి అధికారులైన

-मोगलचक्रवर्तिनाऽऽयोधनम्-

मोगलविरुद्धे गोसलनायकेन कृत प्रथमस्वातन्त्र्यसङ्ग्राम एषः। स्वीयसाम्राज्ये सम्प्राप्तमनिष्टमुदन्तं श्रुत्वा अवरङ्गः मोगलसाम्राट् रामप्रसादस्य नेतृत्वे अशीतिसहस्रपरिमितं सैन्यं प्रेषितवान्। कनीयान् गड्डे पिड्डनायकस्तं अग्निः इति ग्रामनिकटे विजित्य प्रजाहतोऽभवत्। राजा रामप्रसादः पराजितोऽवशिष्टसैन्येन न्यवर्तत।

तदात्वे विजयपुरसुलतानः गड्डे पिड्डनायकस्याद्भुतविजयवार्तां श्रुत्वा भीतस्तेन सन्धिं कृतवान्। केनापि कुटिलोपायेन तं पिड्डनायकं हन्तुं निश्चिकाय।

నాగనాథవసంతరాయలను యుద్ధమందు తుదముట్టించి వశపరచుకొనెను. వారిరివురు అతని ముందు నిలువజాలరైరి. ఆతడే వాగినగిరిని రాజధానిగా చేసెను.

-మొగలు చక్రవర్తితో యుద్ధము-

మొగలులకు విరుద్ధముగా గోసలనాయకునిచే చేయబడిన తొలి స్వాతంత్ర్యసంగ్రామమిది. తన సామ్రాజ్యంలో జరిగిన అనిష్టవృత్తాంతమును విని మొగలు సామ్రాట్టు ఔరంగజేబు రామప్రసాదు నేతృత్వములో ఎనభైవేలమంది సైన్యమును పంపించెను. చివరివాడైన గడ్డె పిడ్డనాయకుడు అతనిని 'అగ్ని' అను గ్రామసమీపంలో జయించి సైన్యమును హతమార్చెను. రాజా రామప్రసాదు పరాజితుడై మిగిలిన సైన్యముతో వెనుతిరిగెను.

ఆనాటి విజయపురసుల్తాను గడ్డె పిడ్డనాయకుని అద్భుతవిజయ వార్తను విని, భీతిల్లి ఆతనితో సంధి చేసుకొనెను. ఏదోయొక కుటిలోపాయముతో ఆ పిడ్డనాయకుని చంపుటకు నిశ్చయించుకొనెను.

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

सुलतानस्य गजशालायाम् उन्मदिष्णुः गज आसीत्। अस्त्रशस्त्रैर्विना यस्तं वशीकरोति तस्मै नवलक्षरूप्यकं वरामानं प्रदातुमघुष्यत्। एष वृत्तान्तो महाबलिना पिड्डनायकेनाश्रावि। सुलतानस्य घोषणं तस्मिन् पौरुषजलमेवासिञ्चत्। महान् साहसी गजबलभीमः पञ्चदशशतं संख्याकान् महावीरान् मेलयित्वा तैः सह विजयपुरमगात्। स्वसहजवेषे आसीत्सः। जानुदघ्नचीरभूषितः वर्मोष्णीषावतंसः कण्ठात् कटिपर्यन्तं स्यूताच्छादनभूषितः लगुडभूषितकरः नीलकुन्तलस्सुन्दर आजानुबाहुः तत्रादृश्यत।

अष्टचत्वारिंशत् युवकयोद्धारः आगता विजयपुरम्। सर्वे सुलतानेन सत्कृताः। अन्ते मत्तगजदमनार्थं ताम्बूलग्रहणाय समय आगतः। विनाऽऽगन्तुकेन पिड्डनायकेन केऽपि ताम्बूलं न स्व्यकुर्वन्।

సుల్తాను గజశాలయందు ఉన్మాదముతో కూడిన ఏనుగు ఉండెను. అస్త్రశస్త్రములు లేకుండా ఎవరైతే దానిని వశపరచుకుంటారో అతనికి తొమ్మిది లక్షలరూపాయల బహుమానము ఈయబడునని చాటింపు వేసెను. ఈ వృత్తాంతమును మహాబలుడైన పిడ్డనాయకుడు విన్నాడు. సుల్తాను వేసిన చాటింపు అతనియందు పౌరుషాన్ని రేకెత్తించెను. మిక్కిలి సాహసవంతుడు గజబలభీముడు పదిహేనువందలమంది మహావీరులను కూడగట్టుకొని విజయపురానికి వెళ్ళాడు. తనదైన సహజవేషములో నుండెను. మోకాలివరకు పంచెకట్టును ధరించినవాడు, చర్మపు తలపాగాను కలిగినవాడు, కంఠమునుండి నడుము వరకు కవచమును ధరించినవాడు, చేత కర్రను బట్టినవాడు, నల్లని గింగిరాల జుట్టుతో అందంగా వున్నవాడు, ఆజానుబాహువు అక్కడ ప్రత్యక్షమయ్యెను.

నలుబది ఎనిమిది మంది యువకులైన యోధులు విజయపురమునకేతెంచిరి. అందరూ సుల్తానుచే సత్కరింపబడిరి. చివరకు మదించిన ఏనుగును అణచుటకై తాంబూలాన్ని పుచ్చుకొనే సమయము

In Public domain. Digitization Muthulakshmi Research Academy

गजगण्डभेरुण्डबलवन्तबहरीबहादुरः –

सर्वे जना गृहेष्वेव निवसन्तस्साहसिकस्य पिङ्गनायकस्य मत्तगजदमनचेष्टां दिदृक्षवः गृहोपरिस्तरेभ्यस्तथाकर्तुं अर्हन्तीति घोषणमभूत्। पिङ्गनायकं गजशालां नीतवन्तः। गजशालायाः प्रत्येकभागे जाग्रद्धीभिः गजजीविभिः उन्मदिष्णुः करी अयस्तम्भात् विमुक्तः। तत्क्षणमेव घीङ्कुर्वन् बहिरागत्य वृक्षानपातयत्। गृहाणि आपणानि च भग्नान्यकरोत्।

तस्य पुरस्ससार मदगजमल्लो महावीरधौरेयः। स मत्तकरी तस्य ग्रहणाय प्रायतत। नायको महाचतुर उपायज्ञः। द्राक् तस्य वालस्य सहायेन प्रधावन्तं तमारुह्य तस्य कुम्भस्थले बलेन स्थूललगुडेन प्रसह्य प्राहरत्। स तु शुण्डालमुद्धृत्य नायकस्य कण्ठं गृहीत्वा रभसा पातयितुं हन्तुं च चेष्टामकरोत्।

వచ్చింది. పిడ్డనాయకుడు తక్క మరెవ్వరూ తాంబూలమును తీసుకొనరైరి.

- గజగండ భేరుండ బలవంత బహరీ బహాదుర్ -

ప్రజలెల్లరు ఇళ్ళలోనే ఉండి, సాహసికుడైన పిడ్డనాయకుని పిచ్చి ఏనుగునణచుటను చూడదలిస్తే ఇళ్ళమిద్దెలపైనుండి వీక్షించవచ్చని చాటింపు వేయబడినది. పిడ్డనాయకుని గజశాలకు కొనిపోయిరి. గజశాలలోని ప్రత్యేకవిభాగమందు జాగరూకులైన మావటివారిచే పిచ్చి ఏనుగు ఇనుపస్తంభాన్నిండి విడువబడింది. వెనువెంటనే ఘీంకరిస్తూ బయల్వెడలి చెట్లను పెకలిపైచెను. ఇళ్ళను, దుకాణాలను కూలదోసెను.

దానికెదురుపడెను మదగజమల్లుడైన మహావీరుడు. ఆ పిచ్చి ఏనుగు అతణ్ణి పట్టుకోవడానికి ప్రయత్నించింది. నాయకుడు చాలా చతురుడు, ఉపాయములనెరిగినవాడు. వెంటనే దాని తోక ఆసరాతో పరిగెడుతున్న ఏనుగునెక్కి కుంభస్థలమందు బలంగా దుడ్డుకర్రతో బాది కొట్టెను. అదియును తొండమునెత్తి నాయకుని కంఠమును పట్టి వేగముగా పడపైచి చంపుటకు ప్రయత్నించెను.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

नायकस्यानुयायिनोऽतीव खिन्नाः अदृश्यन्त। सुलतानो मनसि तुष्टोऽभवत्। प गजचेष्टापरिज्ञाननिपुणः वामहस्तेन शुण्डालं भृशं पीडयामास। पुनः पुनः स्ववज्रमुष्टिभिः वज्रकल्पलगुडप्रहारैः तं निर्विण्णं निर्बलं च चकार। असह्यवेदनया मदगज मल्लेन प्रदीयमानासह्यपीडया पराजितो गजः प्रधावितुं प्राक्रमत। भारतभीमसदृशो नायकः प्रहर्तुं नात्यजत्। मदकरी घीङ्कुर्वन् शनैः शनैः असहायक इव मूत्रं केण्डानि च विसृज्य विनम्रो भवितुमारभत। तथाविधो निर्बलो गजः तेन वीरेण सुलतानं प्रत्यनायि। गजः तम् अवन्दत।

सुलतानो घोषणानुसारं संर्वेषां पुरतः सन्मानपत्रं लेखयित्वा तं बिरुदभूषितं विधाय तस्मै प्रायच्छत्। सार्धद्विमाणिकामहाभारभूताम् आयसीं गदां तस्मा अदात्।

నాయకుని అనుచరులు ఖిన్నులైనట్లుగా కనిపించిరి. సుల్తాను మనస్సులో ఆనందపడెను. కాని ఏనుగు చర్యలను గూర్చి బాగా తెలిసిన నాయకుడు ఎడమచేతితో తొండమును మెలిపెట్టెను. మాటిమాటికి తన వజ్రపుపిడికిళ్ళతో వజ్రాయుధమును పోలిన దండప్రహారములతో దాన్ని నిర్వీర్యమునుగా, బలహీనమునుగా చేసెను. భరింపగరాని బాధతో మదగజమల్లుచే గావించబడుచున్న ఓర్చగలేని పీడనముతో ఓడింపబడిన ఏనుగు పరుగెత్తనారంభించింది. భారతమందలి భీమునిపోలిన నాయకుడు మోదుటనాపలేదు. పిచ్చి ఏనుగు ఘీంకరిస్తూ మెల్లమెల్లగా నిస్సహాయంగా మూత్రమును, లొద్దెలను విసర్జించి వినమ్రముకాజొచ్చినది. అట్టి బలహీనమొందిన ఏనుగు ఆ వీరునిచే సుల్తాను దగ్గరికి కొనిపోబడినది. ఏనుగు అతనికి మ్రొక్కినది.

సుల్తాను చాటింపు ప్రకారము అందరి ఎదుట సన్మానపత్రమును రాయించి అతనిని బిరుదుతో అలంకరించి అతని కొసంగెను. రెండున్నర

तदा प्रभृति सः गजगण्डभेरुण्ड बलवन्त बहरी बहादुर इति बिरुदाङ्कितः। आन्दोल, नेलर्गि, हूणसिगि, कोडेकल सिरुवाल, रस्तापुरं, वडिगेरा मद्रिकि ग्रामाः प्रदत्तास्तस्मै विजयपुरसुलतानेन। एवं तं कपटेन हन्तुमुद्यतः सुलतानस्तमाहतवान्। अभिशापो वरदानमभूत्। तद्वरदानमेव तस्य नवनवप्रदेशान् जेतुमवकाशमकल्पयत्। चतुष्षष्ठ्युत्तरषट्शतैकसहस्रतमे शताब्दे वागिनगिरौ (ब्रह्मगिरौ) मदगजमल्लः पिड्डनायकः सभाशालासहितं राजभवननिर्माणमकरोत्। बहुषु ग्रामेषु वापीकूपतटाका विरचिताः। राज्ये प्रशासनसुव्यवस्थायै राज्यपालान् मण्डलाधिकारिणः करग्रहीतॄन् व्यायामभटान् राजकीयलेखकान् शासननियन्तॄन् इतराधिकारिणश्च नियोजितवान्।

*మాణికల బరువున్న ఇనుపగదను అతనికి బహూకరించెను. నాటినుండి అతడు 'గజగండ భేరుండ బలవంత బహరీ బహాదూర్' అని బిరుదాంకితుడయ్యెను. ఆందోల్, నెలర్గి, హూణసిగి, కోడెకల్, సిరువాల, రస్తాపురం, వడిగెరా, మద్రికి గ్రామాలు విజయపురసుల్తానుచే అతనికి ఒసంగబడినవి. ఈవిధంగా కపటంతో చంప ఉద్యుక్తుడయిన సుల్తాను అతడ్ని సన్మానించెను. అభిశాపము వరదానమాయెను. ఆ వరదానమే అతడికి క్రొత్త క్రొత్త ప్రదేశాలను గెలుచుకొనుటకు అవకాశాన్ని కల్పించెను. క్రీ.శ. 1664 వ శతాబ్దములో వాగినగిరినందు (బ్రహ్మగిరియందు) మదగజమల్లుడైన పిడ్డనాయకుడు సభాశాలతో కూడిన రాజభవనాన్ని నిర్మించాడు.

*(మాణిక అనగా బరువును కొలిచే కొలమానము. ఒక మాణిక ఎనిమిది పలములతో సమానము. ఒక పలము నాలుగు కర్షములకు సమానము. ఒక కర్షము 16 మాషములకు తులతూగే బంగారము లేదా వెండి బరువుతో సమానము.)

यदा कदा वा विजयपुरं गत्वा स्वमैत्रीगौरवं प्रदर्श्य पुनरागत आसीत्। द्वादशसहस्राश्वारोहिणः एकलक्षपरिमितान् सैनिकान् सज्जीकृतवान्। सैन्ये महाराष्ट्रीया बहु सङ्ख्याका आसन्। राजपुत्राः (रजपुत) अपि महायोद्धारः तस्य सैन्येऽधिकारिणश्चासन्।

सप्तदशाब्देः पूर्वमेव दक्षिणदेशे महाराजकीयकोलाहलः प्रारभत। दक्षिणापथे महादुःखदा क्लिष्टतमराजकीयसर्वविनाशकारिणी क्रान्तिः। पञ्चमहामदीयराज्यान्येकीभूय विजयनगरमहासाम्राज्यपतनकारणमासन्। पञ्चषष्ट्युत्तरपञ्चशतैकसहस्रतमे वर्षे निकषा राक्षसतन्तुकटीं कृष्णानद्याः समीपे सञ्जातं महायुद्धम्।

చాలా ఊళ్ళలో చెరువులు, బావులు, నూతులు తవ్వించాడు. రాజ్యములో మంచి పరిపాలనవ్యవస్థకై రాజ్యపాలురను, మండలాధికారులను, పన్ను వసూలు చేసే అధికారులను, వ్యాయామభటులను, రాజకీయలేఖకులను, శాసననియంత్రకులను, ఇతర అధికారులను నియమించెను.

అప్పుడప్పుడు విజయపురానికి వెళ్ళి తన స్నేహగౌరవాలను ప్రదర్శించుకొని తిరిగివచ్చెడివాడు. పన్నెండువేలమంది అశ్వారోహులను, లక్షమంది సైనికులను సిద్ధము చేసెను. సైన్యమందు మహారాష్ట్రీయులు పెద్ద సంఖ్యలో నుండేవారు. రాజపుత్రులైన మహాయోధులు కూడా అతడి సైన్యమందు అధికారులుగానుండిరి.

పదిహేడవ శతాబ్దమునకు మునుపే దక్షిణదేశములో పెద్ద రాజకీయకోలాహలము మొదలయ్యింది. దక్షిణాపథంలో చాలా దుఃఖాన్ని కలిగించెడి క్లిష్టతమ రాజకీయ సర్వవినాశకరమైన ఉద్యమము సంభవించినది. ఐదు పెద్ద మహమ్మదీయరాజ్యములేకమయ్యి విజయనగర మహాసామ్రాజ్యపతనానికి కారణమయ్యాయి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

विजयनगरमहाहिन्दुसाम्राज्यसार्वभौमस्य रामरायस्य सम्पूर्णविजयसमये तावत् तेन बाल्यात् प्रभृति रक्षितः पालितश्च विजयपुराधिपः छद्मवेषधारी कृतघ्नो विश्वासघातुकः अन्तिमपर्यन्तं रामरायं सेवमानः पराजिते स्वजने मतमदान्धः रणरङ्गे निशितखड्गेन हन्त! जघान तम्। तेन तस्य मकुटमण्डितशिरो भूमौ पपात। हन्त! हन्त! पदाहतं तेन पापेन विधर्मिणा तस्याभिषिक्तशिरः।

धिगस्माकमपात्रन्यस्तविश्वासम्। ये मूले कुठार इति न्यायेन सर्वनाशश्चासीत्। पुनश्च त्रिवारं धिगस्माकं अप्रसङ्गावधानम् अस्थानस्नेहकारुण्यं सुविचाररहितऋजुतां च।

క్రీ.శ. 1565వ శతాబ్దములో రాక్షసతంతుకటికి దగ్గరలో, కృష్ణానదికి సమీపంలో గొప్ప యుద్ధం సంభవించెను. విజయనగరమహాహిందు సామ్రాజ్యసార్వభౌముడైన రామరాయడు సంపూర్ణవిజయమునొందువేళ ఆతనిచే బాల్యమునుండి రక్షింపబడిన, పోషింపబడిన విజయపురాధిపతి కపటవేషధారి, కృతఘ్నుడు, విశ్వాసఘాతకుడు, కడపటివరకు రామరాయని సేవిస్తూన్నవాడు, స్వజనులోడిపోగా మతమదాంధుడు రణరంగమందు వాడియైన ఖడ్గంతో అయ్యో! అతడ్ని చంపివైచెను. దాంతో మకుటంతో అలంకరింపబడిన అతడి తల భూమిపై పడెను. అయ్యయ్యో! అతడి అభిషేకముగావించబడిన తల పాపియైన, భిన్న మతస్థుడైన వానిచే పదాహతమైనది. దేనివల్లనైతే 'చెట్టు మొదల్లో గొడ్డలిపెట్టు' న్యాయాన్ననుసరించి సర్వనాశనం సంభవించిందో, అట్టి అపాత్రులందుంచిన మన విశ్వాసము పట్ల ధిక్కారము. మరియు మన అప్రసంగావధానం, అనర్హుల పట్ల స్నేహకారుణ్యములు, లోతైన ఆలోచనలు లేనట్టి ముక్కుసూటిదనము పట్ల ముమ్మారు ధిక్కారము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

राजकीयाप्रसङ्गावधानमेव सर्वविध्वंसनकारणं भूत्वाऽस्माकमविस्मरणीय पश्चात्तापपरम्पराहेतुभूतमभूत्।

विजयोन्मत्ताः जयशालिनः शत्रवो विजयनगरविलयमेव चक्रुः। महावैभवयुतदेवालयान् विद्यासंस्थाः बभिदुः। अपारधनं चापाहरन्। मलिम्लोचाः मुसलनामानः तेषां कलाशतॄणां दुष्कृत्यं वर्णयितुं जुगुप्सापि लज्जां प्राप्नोति। तदन्वेव दक्षिणदेशे सर्वत्रापि तेषां राज्यानि दृग्गोचराण्यभवन्। संस्कृतिदेवी अतीवखिन्ना च विरताऽदृश्यत।

गोसलभूपालाः दुःखितां संस्कृतिदेवीं सान्त्वयितुं कटिबद्धा बभूवुः प्रतिज्ञातं चापि तैः।

उत्तरदेशे मोगलचक्रवर्ती शाहजहाँ वृद्धोऽभवत्।

రాజకీయఅప్రసంగావధానమే అన్నింటి నాశనమునకు కారణమయ్యి మన మరువగరాని పశ్చాత్తాప పరంపరకు కారణభూత మాయెను.

విజయోన్మత్తులైన, జయశీలురైన శత్రువులు విజయనగరాన్ని నాశనమొనర్చిరి. చాలా వైభవోపేతమైన దేవాలయాలను, విద్యాసంస్థలను పడగొట్టిరి. అపారధనాన్ని కొల్లగొట్టిరా దోపిడిదారులైన ముసల్మానులనబడువారు. అట్టి కళలకు శత్రువులైనవారి దుష్కృత్యములను వర్ణించుటకు జుగుప్స కూడా సిగ్గుపడును. వెనువెంటనే దక్షిణదేశములో అంతటా వారి రాజ్యములు అగుపించసాగెను. సంస్కృతిదేవి చాలా ఖిన్నురాలైనట్లుగా, స్తబ్దురాలైనట్లుగా కానవచ్చెను. గోసలభూపాలురు దుఃఖితురాలైన సంస్కృతీదేవిని ఓదార్చుటకు నడుము బిగించిరి. ప్రతిజ్ఞను కూడా చేసిరి.

ఉత్తరదేశములో మొగలుచక్రవర్తి షాజహాన్ ముసలివాడాయెను.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

तस्य पुत्रः अवरङ्गः पितरं कारागारे निक्षिप्य भ्रातॄन् दारादीन् क्रूरैरुपायैश्चित्रहिंसाभिश्च निहत्य दिल्लीश्वरोऽभवत्। मतमदान्धो महम्मदीयेतरान् शतॄन् बद्ध्वा निष्कारणं युद्धानि कुर्वन् पञ्चविंशतिः संवत्सराणि यावत् उत्तरदेशे उषित्वा राजपुत्रस्थाने राजसिंहेन पराजितो बद्धो विसृष्टश्च पुनः पुनः युद्धानि विधाय प्रजानादरणपात्रं बभूव। यतः सहस्रशः मठमन्दिराणि विध्वंसितान्यासन्। सिखखमहापुरुषान् निजघान।

दक्षिणदेशे अवरङ्गाबादं राजधानीं कृत्वा आमरणं न्यवसत्। शिवछत्रपतेः वीराधिवीरं सम्भाजीनामानं राजपुत्रं कुटिलोपायेन बद्धमानीतं चान्तिकं दृष्ट्वा भर्त्सयन्नवदत्।

అతడి కొడుకు ఔరంగజేబు తండ్రిని ఖైదులో పడవైచి, అన్నలను, భార్యలు మొదలయినవారిని క్రూరమైన ఉపాయాలతో, చిత్రహింసలతో చంపి ఢిల్లీకి రాజైనాడు. మతమదాంధుడు మహమ్మదీయేతరులైన శత్రువులను బంధించి నిష్కారణంగా యుద్ధాలను చేస్తూ ఇరువది అయిదు సంవత్సరాలపాటు ఉత్తరదేశమందు నివసించి, రాజపుత్రస్థానమందు రాజసింహుని చేతిలో పరాజితుడై, బంధింపబడి, తిరిగి విడుదలచేయబడినవాడై మళ్ళీ మళ్ళీ యుద్ధాలను చేస్తూ ప్రజల అనాదరణకు గురయ్యాడు. ఏలయన వేలకొలది మఠమందిరములు కూలదోయబడ్డాయి. సిక్కుమహాపురుషులు చంపబడ్డారు.

దక్షిణదేశములో ఔరంగాబాదును రాజధానిగా చేసికొని చనిపోయేవరకు నివసించెను. శివఛత్రపతి యొక్క వీరాధివీరుడైన సంభాజీయను రాజపుత్రుడ్ని కుటిలోపాయముతో బంధించి తన దగ్గరకు కొనిరాబడిన వాడ్ని చూచి బెదిరిస్తూ పలికెను –

In Public domain. Digitization Muthulakshmi Research Academy

अवरङ्गः –यदि महम्मदीयो भवसि तर्हि प्राणदानं करोमि। विस्तृतं राज्यं च तुभ्यं प्रयच्छामि।

पित्रा पराजितं केवलं मतमदान्धं दृष्ट्वा संभाजी अतीव चुकोप। पदाहतदंदशूक इव बद्धोऽपि सङ्क्रुद्धः परुषमुत्तरं ददौ।

सम्भाजी – नीच! मूर्ख! वञ्चक! श्वा इव घुर्घुरायसे। मामकीनं तव वयः। बद्धोऽहं जाल्मेन भीतेन। सत्यपराक्रम एवं कदापि न करोति न भणति च। किन्तु खलु मां मोचयित्वा न द्रक्ष्यसि? विमुक्तेन मया खड्गधारिणा त्वं सिंहासनस्थ एव सुखं मृत्युलोकमिदानीमेव नीयसे। ममारुणजलबिन्दवः सहस्रशो वीराधिवीरान् धर्मरक्षकान् जनयिष्यन्त्येव हि। मादृशान् त्वयाति मूर्खेण मतमदान्धेन निहतान् ममानन्तरं निर्मत्सरा जनास्स्मरन्ति। इयमेव हि मातृभूमिसेवा। विलम्बं मा कुरु।

ఔరంగజేబు – మహమ్మదీయుడవైతివేమి ప్రాణదానమొసంగుదును. విశాలరాజ్యాన్ని యిచ్చెదను.

తండ్రిచే ఓడింపబడిన కేవలం మతమదాంధుడైన అతడిని గాంచి సంభాజీ చాలా కృద్ధుడాయెను. కాలితో తొక్కబడిన త్రాచువలె బంధింపబడినను కుపితుడై పరుషమైన సమాధానాన్నిచ్చాడు.

సంభాజీ – నీచుడా! మూర్ఖుడా! వంచకుడా! కుక్కవోలె మొరిగెదవేమి? నా తోటి వయస్సువాడవే నీవును. పిరికిపందయైన నీచునిచే బంధింపబడితిని. సత్యపరాక్రమవంతుడెన్నడు యిట్లు చేయజాలడు, పలుకజాలడు. నన్ను బంధవిముక్తిడ్ని గావించి చూడవేల? బంధవిముక్తుడనై ఖడ్గధారినియై సింహాసనమందుండగానే నిన్ను సుఖంగా మృత్యులోకానికి ఇప్పుడే పంపెదను. నా ఎర్రనిజలబిందువులు వేలకొలది వీరాధివీరులను,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

एष मे मङ्गलावसरः। मां हत्वा महान्तम् उपकारमेव करोषि। महता क्रोधेन मूर्छितोऽवरङ्गः। मोगलचक्रवर्ती तस्य वधायाज्ञापयामास। तस्य मतीयदुरभिमानं कुटिलनीतिकुचेष्टाः तेन वागिनगिरिनृपतये प्रदत्तेन स्वहस्ताङ्कितेन प्रमाणपत्रेण (फरमान्) पश्चात् स्पष्टीभविष्यत्येव।

सम्भाजी वधानन्तरं महाराष्ट्रशक्तिं नष्टामिति मत्वा सार्वभौमत्वाधिकारं प्रभावं च विस्तारयितुमिच्छन् स विजयपुरगोवलकुण्डाधिपती वशीकर्तुं हन्तुं वाऽपारसाम्राज्यसैन्यबलयुतो बभूव। गड्डेपामनायकस्य कनीयसा पुत्रेण वीराधिवीरेण मदगजमल्लेन पराजितो ननु रामप्रसादः। तेन दिलेरखां इति सेनानायकद्वितीयेन अवरङ्गाय सर्वं निवेदितमासीत्। तदा अवरङ्गः अतीव वृद्धः

ధర్మరక్షకులను పుట్టించునన్నది తథ్యము. చాలా మూర్ఖుడవైన మతమదాంధుడవైన నీచే చంపబడిన నావంటివారు నా తరువాత కూడా అసూయారహితులైన ప్రజలు తలచుకొందురు. ఇదియే మాతృభూమి సేవ. ఆలస్యం చేయవలదు. నాకిది మంగళసమయము. నన్ను చంపి గొప్ప ఉపకారమునే చేయుదువు.

మిక్కిలి కోపంతో ఔరంగజేబు మూర్ఛిల్లెను. మొగలు చక్రవర్తి అతని వధకొరకు ఆజ్ఞాపించెను. అతడి మతదురభిమానం, కుటిలనీతి, దుర్మార్గపుచేష్టలు వాగినగిరిరాజునకు స్వహస్తాలతో వ్రాసి యిచ్చిన ఫరమానాతో (ప్రమాణపత్రం) ముందు స్పష్టమగును.

సంభాజీని చంపిన పిమ్మట మహారాష్ట్రశక్తి నశించినదని తలచి సార్వభౌమత్వాధికారమును మరియు ప్రభావమును విస్తరిల్లజేయుటకై అతడు విజయపుర గోవలకుండ అధిపతులను వశపరచుకొనుటకై లేదా చంపుటకై అపారమైన సామ్రాజ్యసైన్యబలోపేతుడయ్యెను. గడ్డెపామనాయకుని చివరి కుమారుడు వీరాధివీరుడు అయిన మదగజమల్లునిచే రామప్రసాదు పరాజితుడయ్యెను కదా! అతడు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

पञ्चसप्ततिवर्षवयाः क्रोधारुणनेत्रः रामप्रसादं हिन्दुपक्षपातिनं मत्वा तं यमलोकं प्रेषितवान्।

महावीरस्य पिड्डनायकस्य पुरुषसन्ततिर्नासीत्। अतः सोमनायकस्य औरसपुत्रं पीताम्बरबहरीपिड्डनायकमप्रवृद्धं स्वोत्तराधिकारिणं चकार। सः 1656 तः 1680 पर्यन्तमासीत्। तन्मरणानन्तरं पीताम्बरपिड्ड नायकोऽधिकारारूढः। अस्य काल एव वागिनगिरिराज्यं वृद्धिं गतम्। अनेका श्रेणयो निर्मिताः दुर्गमभेद्यं दुरासदमक्रियत। महत्या परिखया सुभद्रं सुरक्षितं चासीत्। दुर्गे श्रीवेणुगोपालमन्दिरनिर्माणमभूत्। प्रजाः तुष्टाः पुष्टाश्च कृषीवलाः।

దిలేరఖాన్ అనే సేనానాయకుడితో కలసి ఔరంగజేబునకు అంతయు విన్నవించెను. అప్పుడు చాలా ముదుసలి డెబ్బది అయిదు సంవత్సరాల వయస్సువాడు, కోపముతో ఎరుపెక్కిన కన్నులు కలవాడు అయిన ఔరంగజేబు రామప్రసాదు హిందూపక్షపాతియని తలచి అతడిని యమలోకమునకంపెను.

మహావీరుడైన పిడ్డనాయకునికి మగసంతానము లేదు. కావున సోమనాయకుని ఔరసపుత్రుడైన లేలేతవయస్సువాడైన పీతాంబర బహరీ పిడ్డనాయకుని తన ఉత్తరాధికారిని గావించెను. అతడు క్రీ.శ. 1656 వ సంవత్సరము నుండి క్రీ.శ. 1680 వ సంవత్సరము వరకు జీవించియుండెను. అతని మరణానంతరము పీతాంబర పిడ్డనాయకుడు అధికారమును పొందెను. అతని కాలమందే వాగినగిరిరాజ్యము వృద్ధిని బొందినది. అనేక శ్రేణులు నిర్మించబడినవి. దుర్గము అభేద్యము, చేరజాలనిదిగను కావించబడినది. లోతైన కందకంతో భద్రత, రక్షణ కల్పించబడినవి. దుర్గమందు గోపాలమందిరము నిర్మించబడినది. ప్రజలు సంతసించిరి. రైతులు ఆదరింపబడిరి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

–अवरङ्गस्य द्वितीयं युद्धम्–

पीताम्बरबहरीपिङ्गनायकस्य राज्यभार समय एव वागिनगिरौ अवरङ्गस्य द्वितीयं युद्धम्। प्रथमजज्येऽपजयानन्तरम् इदानीं स्वस्य नेतृत्व एव चीनकुलीजखां जुल्फेखारखांदिलेरखाम् इत्यादि महासेनानायकैः सहितः अतीवमहत्सैन्येन साकम् अभेद्यं वागिनगिरिम् उपागतः। षण्मासपर्यन्तं देवपुरे न्यवसत्। अभियोग आरभ्यत। षण्मासपर्यन्तं युध्यमानोऽपि दुर्गं जेतुमशक्तोऽभवत्। क्व गोसलसाम्राज्यं क्व वागिनगिरिसंस्थानम्। सुदीर्घयुद्धमभवत्। अवरङ्गः ससैन्यं नायकं वशीकर्तुं शक्तो नाभवत्। केनापि प्रकारेण योद्धुमेव सज्जोऽभवत् पुनश्च।

नायकस्य विक्रमसिंहस्य महाशौर्यं च मनसि धृत्वा तं स्वकीयस्वार्थ साधनायै सहायकं चिकीर्षुः कुटिलतन्त्रमप्यरचयत्। ते च चक्रवर्तिनः

ఔరంగజేబు యొక్క రెండవ యుద్ధము -

పీతాంబర బహరీ పిడ్డనాయకుని రాజ్యకాలమందే వాగినగిరియందు ఔరంగజేబు యొక్క రెండవ యుద్ధము సంభవించింది. మొదటి యుద్ధంలో ఓడిన తదుపరి ఇప్పుడు తన నేతృత్వంలోనే చీనకులీజఖాన్, జుల్ఫేఖారఖాన్, దిలేరఖాన్ మొదలయిన గొప్ప సేనానాయకులతో కూడి చాలా పెద్ద సైన్యంతో కలిసి అభేద్యమైన వాగినగిరిని సమీపించెను. ఆరునెలల పాటు దేవపురంలో నివసించెను. పోరాటము మొదలయినది. ఆరునెలలపాటు యుద్ధము చేయుచున్నవాడైనప్పటికి కోటను గెలుచుకోలేకపోయెను. ఎక్కడ గోసల సామ్రాజ్యము? ఎక్కడ వాగినగిరి సంస్థానము? సుదీర్ఘంగా యుద్ధం జరిగింది. ఔరంగజేబు సైన్యముతో కూడిన నాయకుణ్ణి పట్టుకోవటానికి అసమర్థుడయ్యెను. అయినప్పటికి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

कुटिलतन्त्रयुद्धनिपुणतां ज्ञात्वा अधिकाधिकं स्वातन्त्र्याभिमानं प्राकटयन्। अतः मोगलचक्रवर्ती दुर्गं वशीकर्तुं न क्षमोऽभवत्। जमषीदखां इत्यादिधनाढ्याः सेनानायकाश्च हताः। अपारा तस्य युद्धसामग्री नष्टा दग्धा च। अनिवार्यावस्थायां सन्धिमङ्ग्यकरोत्। तस्मिन् सन्धौ आत्मनश्चक्रवर्तिनो गौरवादिराजकीयसत्तां पिड्डनायकस्य स्नेहार्हत्वं च प्रकटयन् पारसीकभाषायां लिखितं प्रमाणपत्रं (फरमान्) अद्यापि सुरपुरराजभवने दृग्गोचरं स्वहस्तमुद्राङ्कितं रणरङ्गे नायकाय दत्तम् आसीत्। प्रमाणपत्रस्योपरिभागे स्वयम् अवरङ्गेन लिखिताः पङ्क्तयोऽनूदिताश्च।

విక్రమసింహుడైన నాయకుని మహాశౌర్యాన్ని మనస్సు నందుంచుకొని అతడిని తన స్వార్థానికి వాడుకోవటానికి కుటిలపన్నాగాన్ని కూడా పన్నెను. వారును చక్రవర్తి కుటిలతంత్రయుద్ధనైపుణ్యమునెరిగి మిక్కుటముగా స్వాతంత్ర్యాభిమానాన్ని చాటుకున్నారు. కావున మొగలు చక్రవర్తి కోటను వశపరచుకోలేకపోయాడు. జమషీదఖాన్ వంటి ధనాఢ్యులైన సేనానాయకులు హతులైరి. అతని అపారమైన యుద్ధసామగ్రి బూడిదయినది. తప్పనిసరి పరిస్థితులలో సంధికంగీకరించెను. ఆ సంధిలో తన చక్రవర్తిత్వమును, గౌరవమును, రాజకీయసత్తాను పిడ్డనాయకునికి తనతో స్నేహమును పొందుటకు గల అర్హతను ప్రకటిస్తూ పారసీకభాషలో వ్రాసినదియు, ఈనాటికిని సురపురరాజభవనమందు కన్పట్టునదియు, స్వహస్తాలతో ముద్రను వేసినదియును అయిన ఫరమానా రణరంగమందు నాయకునికి యీయబడినది. ఫరమానాపత్రము పైభాగములో స్వయముగా ఔరంగజేబుచే రాయబడిన పంక్తులు అనువదింపబడినవి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

1. भ्रात्रे वीरनायकाय प्रदत्तमिदं प्रमाणपत्रम्।
2. भगवते भूयिष्ठा नम उक्तिः। स्तुतिततयश्च।
3. केनापि महम्मदीयेन नार्हत्याक्रमणं नायकः।
4. महद्भ्यः शतृभ्यः रक्षितव्य एष नायकः।
5. तं दिदृक्षुरहम्।
6. हे देव! किन्तु खल्वयमद्यापि महम्मदीयेतरः।

चरमायां पङक्त्यां तस्य मतमदान्धत्वं स्पष्टीभवत्येव। पारसीकभाषानिबद्धप्रमाणपत्रस्य अनूवादोऽयम्।

बहोः कालाद्वयं चक्रवर्तिनः अस्माकमनुकम्पां सौभाग्यं च अनुग्रहीतुं योग्यं विश्वसनीयं सद्गुणवन्तं धीरम् अन्वेषमाणा आस्म। नायके तादृशं व्यक्तित्वं दृश्यते।

1. సోదరుడైన వీరనాయకునికి యీయబడిన ప్రమాణపత్రము (ఫరమానా) యిది.
2. భగవంతునికి కడు నమోవాకములు.
3. నాయకుడు ఏ మహమ్మదీయుని చేతను ఆక్రమించుకొనబడుటకు అనర్హుడు.
4. గొప్ప శత్రువులనుండి ఈ నాయకుడు రక్షింపబడవలయును.
5. అతడిని చూడగోరుచున్నాను.
6. ఓ భగవంతుడా! ఏమిది? నేటికినీ ఈతడు మహమ్మదీయేతరుడైయున్నాడు.

చివరి పంక్తిలో అతడి మతమదాంధత్వము తేటతెల్లమగుచున్నది. పారసీకభాషలో రాయబడిన ఫరమానా యొక్క అనువాదమిది.

చాలాకాలం నుండి చక్రవర్తులమయిన మేము మా దయను మరియు సౌభాగ్యమును అనుగ్రహించుటకు యోగ్యుడు, విశ్వసనీయుడు,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

सत्यपराक्रमं धीरं महायोधं द्रष्टुं बिभृमो वयं महाभिमानम्। वागिनगिरि (वजीराबाद्) नृपतिना कृतान् सर्वापराधान् सृष्टिकर्तुः शक्तिमतः करुणापूर्णदृष्ट्या क्षमामो वयम्।

अयं राजाऽद्यावधि स्वानुभवे वर्तमानान् गौरवादीन् अधिकाराँश्चेतःपरमपि पूर्ववत् अनुभवितुम् अस्माभिरस्मिन् जनितवात्सल्यस्मृति चिन्हरूपं प्रदत्तमिदं राजशासनम्। पुनश्च नसरतगढदेशमुख्यत्वम् अस्मै प्रदातुं वचनं दीयते च।

त्वं यदि महम्मदीयो भवेः तर्हि अहं सर्वेभ्यः आतङ्केभ्यः त्वां रक्षितुं **यतेयम्**।(यते) ज्येष्ठं पुत्रं पामनायकं राजधानीं प्रेषयित्वा भूयोऽपि अधिकगौरवसौलभ्यादीन् प्राप्तुमर्हसि। (एवं प्रमाणपत्रे सूचनास्ति।)

సద్గుణవంతుడు అయిన ధీరుణ్ణి వెతుకుచున్నవారము. అట్టి వ్యక్తిత్వము నాయకునియందు కానవచ్చుచున్నది. సత్యపరాక్రముడు, ధీరుడు అయిన మహాయోధుణ్ణి చూస్తూ గర్వపడుచున్నాము. వాగినగిరి (వజీరాబాద్) రాజుచే చేయబడిన అపరాధములన్నియు శక్తిమంతుడైన సృష్టికర్త కరుణాపూర్ణదృష్టితో మేము మన్నించెదము.

ఈ రాజు ఇప్పటివరకు తాను అనుభవిస్తున్నట్టి గౌరవాదులను, అధికారాలను కూడా మునుపటివలె అనుభవించుటకు మాచే ఈయబడిన జనితవాత్సల్యస్మృతిచిహ్నరూపమీ రాజశాసనము. ఇంకను నసరత్ గఢ్ దేశము యొక్క అధికారాన్ని ఈతనికొసగుటకు మాట యీయబడుచున్నది.

ఒకవేళ నీవు మహమ్మదీయుడవైయుంటే నేను ఆతంక వాదులందరి నుండి నిన్ను రక్షించ ప్రయత్నించువాడను. పెద్దకొడుకైన పామనాయకుని రాజధానికంపి మరిన్ని గౌరవ సౌలభ్యాదులను పొందుటకర్హుడవు. (ఇవ్విధముగా ఫరమానాయందు సూచన గలదు.)

In Public domain. Digitization Muthulakshmi Research Academy

अस्य तुष्ट्यर्थं तृप्त्यर्थं च अस्माकं सैन्यं श्वः प्रातःकाले यथापूर्वं नायकेन वोढुं (तस्मै) राज्यं प्रयच्छति।

रमजानुलमुबारकस्य प्रथमदिने विजयस्य प्रथमवर्षे इति। विमर्शात्मकदृष्ट्या विचारः क्रियते चेत् दिल्लीसार्वभौमस्य अवरङ्गस्य रहस्यं मनोभिप्रायं सुस्पष्टं प्रकटयतीदमपूर्वं शासनम्।

दूरदर्शी अवरङ्गस्य कुटिलतन्त्रोपायज्ञः महानुभवशाली स्वज्येष्ठपुत्रं दक्षिणमोगलराजधानीं न प्रेषितवान्।

पीताम्बरबहरीपिड्डनायक–अवरङ्गयोर्मिथः अस्मिन् महासङ्ग्रामकाले दक्षिणदेशे विजयपुरराज्यम् अतीव बलिष्ठमासीत्। एतस्य सन्धेरन्तरङ्गार्थः अयमेव दृश्यते यत् गोसलवंशीयमहाप्रतापशाली विजयपुरप्रतिकक्षी आसीत्। विजयपुरविजये अवरङ्गः तस्य सहायं प्राप्तवान्।

ఇతని సంతోషముకొరకు, తృప్తికొరకు మా సైన్యము రేపు ప్రొద్దున్నే మునుపటివోలె నాయకునిచే పాలింపబడుటకు అతడికి రాజ్యమునిచ్చును. రమజానులముబారక్ మొదటిరోజునందు విజయము యొక్క మొదటి సంవత్సరమునందు అని.

విమర్శనాత్మకదృష్టితోడ విచారించినచో ఢిల్లీసార్వభౌముడైన ఔరంగజేబుని రహస్యాత్మకమైన మనోభిప్రాయమును చాలా స్పష్టముగా ప్రకటించుచున్నదీయపూర్వశాసనము.

దూరదృష్టిగలవాడు, ఔరంగజేబు కుటిలతంత్రోపాయముల నెరిగినవాడు, చాలా అనుభవశాలి అయిన అతడు తన పెద్ద కొడుకుని దక్షిణమొగలు రాజధానికి పంపించలేదు.

పీతాంబరబహరీపిడ్డనాయకునికి ఔరంగజేబునకు మధ్య జరిగిన ఈ యుద్ధకాలమందు దక్షిణదేశమందు విజయపురరాజ్యము చాలా బలిష్ఠంగా ఉండేది. ఈ సంధి యొక్క ఆంతర్యము గోసలవంశీయుడు మహా ప్రతాపశాలి,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

पीताम्बरबहरीपिड्डनायको क्रि.श. षड्विंशदुत्तरसप्तशतैकसहस्रसंवत्सरपर्यन्तं (1716) महावैभवेन सन्धिविग्रहविजयपरम्परया संस्कृतिरक्षणेन च राज्यमकरोत्।

–सुरपुरनगरनिर्माणम् –

अवरङ्गस्य निर्गमनानन्तरं बहुकालपर्यन्तं गोसलराज्यं वागिनगिरौ नावर्तत। राज्येऽतीव शान्तिसौलभ्योपलब्धिः अचिरादेव समदृश्यतेति ऊहितुं सुरपुरनगरनिर्माणमेव प्रमाणम्।

प्रायः अवरङ्गेन सन्धिप्रमाणपत्रप्रदानानन्तरमेव सुरनगरनिर्माणकार्यमारब्धम्। आदाविदं महारण्यमासीत्। वाल्मीकिवंशजानामेतन्मृगयाविहारार्थमभूदिति उच्यते। पीताम्बरस्यान्तिमकाले नगरनिर्माणकार्यं पूर्णतामगात्। निर्मितमतिसुन्दरं बृहद्राजभवनं च। यतस्तदनन्तरमेव तस्य ज्येष्ठपुत्रः राज्यमुवाह नवनगरे सुरपुरे।

విజయపురశత్రువు కావటమే. విజయపురవిజయమందు ఔరంగజేబు నాయకుని సహాయమును పొందెను.

పీతాంబరబహరీ పిడ్డనాయకుడు క్రీ.శ. 1726 వ సంవత్సరము వరకు మహావైభవముగా సంధివిగ్రహవిజయపరంపరతో సంస్కృతిరక్షణ తోడను రాజ్యము చేసెను.

- సురపురనిర్మాణము -

ఔరంగజేబు వెళ్ళిపోయిన పిమ్మట అంత ఎక్కువకాలంపాటు గోసలరాజ్యం వాగినగిరియందు లేదు. రాజ్యమందు మిక్కుటముగా శాంతిసౌఖ్యాలు అచిరకాలంలోనే వెల్లివిరిసినవని ఊహించుటకు సురపురనగరనిర్మాణమే నిదర్శనము.

బహుశా ఔరంగజేబుచే సంధిప్రమాణపత్రమొసగిన పిమ్మటే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

–पीताम्बरपामनायकस्य निजामेन स्नेहः –

विजयपुरम् अवरङ्गेन जितम्। ततः सुलतानानां प्रभावः लुप्तोऽभवत्। 1704 तमे क्रि.शके दक्षिणराजधान्याम् अवरङ्गाबादनगर्यां कालधर्मानुयातः अवरङ्गः। तन्मरणादेव मोगलसाम्राज्यपतनमारभत। नादिरशाह अतिक्रूरं युद्धमकरोत्। दिल्लीवैभवं सम्पूर्णं विनष्टम्। असङ्ख्याका जना स्त्रीबालवृद्धाः केवलम् अल्पेनैव कारणेन हताः। दिल्लीराजधानी भस्मसात् कृता इवादृश्यत। सः मयूरसिंहासनं पर्वतकान्तिरिति वज्रम् अपारधनं चापहृतवान्।

సురపురనగరనిర్మాణపు పని మొదలయినది. తొట్టతొలుత యిది గొప్ప అరణ్యము. వాల్మీకి వంశజుల వేటకొరకుండినదని చెప్పబడుచుండెడిది. పీతాంబరుని చివరి సమయములో నగరనిర్మాణపు పని పూర్తికావచ్చినది. చాలా అందమైన రాజభవనము నిర్మించబడెను. ఏలయన అతని తదుపరి అతడి పెద్ద కొడుకు కొత్త రాజ్యమైన సురపురములో రాజ్యమును చేపట్టెను.

- పీతాంబరపామనాయకుని నిజాముతోడ నెయ్యము -

విజయపురము ఔరంగజేబుచే జయించబడినది. పిమ్మట సుల్తానుల ప్రభావము మరుగునపడింది. క్రీ.శ. 1704 వ సంవత్సరములో దక్షిణరాజధాని ఔరంగాబాదునందు ఔరంగజేబు మరణించెను. అతని మరణముతోడనే మొగలసామ్రాజ్యపతనం మొదలైనది. నాదిర్ షా చాలా కౄరమైన యుద్ధాన్ని చేసెను. ఢిల్లీవైభవము పూర్తిగా నశించినది. లెక్క లేనంతమంది ప్రజలు, ఆడవారు, చిన్నపిల్లలు, ముసలివాళ్ళు కేవలం చిన్న కారణంతో చంపబడ్డారు. ఢిల్లీ రాజధాని బుగ్గిపాలైనట్లగుపించెను. అతడు మయూరసింహాసనాన్ని, పర్వతకాంతియనెడి వజ్రమును, చాలా డబ్బుని కొల్లగొట్టెను.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

दक्षणापथे मोगलसाम्राज्यस्य प्रतिनिधिः नामतः निजामलमूलकः। दिल्ली दुरन्तताकाले स तत्रैवासीत्। सः दिल्ली पट्टणतः हस्तगतं धनकनकादि समस्तवस्तुजातं सङ्गृह्य दक्षिणदेशमागत्य भाग्यनगरे (हैद्राबादे) स्वराज्यस्वातन्त्र्यमघुषत् पञ्चविंशतिसप्तशतैकसहस्रतमे संवत्सरे (1725)। सः महाप्रभावशाली। परं तस्य महाराष्ट्र–सवायी माधवरायात् महती भीतिरासीत्। तां भीतिं निवारयितुं सः सुरपुरपीताम्बरपामनायकस्य सहायमैच्छत्। पीताम्बरपामनायकमाधवराययोर्मिथः चतुश्चत्वारिंशत् दिनानि यावत् जन्यमभवत्। अन्ते उभौ सन्धानम् अङ्गीचक्रतुः। निजामस्य विपद्दूरीकृताऽभवत्।

–अर्धासनम्–

नैतावदेव। विशिष्य च, आनेगुन्दीयुद्धे पामनायकः निजामस्य सहायकोऽभूत्।

దక్షిణాపథంలో మొగలుసామ్రాజ్యప్రతినిధి నిజామలమూలక్ అనువాడు. ఢిల్లీ దురాగతకాలంలో అతడు అక్కడే వున్నాడు. అతడు ఢిల్లీపట్టణమునుండి చేతికందిన డబ్బు బంగారం మొదలయిన మొత్తం వస్తువులనన్నింటినీ కూడగట్టి దక్షిణదేశమునకేతెంచి భాగ్యనగరమందు (హైదరాబాదు) తన రాజ్యపు స్వాతంత్ర్యాన్ని క్రీ.శ. 1725 వ సంవత్సరంలో ప్రకటించెను. అతడు చాలా ప్రభావశాలి. కాని అతడికి మహారాష్ట్ర సవాయి మాధవరాయని యెడల భయము మిక్కుటముగానుండెను. ఆ భయాన్ని తొలగించుకొనుటకు అతడు సురపుర పీతాంబరపామనాయకుని సాయమడిగెను. పీతాంబరపామనాయకునికి మాధవరాయనికి మధ్య 44 రోజుల పాటు యుద్ధం జరిగింది. తుదకు ఇరువురు సంధికంగీకరించిరి. నిజాము ఆపద దూరమాయెను.

అర్ధాసనము -

ఇంతియే కాదు, విశేషముగా ఆనెగుందీయుద్ధమందు పామనాయకుడు

तत्संस्थानात् त्रिलक्षपरिमितं धनादायमलभत निजामः। परमस्मिन् युद्धे पामनायकस्य महती विनष्टिः सञ्जाता। तं परममित्रमित्याहूय स्वसिंहासने पार्श्वे निवेशयित्वा पुरस्कृतमकरोत्।

पीताम्बरबहरीपिड्डनायकस्य ज्येष्ठपुत्रः पीताम्बरपामनायकः निजामतः परगीति उपप्रदेशं तत्करं च सम्पादितवान्। स क्रि.श. एकचत्वारिंशदुत्तरसप्तशतैकसहस्राब्दिपर्यन्तं राज्यं चकार।

गोसलवंशीयनृपतीनां दुष्टशिक्षणशिष्टरक्षणदीक्षा दिग्भ्यो जनानाह्वयत्। अचिरादेव जननिबिडं सुरक्षितं च राज्यमासीत्। पीताम्बरबहरीपामनायकानन्तरं पीताम्बरबहरी द्वितीयपिड्डनायकः (1742तः 1746 पर्यन्तं) राज्यमकरोत्।

నిజాము ప్రభువునకు అండగా నిలచెను. ఆ సంస్థానమునుండి మూడులక్షలవరకు ధనాదాయమును నిజాము పొందెను. కాని ఈయుద్ధమందు పామనాయకునికి బాగా నష్టము వాటిల్లినది. నిజాము అతడిని పరమమిత్రుడని సంబోధించి తన సింహాసనమందు ప్రక్కన కూర్చుండబెట్టుకొని సత్కరించెను.

పీతాంబర బహరీ పిడ్డనాయకుని పెద్దకుమారుడు పీతాంబర పామనాయకుడు నిజామునుండి పరగీతి ఉపప్రదేశమును, దాని పన్నును సంపాదించెను. అతడు క్రీ.శ. 1741 వ సంవత్సరము వరకు రాజ్యమును పరిపాలించెను.

గోసలవంశరాజుల దుష్టశిక్షణ శిష్టరక్షణదీక్ష నలుదెసల నుండి జనులను రప్పించినది. తొందరలోనే ప్రజలతో కూడిన సురక్షితరాజ్యముగా విలసిల్లెను. పీతాంబర బహరీ పామనాయకుని తరువాత పీతాంబర బహరీ రెండవ పిడ్డనాయకుడు క్రీ.శ. 1742 వ సంవత్సరము నుండి క్రీ.శ. 1746 వ సంవత్సరము వరకు రాజ్యమును పాలించెను.

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

स द्वितीयपिड्डनायकः प्रजारक्षणदक्ष आसीत्। तदनन्तरं तस्य पुत्र महाप्रथितः छिन्नकरवेङ्कटनायकः। एष नृपतिः केवलं पञ्चवर्षपर्यन्तं राज्यमकरोत् (1747तः 1752 पर्यन्तम्)। परन्तु दिगन्तविश्रान्तकीर्तिश्रियाऽनुगृहीतः प्रजाहतश्चासीत्। पूर्वगोसलभूपालेभ्योऽपि तस्य कीर्तिरधिकतमा। धैर्यसाहसेष्वप्रतिद्वन्द्वः महाबलः वीराधिवीरः एकवीरश्च। साहससम्प्रदर्शने छिन्नैकहस्तः अन्यैर्दुरवापं कीर्तिधनं लेभे च।

–छिन्नकरवेङ्कटनायकः–

छिन्नकरवेङ्कटनायकस्य भटाः केवलं युद्धमेव जानानाः नान्यच्चिन्तयन्तो महावीरधौरेयस्य बहिः प्राणा इव तस्मिन्ननुरक्तास्तदाज्ञानुवर्तिनोऽति जाग्रद्धियो धर्मरक्षणे क्षात्रतेजसि च रममाणाः भयरहिता आत्मार्पणं चिकीर्षवो विकोशखड्गिण इति विदिताः प्रसिद्धाश्च।

ద్వితీయ పిడ్డనాయకుడు ప్రజారక్షణదక్షుడు. తరువాత అతని పుత్రుడు చాలా పేరుగాంచినవాడు ఛిన్నకర వేంకటనాయకుడు. ఈ రాజు అయిదు సంవత్సరములపాటే రాజ్యాన్ని పరిపాలించాడు. (క్రీ.శ. 1747 వ సంవత్సరము నుండి క్రీ.శ. 1752 వ సంవత్సరము వరకు) కాని ఎల్లెడల వ్యాపించిన కీర్తిసంపదచే అనుగృహీతుడు, ప్రజల ఆదరణను పొందినవాడును అయివుండెను. మునుపటి గోసలరాజుల కన్నను ఈతడి కీర్తి మిక్కుటము. ధైర్యసాహసములందు ఎదురులేనివాడు, మహాబలుడు, వీరాధివీరుడు, ఏకవీరుడును. సాహసప్రదర్శనయందు ఒంటిచేయివాడు (ఒక చేయి తెగినవాడు) వేరెవ్వరు పొందలేని కీర్తి ధనమును పొందినవాడు.

-ఛిన్నకరవేంకటనాయకుడు -

ఛిన్నకర వేంకటనాయకుని భటులు యుద్ధమును మాత్రమే తెలిసినవారై, మరియొక ఆలోచనలేనివారై, మహావీరధురంధురుడైన ఆతనికి వెలుపలి ప్రాణములవోలె అతడియందు అనురక్తులై, అతని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

स्वस्थानात् बहिर्निर्गन्तुं तेषामाज्ञा नासीत्। तदाहारपानीयसुव्यवस्था राज्ञः नेतृत्वे एव कृता चासीत्। सर्वे विकोशखड्गिणोऽविवाहिता व्यूढोरस्का वृषस्कन्धाः दशगजबला रणकेशभूषिता श्रीरामदूतस्याञ्जनेयस्य परमभक्ताः सदा व्यायामनिरता शत्रूणां यमदंष्ट्रसदृशाः। प्रतिदिनं रात्रौ बहुसमयपर्यन्तं राजा तेषां नायकानां पुरतः स्थित्वा युद्धकलानिपुणतामधिकृत्य भाषते स्म। तदा तदा तैस्सह भुनक्ति स्वपिति स्म। स्वयं तेषां योगक्षेमं विचारयति स्म च। राज्यस्य महासङ्कटकालेऽथवाऽनिवार्यपक्षे तत्सैन्यस्योपयोगो भवति स्म।

नगरसंरक्षणक्षमं महत्सैन्यमप्यासीत्। विकोशखड्गिणां यदाकदावापि स्वस्थानात् बहिश्चलनं न भवेदिति तद्रक्षणार्थम् अपरं सुविख्यातं सैन्यमप्यासीत्।

యాజ్ఞను పాలించువారై, చాలా జాగరూకులై, ధర్మరక్షణయందు, క్షాత్రతేజస్సునందు రమించుచున్నవారై, నిర్భయులై, ఆత్మార్పణము నిచ్ఛగించువారలై, వికోశఖడ్గధారులని సంబోధించబడినవారై ప్రసిద్ధినొందిరి. తమ స్థానములను వదిలి బయటకు వెడలుటకు వారికి అనుమతి లేదు. వారి అన్నపానముల ఏర్పాట్లు రాజు నేతృత్వమందే చేయబడేవి. అందరూ వికోశఖడ్గధారులు, పెండ్లాడనివారు, విశాలమైన ఛాతి కలవారు, ఎద్దుమూపునుబోలిన స్కంధములను కలవారు, పదియేనుగుల బలముతో సమానమైన బలము కలవారు, రణకేశభూషితులు, శ్రీరామబంటు ఆంజనేయుని పరమభక్తులు, ఎల్లప్పుడూ వ్యాయమములో మునిగి తేలువారు, శత్రువులకు యముని దంతములను బోలినవారును అయివుండిరి. ప్రతిరోజు చాలాసేపు రాజు ఆ నాయకుల ఎదుట నిలచి యుద్ధకళానైపుణ్యమును గురించి ముచ్చటించేవాడు. అప్పుడప్పుడు వారితో పాటుగా భుజించేవాడు మరియు నిదురించేవాడు. తానే వారి బాగోగులు తెలుసుకుంటుండేవాడు. రాజ్యము యొక్క చాలా

In Public domain. Digitization Muthulakshmi Research Academy

– आङ्ग्लाः –

दैवदुर्विपाकात् कृतघ्नैः पापाचरणरतैः देवमन्दिरविध्वंसकैः मूर्तिविग्रहविनाशकैः परवनिताकन्याहरणमेव स्वधर्मं जानानैः निरन्तरं मानवं सनातनधर्मं द्विषद्भिः आटविककुसंस्कृतिविगतसामान्यमानवधर्मैः अनृतवादिभिः यदा विजयनगरसाम्राज्यस्वर्णमन्दिरगोपुरस्य कनककलशः प्रसह्य पातितः तदैव दक्षिणापथे ऐक्यता छिन्ना भिन्नाऽभवत्।

సంకటకాలములో లేదా తప్పని పరిస్థితులలో ఆ సైన్యము ఉపయోగింపబడేది.

నగరసంరక్షణకు సమర్థమైన మహాసైన్యము కూడా యుండెడిది. వికోశఖడ్గధారులకు ఎన్నటికీ తమ స్థానములనుండి బయటకు వెడలుట సంభవించరాదని నగర రక్షణకై వేరే చాలా పేరెన్నికగన్న సైన్యము కూడా యుండెడిది.

- ఆంగ్లేయులు -

దురదృష్టవశాత్తు కృతఘ్నులైన, పాపాచరణమందు ఆనందమొందువారైన, దేవాలయవిధ్వంసకులైన, మూర్తివిగ్రహవినాశకులైన, పరాయి స్త్రీలను, కన్యలను చెరబట్టుటే తమ ధర్మమునుగానెరిగినవారైన, ఎల్లప్పుడూ మనువు ప్రవర్తిల్లచేసిన సనాతనధర్మమును ద్వేషించువారైన, ఆటవిక దుష్ట సంస్కృతిపరులైన, సామాన్యమనుష్యధర్మములచేరహితులైన, అసత్యవాదులైనవారిచే ఏనాడైతే విజయనగర సామ్రాజ్యపు స్వర్ణమందిరగోపురపు బంగరుకలశము పెకలించబడినదో ఆనాడే దక్షిణాపథమందు ఐకమత్యము చెల్లాచెదురయినది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

– हा धिक् अनैक्यतादोषपरम्परानर्थम् –

गच्छति काले मोगलसाम्राज्यचन्द्रोऽपि कलाहीनोऽभवत्। ऐरोपीयपणितॄणां वङ्गदेशे पूर्वपश्चिमतीरयोः प्रदेशेषु दक्षिणापथे च पणायाः कृते पण्यावसथानि(पण्यावासस्थानानि) विरचितानि।

इहानैक्यतां स्वकार्यसाधनां कृत्वा भारते ते स्वसाम्राज्यं स्थापयितुकामा राजसु मिथो वैरमनैक्यतां च सृजन्तः कुटिलनीतिमनुसरन्तः क्रिस्तुमतप्रसृमरत्वकार्यं बलात्कारेणाथवा द्रविणदानप्रलोभनेन वा तन्वन्तः छिद्रान्वेषणतत्पराः परस्परविजयैषिणः पास्पर्धिनोऽभवन्। तेषामाङ्ग्लफिरङ्गीयौ मुख्यतमौ बभूवतुश्च। साम्राज्यं प्रति मिथस्तयोः अविरतं सङ्घर्षस्समजनि। द्विवारं दक्षिणापथे जयलक्ष्मीः फिरङ्गीजनमेव वरयामास।

- అయ్యో! అనైక్యతాదోషపరంపర యొక్క అనర్థమునకు ధిక్కారము -

కాలము గడిచినకొలది మొగలు సామ్రాజ్యచంద్రుడు కూడా కళాహీనుడాయెను. ఐరోపా వర్తకులకు వంగదేశమందు తూర్పు పడమర తీరముల ప్రదేశములందు, దక్షిణాపథమందు వర్తకమునకై వర్తకస్థావరములు ఏర్పరుచబడ్డాయి.

ఇచ్చటి అనైక్యతను తమ పనికి సాధనంగా మలచుకొని భారతదేశమందు వారు తమ సామ్రాజ్యమును స్థాపించగోరువారై రాజుల మధ్య శత్రుత్వమును, అనైక్యతను పుట్టిస్తూ, కుటిలనీతిని అనుసరిస్తూ, క్రైస్తవమతప్రసారకార్యాన్ని బలవంతంగానో, డబ్బాశ చూపెట్టియో విస్తరింపజేస్తూ తప్పులనెన్నుటలో తత్పరులై పరస్పరవిజయమును కోరువారై శత్రువులైనారు. వారిలో ఆంగ్లేయులు, ఫిరంగీయులు ముఖ్యులు. సామ్రాజ్యము కొరకై వారిరివురి నడుమ నిరంతరపోరాటము జరిగెడిది. దక్షిణాపథమందు రెండుమార్లు ఫిరంగీయులను జయలక్ష్మి వరించింది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

आत्मनः उच्चाटनकारणं पराकरणं च फिरङ्गीणां विजयोन्नतिरासीदिति येनकेन प्रकारेण वा यतमाना विजिगीषवः तदात्वे निजामेन तैः कृतपाञ्चालिकेन अस्मिन् विषये स्नेहं कुर्वन्तः स्वकार्यतत्परा आसन्। मुम्बयिनगरस्था सेना निजामस्य सहायेन भीमानदीतीरे पटकं स्थापितवती। निजामः विगतस्वाभिमानः तैः कृतपाञ्चालिकः आङ्ग्लेभ्यः सहकारं दर्शयन् सुरपुरराज्ये बहरीति बिरुदाङ्कितं महाबलशालिनं छिन्नकरवेङ्कटनायकं सहायार्थं स्वकीयदूतमुखेन आह्वानं प्रेषितवान्।

सदभिमानी स्वातन्त्र्यप्रियोऽब्रवीत्तं दूतम्। न वयं अन्यसहायेन राज्यविस्तारकाङ्क्षिणो न च प्रत्युपकारप्राप्तये युयुत्सवः।

తమ ఉచ్చాటనానికి, పలాయనానికి ఫిరంగీయుల విజయోన్నతియే కారణమని యెంచి ఏదోయొకవిధంగా ప్రయత్నిస్తూ గెలుపొందవలెనన్న కోరికగలవారై, తోలుబొమ్మనుగా చేసికొన్న నాటి నిజాముతో ఈ విషయమందు స్నేహాన్ని చేస్తూ తమ కార్యంలో నిమగ్నులైరి. ముంబయినగరానికి చెందిన ఆంగ్లేయుల సేన నిజాము సహాయంతో భీమా నదీ తీరంలో గుడారాన్ని ఏర్పాటు చేసుకున్నది. త్యజించిన స్వాభిమానము కలవాడైన మరియు ఆంగ్లేయులచే తోలుబొమ్మగా చేయబడినవాడైన నిజాము ఆంగ్లేయులకు సహకారాన్ని ప్రదర్శిస్తూ, సురపురరాజ్యమందలి బహరీ అని బిరుదాంకితుడైన మహాబలశాలియైన ఛిన్నకరవేంకటనాయకుడి సహాయముకొరకై తమ దూతద్వారా ఆహ్వానాన్ని పంపిరి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

क्षात्रधर्मनिरता वयं शरेषु शयानाः खड्गजीविनश्च। लोकहितार्थाय एव दुष्टशिक्षणं कुर्मः। अस्माकं बाहुबलं दीनरक्षायैव नतु स्वार्थसाधनाय न परपीडनाय न च परप्रीणनाय। एवं सति यौष्माकीणम् आह्वानं केवलं स्वार्थपरता प्रेरितम्। अन्यदेशीयानामाग्रहपूरितमिदमिति मन्यामहे। अस्मत् क्षात्रधर्मोऽकलङ्कः। आस्तां तावत्।

निजामोऽस्माकं मित्रम्। वयं सज्जाः। किन्तु सदा स्वतन्त्राः। यशो वा मृत्युर्वा भवतु। न कदापि वयं बिभीमः। (बिभिमः) युष्मदर्थमिदं युद्धं खलु। अतो वस्सैन्यमस्माभिस्सह पृथगेव तिष्ठति। फिरङ्गीभिर्युद्धमादौ कुरुत।

స్వాభిమాని, స్వాతంత్ర్యప్రేమి అయిన ఆతడు దూతతోనిట్లు పలికెను – ఇతరుల సహాయముతో రాజ్యమును విస్తరింపజేసుకోవాలనే కోరిక గలవారము కాము. ప్రత్యుపకారము పొందుటకై యుద్ధము జేయగోరువారమును కాము. క్షత్రియధర్మనిరతులమైన మేము బాణములందు పరుండువారము. ఖడ్గమే ఆధారముగా జీవించువారము. లోకహితమునకే దుష్టశిక్షణము చేయుదము. మా బాహుబలము దీనరక్షణకొరకే. స్వార్థసాధనమునకు, పరపీడనమునకు, పరులనానందింపజేయుటకు కాదు. ఇదిట్లుండగా మీ ఆహ్వానము కేవలము స్వార్థపరతతో ప్రేరితమైనది. పరదేశీయుల ఒత్తిడితో కూడుకున్నదియునని భావించెదము. మా క్షత్రియధర్మము కళంకరహితము. అది అట్లుండనిమ్ము.

నిజాము మాకు మిత్రుడు. మేము సన్నద్ధులము. కాని ఎల్లప్పుడు స్వతంత్రులము. యశస్సు లేదా మృత్యువు పొందబడుగాక. మేమెన్నడును భయపడనివారము. ఈ యుద్ధము మీకొరకే కదా! ! కావున మీ సైన్యము మానుండి వేరుగానే ఉండును. ఫిరంగీయులతో మొదలు యుద్ధము చేయండి.

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

यदि तैः पराजिता भवेत् तर्हि तदैव वयं प्रविशाम आयोधनम्। प्रायः जयं सम्पादयिष्यामः। श्रीवेणुगोपालो धर्मं रक्षति। निवेदयत यदि भवतां सम्मतं तूर्णम्। वः सैन्ययातायातानुकूलं व्ययं सर्वसौलभ्यं च वहत यूयमेव। जाग्रत! कृत्रिमता वोऽसह्या।

सविनयं प्रणम्य दूतः तूर्णं गत्वा स्वभर्तारं निजामं विदितवृत्तान्तमकरोत्। स तु आङ्ग्लैस्सह मन्त्रयित्वा बाढमित्यङ्गीकारं सूचितवान्।

वान्दवाषयुद्धम् –

कतिपयदिवसानन्तरं छिन्नकरवेङ्कटनायको वीराग्रणीः स्वकीयचतुर्दशसहस्रविकोशखड्गिगणां सैन्यं स्वयमेव नीत्वा पूर्वसमुद्रघट्ट निकटप्रदेशे वास्तव्यं वान्दवाष इति नाम फिरङ्गीनाम् अभेद्यदुर्गमभ्यगच्छत्। रणरङ्गात् बहुदूरं स्थितश्च। फिरङ्गीसैन्येन साकम् आङ्ग्लसहितो युध्यमानो निजामः पराजित अतीवशतृसैन्यपीडितश्चासीत्।

వారిచేత ఓడింపబడినట్లైతే అప్పుడే మేము యుద్ధమునందు ప్రవేశించెదము. బహుశా జయమును పొందెదము. శ్రీ వేణుగోపాలుడు ధర్మమును రక్షించును. మీకు సమ్మతమైతే వెంటనే తెలుపగలరు. మా సైన్యము రాకపోకలకయ్యే ఖర్చు, అన్ని ఏర్పాట్లనూ మీరే చూడవలయును. జాగ్రత్త! కృత్రిమతను మేము సహించజాలము.

వినయపూర్వకముగా నమస్కరించి దూత వెంటనే వెళ్ళి తన స్వామియైన నిజామునకు జరిగినదంతయూ తెలిపెను. నిజాము ఆంగ్లేయులతో చర్చించి సరేనని అంగీకరించెను.

వాందవాష యుద్ధము -

కొలదిరోజుల తరువాత వీరాగ్రేసరుడు ఛిన్నకర వేంకటనాయకుడు తన పదునాల్గు వేల వికోశఖడ్గులైన సైన్యమును స్వయముగానే తీసుకొని పూర్వసముద్రతీరము దగ్గరి ప్రదేశములోనున్న వాందవాషయనెడి

निहतमसङ्ख्याकं तयोस्सैन्यम्। माकिं नामावशेषं कृतम्। भीता नीजामस्य सैनिकाः दिशि दिशि पलायितवन्तोऽपि शतृभिरहन्यन्त एव। नष्टमपारं चासीत्। तृतीयपर्यायेऽपि पराजिता आङ्ग्लाः। स्वदेशमस्मरन् मुहुर्मुहुः। निःशेषं बलहीनाः भीताः ह्रीणाश्च रणरङ्गात् बहुदूरम् अवस्थितं सुरपुराधीशं रणरङ्गविशारदम् अतीव दीनवाक्यैरुद्धर्तुं व्यजिज्ञपन् 'वयं पराजिताः। अस्मभ्यं भवता दत्तं वचनं कृपया भवत्वनुष्ठितम्'। निजामसैनिका विदुद्रुवुः। स्वयं निजामोऽपि न दृश्यते। स जीवति वा न वेति वः संशीतिः। वयं त्वल्पावशिष्टाः।

ఫిరంగీయుల అభేద్యమైన దుర్గమును సమీపించెను. యుద్ధరంగమునకు చాలా దూరంలో నిలచెను. ఆంగ్లేయులతో కూడిన నిజాము ఫిరంగిసైన్యముతో తలపడి పరాజితుడాయెను. శతృసైన్యముచే పీడితుడాయెను. వారిరివురి సైన్యము అసంఖ్యాకముగా హతమైనది. నామావశేషముగావించబడినది. నిజాము సైన్యము భీతిల్లినది. నలుదిక్కులకు పలాయనము చిత్తగించుచున్నదయ్యు శత్రువులచే హతమాయెను. అపారనష్టము వాటిల్లెను. మూడవసారి కూడా ఆంగ్లేయులు ఓడిపోయిరి. మాటిమాటికి తమ సొంత దేశమును తలచుకొనిరి. పూర్తిగా బలహీనులైరి. భీతిల్లినవారై, సిగ్గిల్లినవారై యుద్ధరంగమునకు చాలా దూరంగా నిలచిన సురపురాధీశుడిని రణరంగవిశారదుడిని చాలా దీనవాక్యములతో ఉద్ధరింప వేడుకొనిరి.

మేము ఓడితిమి. "మాకు నీచే ఈయబడిన మాటను దయతో నిలబెట్టుకొనుము. నిజాము సైనికులు పారిపోయిరి. నిజాము కూడా అగుపించుటలేదు. అతడు జీవించియున్నాడో లేదోనని కూడా మాకు అనుమానము. మేము కొద్ది మందితో మిగిలియున్నారము."

In Public domain. Digitization Muthulakshmi Research Academy

छिन्नकरः - आदावेव मयोक्तम्। तदनुसारं श्रीवेणुगोपालकृपया सर्वं समञ्जसं भवेत्। स्वर्गप्राप्तिर्वा महीपालनं वा। यशो वा मृत्युर्वा। समे सुखदुःखे। इयमस्माकं क्षत्रियाणां संस्कृतिः।

पराजिता मृता एव। ते नायकस्याभयप्रदानं वचनं श्रुत्वापि शङ्काग्रस्ताः किमपि वक्तुं कर्तुमप्यशक्ता यद्भावि तद्भवतु इति मत्वा निर्ययुः। केचित्पलायनमेव समीचीनममन्यन्त। अन्ये च दैवमवलम्ब्य राजनि विश्वासं कुर्वाणाः तन्निक्षिप्तविश्वासफलमाकाङ्क्षमाणाः स्वरक्षणतत्परा आसन्।

छिन्नकरनायकोऽपि तेषां निर्गमनानन्तरं स्वसैन्यमुद्दिश्य कथनीयां युद्धनीतिमबोधयत्।

ఛిన్నకరుడు – మాచే మునుపే చెప్పబడినది. దానిని అనుసరించి శ్రీ వేణుగోపాలుని కృపతో అంతయూ చక్కబడగలదు. స్వర్గప్రాప్తియో, రాజ్యపాలనమో! యశస్సో, మృత్యువో! సుఖదుఃఖములు సమానములు. ఇదియే మా క్షత్రియుల సంస్కృతి.

ఓడినవారు మరణించినట్లే. వారు నాయకుని అభయప్రదానవచనము వినియు శంకాగ్రస్తులైరి. ఏదైనా చెప్పుటకు గాని, చేయుటకు గాని అసమర్థులై ఏదైతే అది జరుగగలదని తలచి వెడలిపోయిరి. కొందరు పారిపోవుటయే మంచిదని తలంచిరి. మరి కొందరు దైవమును శరణువేడి రాజుయందు విశ్వాసముంచి ఫలమును ఆశించువారై తమ రక్షణయందు తత్పరులైయుండిరి. ఛిన్నకరనాయకుడును వారు వెడలిపోయిన పిమ్మట తన సైన్యమునకు పాటించవలసిన యుద్ధనీతిని బోధించెను. "మనము స్వదేశమునుండి చాలా దూరమునకేతెంచితిమి. మనమిప్పుడు పరదేశములో ఉన్నాము. ఈ దేశము వారి భాష వేరు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

"वयं तु स्वदेशात् बहुदूरमागताः। वयमिदानीमन्यदेशे (स्मः।) एतद्देशीयानाम् अन्या भाषा। एकत्र स्वार्थपराः विश्वासघातिनो महम्मदीया अस्मत्संस्कृतिविद्वेषिणः। अन्यत्र कपिमुखवर्णाः। न जानीमो वयं कीदृशाः शत्रव इति। मिषन्तस्सर्वे माकिं शतृसैन्येन पातिता यमलोकं नीताः। तेषां सैन्यम् अल्पावशेषं निर्जीवमिव कृतम्।

विजयोन्मत्ताः तेषां शत्रवः युद्धरीतिनीतिनिपुणा अपि विजयिनोऽपि विजयोन्मत्तता तेषां नाशाय कल्पते। त्रिवारम् आङ्ग्लाः पराजिताः हतशेषाः किं कुर्युः। तन्मित्रं पराजितं मृतमिवेदानीम्। निःसपत्ना वयम्। न सन्ति केऽपि पास्पर्धिन इति निश्चिन्ताः विजयवशात् सर्वं विस्मृत्य मैरेयपानमत्ताः नाट्योन्मादविलासविभ्रमरताः भवेयुरेव। पुनश्च निर्विशेषं शतृसैन्यमभवदिति विश्वस्तास्ते। सत्यमिदम्। अस्माकं कर्तव्यं कर्म चारचक्षुषा निर्वर्तितव्यमेव।

ఒకవైపు స్వార్థపరులు విశ్వాసఘాతకులు మన సంస్కృతిని ద్వేషించే మహమ్మదీయులుంటే మరియొకవైపు కోతిముఖవర్ణముకల వారున్నారు. మనమెటువంటి శత్రువులమో యెరుగకున్నాము. యుద్ధము చేస్తూ అందరూ శతృసైన్యముచే చంపబడి యమలోకమునకంపబడిరి. వారి సైన్యము కొద్ది సంఖ్యలోనే మిగిలింది. నిర్జీవము గావించబడింది.

విజయోన్మత్తులైన వారి శత్రువులు యుద్ధరీతినీతినిపుణులైననూ, విజయమునొందినవారైననూ, విజయోన్మత్తత వారి నాశనమునకు దారి తీయును. ముమ్మారు ఆంగ్లేయులు ఓడిరి. మరణించగా మిగిలిన సైన్యము గలవారు ఏమి చేయగలరు? పరాజితుడైన వారి మిత్రుడు ఇప్పుడు మరణించినవాడి కింద లెక్క. శత్రువులు లేనివారము. శత్రువులెవ్వరూ లేరని నిశ్చింతగానున్నారు. విజయమును పొందుటవలన అంతయు మరచి మధుపానమత్తులైరి. నాట్యోన్మాదవిలాసవిభ్రమతత్పరులైయుందురు. ఇంకను శతృసైన్యము నిర్విశేషముగావించబడినదని విశ్వసించు వారైయుందురు. ఇది నిజమే. మనము చేయవలసిన పనిని గూఢచారులతో నిర్వర్తించవలయును.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

भूयेन वचसा किम्? मम प्राणा एव यूयम्। यूयं सर्वे समाहितमनसः जाग्रद्भियः। कुरुत कार्यम्। दैवविश्वासो बलीयान् भवतु। जयापजययोः अनुद्विग्नमनसो भवत। क्षात्रधर्मं कलङ्कितं मा कुरुत" इति।

महादण्डनायको रात्रावेव विस्रब्धं प्रचण्डसैन्यसहितः प्रचलितः। तेन विशालपरिखावृतं शतृसैन्यदुरासदं दुष्प्रधर्ष्यं महद्दुर्गं दृष्टम्। स कञ्चित्कालं सङ्ग्रामशौण्डैः समालोच्य महाभटानाज्ञापयामास। दुर्गद्वारपर्यन्तम् अगाधे परिखाजले युष्माभिः केनाप्युपायेन सदृढस्सेतुः क्रियताम्। तैस्तथैवानेकैरुपायैः अनन्यसाध्यः सेतुः कृतश्च। पूर्वमेव सज्जीकृताः लघुकाष्ठभारा दुर्गद्वारपर्यन्ताम् अतिचमत्कारेण निक्षिप्तवन्तः। तेषां भाराणामुपरि परस्परं सदृढ बद्धहस्ताः

మాటలతోనేమి పని? మీరు నా ప్రాణములే. మీరందరూ నిగ్రహమనస్కులు, జాగరూకులును. కార్యాన్ని నిర్వర్తించండి. దేవుడిపై విశ్వాసము బలీయముగానుండుగాక. జయాపజయములందు అనుద్విగ్న మనస్కులై యుండుడు. క్షత్రియధర్మమును కళంకితముగావించవద్దు."

మహాదండనాయకుడు రాత్రియందే గుట్టుగా ప్రచండసైన్యసహితుడై బయల్వెడలెను. విశాలకందకముచే చుట్టబడిన, శత్రుసైన్యముచేరలేని రీతిలో ముట్టడికి వీలుగాని పెద్దదుర్గము అగుపించినది. అతడు యుద్ధనిపుణులతో కొలదికాలము చర్చించి మహాభటులనాజ్ఞాపించెను. దుర్గద్వారమువరకు లోతైన కందకపు నీటిలో ఏదోయొక ఉపాయముతో దృఢమైన వంతెనను తయారుచేయండి. వారట్లే అనేకోపాయములతో అనన్యసాధ్యమైన వంతెనను నిర్మించిరి. మునుపే సిద్ధంగానుంచబడిన చిన్న చిన్న చెక్కబరువులను దుర్గద్వారము వరకు చాలా చమత్కారముగా పడవైచిరి. ఆ బరువులపైనుండి ఒకరు ఇంకొకరి చేతులు పట్టుకొన్నవారై ఊపిరిబిగబట్టిన వారై, గజబలులరై, లోతైన కందకజలములో దుర్గద్వారము వరకు కదలకుండా మెదలకుండా పడుకుండిరి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

निर्जितश्वासाः नागबलाः अगाधे परिखाजले दुर्गद्वारपर्यन्तं शयाना निश्चला अभूवन्। स्वदेहैर्भटाः तथाविधं महदाश्चर्यकरम् अभूतपूर्वं सेतुमरचयन्। सर्वयुद्धसम्भारसहिताः तेन नरदेहसेतुमार्गेण योधा दण्डनायकाः महासेनापतयो राज्ञा सह दुर्गद्वारमापुः रात्रावेव। दुर्गमारोढुम् इतस्ततोऽन्वेषमाणा प्रयताः प्रचण्डबलाः दुर्गविधानरहस्यवेदिनः अन्ते रहस्यमार्गं फिरङ्गिभटैः परिरक्ष्यमाणं वीक्ष्य तान् मैरेयपानमत्तान् निष्प्रज्ञान् दृढं रज्जुभिर्बद्ध्वा तेषामस्त्रशस्त्राणि गुलिकास्त्राणि च गृहीत्वा चकितुमप्यशक्तान् वस्त्रवेष्टनेनाबद्धाननान् कृत्वा उषःकालात् पूर्वमेव दुर्गकवाटोद्घाटनं कारयित्वा मङ्क्षु अन्तःप्रेवष्टुमारभन्त।

आबद्धलघुकाष्ठभाराणामुपरि शयाना बहवो मृता। अवशिष्टास्तीर्त्वा तेषां पदानुगा अभवन्। मार्गे वस्त्रबद्धाननान् गृहीत्वा दुर्गद्वाररक्षकान् परिखाजले प्रास्यन्। जोषं सर्वे क्षणेनान्तः प्रविष्टाः। एकपदे कोलाहलं चक्रुः।

తమ శరీరములతో భటులు అట్టి ఆశ్చర్యకరమైన మునుపెన్నడూ ఎరుగని వంతెనను నిర్మించిరి. యుద్ధసామాగ్రితో కూడుకొన్న యోధులు దండనాయకులు మహాసేనాపతులు రాజుతో కలిసి నరదేహవంతెన మార్గముగుండా దుర్గద్వారమును రాత్రియందే చేరుకొనిరి. దుర్గమును ఆరోహించుటకు అటునిటు వెతుకుచూ ప్రయత్నించుచున్నవారు, ప్రచండబలశాలురైనవారు, దుర్గనిర్మాణరహస్యమును తెలిసినవారు తుదకు ఫిరంగిభటులచే పరిరక్షించబడుచున్న రహస్యమార్గమును చూచి మద్యపానమత్తుతో సొమ్మసిల్లినవారిని గట్టిగా తాళ్ళతో కట్టివైచి వారి అస్త్రశస్త్రాలను గులికాస్త్రాలను లాక్కొని ఆశ్చర్యపడటానికి కూడా అసమర్థులైన వారిని వస్త్రములతో ముఖములను కప్పివైచి ప్రాతఃకాలమునకు మునుపే దుర్గద్వారపుగడియను తెరిపించి వెనువెంటనే లోపలికి చొరబడనారంభించిరి. చిన్న చెక్కబరువులపై పరుండిన సైనికులు పెక్కురు మరణించిరి. మిగిలినవారు కందకమును ఈదుతూ ఒడ్డుకు చేరి సైనికులను అనుసరించిరి. దారిలో బట్టతో ముఖములు కప్పివేయబడ్డవారిని పట్టుకొని దుర్గద్వారరక్షకులను కందకపునీటిలోకి తోసివైచిరి. వెంటనే క్షణకాలములో లోనికి ప్రవేశించిరి. ఒకేసారి పెడబొబ్బలు పెట్టిరి. కోలాహలముగావించిరి.

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

फिरङ्गिणां स्थितिः उल्लोलकल्लोलाऽभवत्। शतृभिरविदितयुद्धधियोऽभवन् कार्यतत्पराः। आदौ तेषां रहस्यस्थानानि सुभद्रसामग्री प्रकोष्ठानि विचित्य नियुद्धायागतान् भटान् हत्वा तानि विनष्टानि दग्धानि च कृतानि। बहवो निहताश्च। फिरङ्गियोधा सर्वत्र योद्धुं सन्नद्धा अदृश्यन्त।

सुरपुरविकोशखड्गसैनिकाः फिरङ्गीसैनिकाश्च महते यमराष्ट्राय परलोकाय दीक्षिता बभूवुः। बहुव्यायामनिपुणाः तच्चेष्टायामसदृशाः अतीव चतुरा रणजिरे शतृसैन्यानां परदेशीयानां पौरुषमेव हन्तुमारभन्तऽस्मदीयाः। इतरेतरयुध्यमानानां महज्जन्यं प्रावर्तत। समयेऽस्मिन् तुमुले सङ्ग्रामे महाप्रासशवित्तभिण्डिकलपरश्वथैरग्निकल्पैः भालैश्च गुलिकास्त्रैः शतघ्नीभिः क्षेपणीयन्त्रैः अन्यैः मारणानलबृहद्यन्त्रैश्च महद्यशः प्रार्थयन्तो महाबलास्तूर्णमेव

ఫిరంగీయులస్థితి అల్లకల్లోలమాయెను. కార్యదక్షులైన ఆ సైనికులు శత్రువులు గుర్తంచలేని యుద్ధనైపుణ్యాన్ని కలిగియుండిరి. ముందు వారి రహస్యస్థావరములను, చక్కగా భద్రపరుచబడిన సామాగ్రిని, గదులను ఎన్నుకొని, పోరాటానికై ఏతెంచిన భటులను చంపి వాటిని ధ్వంసంచేసి కాల్చివైచిరి. పెక్కురు చంపబడిరి. ఫిరంగియోధులు అంతటా పోరాడుటకు సన్నద్ధులైనట్లు అగుపడిరి.

సురపురపు వికోశఖడ్గసైనికులు, ఫిరంగిసైనికులు గొప్పనైన యమపురికి, పరలోకమునకు పయనమయ్యిరి. బహువ్యాయామ నిపుణులు, అందు అసదృశులు, చాలా చతురులు, యుద్ధమందు పరదేశీయులైన శత్రుసైన్యముల పౌరుషమునకే గండికొట్టనారంభించారు నాయకసైనికులు. పరస్పరం పోరాడుచున్న వారి నడుమ ఘోరయుద్ధం సంభవించినది. అట్టి ఘోరయుద్ధమందు గులికాస్త్రములతో, శతఘ్నులతో, ఫిరంగులతో, ఇతర మారణాగ్నిబృహత్ యంత్రములతో గొప్పయశస్సును కోరుకున్నవారై మహాబలశాలురు తొందరలోనే ఆ శత్రువులను

तानरीन् विन्यधुः यमक्षयं निन्युश्च। सर्वत्ररणभैरवकोलाहलं विरचयन्तो निशितखड्गहस्तान् रणकेशभूषितान् भयङ्कराकारान् सुरपुरमहायोद्धॄन् अतिलाघवेन प्रयुध्यमानान् गजबलसदृशबलयुतान् तृणीकृतमृत्युभयान् सिंहविक्रान्तगामिनो जेतुमशक्ताः पलायनमेव शरणं जग्मुः। अन्ये छिन्ना भिन्नाः विभक्ताश्च।

– हनुमध्वजस्थापनम् –

महायोधानां मध्ये एकहस्तेनैव पराक्रमसिंहो वेङ्कटनायको रक्तनेत्रो निशितचन्द्रहासहस्तः कालान्तकोपमः मण्डलाकारैर्युध्यमानस्सन् शतृशिरांसि भूमौ वृक्षात् फलानीव निपात्य निपात्य भैरवाकारोऽभवत्। सिंहेनेतरे मृगा इव पराक्रमसिंहेन हताः शत्रवः।

హతమార్చిరి. యమలోకమునకంపిరి. అంతటను యుద్ధభైరవ కోలాహలమును సృష్టిస్తున్న తీక్ష్ణఖడ్గధారులైన రణకేశభూషితులు, భయంకరాకారులు, సురపురమహాయోధులు చాలా అవలీలగా పోరాడుచున్న గజబలసదృశులు, తృణీకరించిన మృత్యుభయము కలవారు, సింహపరాక్రమతుల్యులు అయిన నాయకుని సైనికులను జయింప నసమర్థులై పలాయనము చిత్తగించిరి. తక్కినవారు క్షతగాత్రులుగా మిగిలిరి.

హనుమధ్వజస్థాపనము -

మహాయోధుల నడుమ ఒంటి చేత్తోనే పరాక్రమసింహుడై వేంకటనాయకుడు రక్తనేత్రుడై, తీక్ష్ణచంద్రహాసమును చేతబట్టినవాడై, యమతుల్యుడై, మండలాకారములతో పోరాడుచున్నవాడై, శత్రువుల తలలను భూమిపై వృక్షములనుండి ఫలములవోలె పడవైచి పడవైచి భైరవాకారుడయ్యెను. సింహముచేత ఇతర జంతువులవోలె పరాక్రమసింహునిచే శత్రువులు హతులైరి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

तेषां शिबिराणि दग्धानि। अन्नसञ्चयाः धान्यागाराणि कोशागाराणि चानलार्पितानि। अल्पावशेषं शतृसैन्यं पलायितं दृष्ट्वा सप्तचत्वारिंशदुत्तरसप्तशतैकसहस्रतमे (1747) संवत्सरे विजयसङ्केतं हनुमध्वजं स्थापयामासुः। तृतीयेऽहनि सैनिकैः सह स्थापितं हनूमध्वजं दृष्ट्वा हृष्टाश्च तत्रागताः आङ्ग्लसेनाधिकारिणः। रणाजिरे विवशं भैरवाकारं दृढं हस्तलग्नचन्द्रहासं ददृशुरतिभीतिं च प्रापुः। स महावीराग्रणीः विवश आगतान् आङ्ग्लसैनिकान् रक्तवर्णान् शतृनेवेति मत्वा स्वभटैः सह पुनरपि युध्यमानः हन्तुमारभत। तानधिकं रक्तवर्णान् कृत्वा बहूनन्तकस्यान्तिकं प्रेषयामास।

आङ्ग्लमुख्यसेनापतिः अतीव भीतो म्लानमुखः कम्पमानः धवलं वस्त्रं चालयन् स्थितः। तत् दृष्ट्वैव युद्धात् विरराम वेङ्कटनायकः रणोन्मत्तः छिन्नकरः। अञ्जलिं बद्ध्वाऽङ्ग्लेयोऽयाचत "कृतज्ञा वयं सम्पादितो विजयोऽस्मदर्थम्। वयमाङ्ग्लाः मास्मान् जहि कृपया।"

వారి గుడారములు దగ్ధములయ్యెనవి. ఆహారనిల్వలు, ధాన్యాగారాలు, కోశాగారాలు అగ్నికి ఆహుతాయెను. కొద్దిగా మిగిలిన శతృసైన్యము పలాయనము చిత్తగించుటను గాంచి క్రీ.శ. 1747 వ సంవత్సరములో విజయసంకేతమైన హనుమధ్వజమును ఎగురవైచిరి. మూణ్ణాళ్ళ పిమ్మట సైనికులతోటి కూడి ఎగురవేసిన హనుమధ్వజమును గాంచి అక్కడకేతెంచిన ఆంగ్లసైనికాధికారులు సంతసిల్లిరి. యుద్ధరంగమందు వశముకానట్టి భైరవాకారుణ్ణి దృఢముగా చేతబట్టిన చంద్రహాసముకలవాణ్ణి చూచిరి. మరియు భీతిల్లిరి. ఆ వీరాగ్రేసరుడు అటకేతెంచిన రక్తవర్ణీయులైన ఆంగ్లసైనికులను శతృవులనుగానెంచి తన భటులతో కూడి తిరిగి పోరాడుతూ చంపనారంభించెను. వారిని మిక్కిలి రక్తవర్ణీయులనుగా గావించి పెక్కురను యమసన్నిధికంపెను.

तन्निकटे स्थितं कृतज्ञं निजामं दृष्ट्वा तानाङ्ग्लानेवेति विनिश्चित्य विहस्य फरफरायमाणं लङ्कादहनवानरध्वजान्तिकं गत्वा अवनतशिरा ननाम।

परेद्युः सुरपुरसैनिकानां महदातिथ्यमकुर्वन् ते। राजा जयमालां धृत्वा जयानुभवमाङ्ग्लेभ्यो विसृज्य स्वसैन्येन सह निर्गमनाय मनश्चकार। महता गौरवेण कृतातिथ्येन सन्तुष्टोऽपि खिन्न एवादृश्यत। चतुर्दशसहस्रविकोशखड्गिणां पञ्चाथवा षट्सहस्रसैनिका वान्दवाष ऐतिहासिकसङ्ग्रामे सुरलोकं रन्तुं गताः।

ఆంగ్లముఖ్యసేనాపతి చాలా భీతిల్లి, మ్లానముఖుడై, వణుకుచూ, తెల్లని వస్త్రాన్ని ఊపుతూ నిలచెను. అది గాంచినంతనే యుద్ధము నుండి విరమించినాడు రణోన్మత్తుడైన ఛిన్నకరవేంకటనాయకుడు. చేతులు జోడించి ఆంగ్లేయుడు వేడుకొనెను. మేము కృతజ్ఞులము. మా కొరకు విజయమును సంపాదించిపెట్టిరి. ఆంగ్లేయులమైన మమ్ము దయతో విడువకుము.

వారికి దగ్గరగా నిలచిన కృతజ్ఞుడైన నిజామును చూచి వారిని ఆంగ్లేయులుగానే నిశ్చయించుకొని నవ్వి రెపరెపలాడుచున్న లంకాదహనముగావించిన ఆంజనేయుని ధ్వజము దగ్గరకు వెళ్ళి తలవంచి నమస్కరించెను.

ఆంగ్లేయులు మరునాడు సురపురసైనికులకు గొప్ప ఆతిథ్యము నొసంగిరి. రాజు జయమాలను ధరించి జయానుభవమును ఆంగ్లేయులకే వదిలిపెట్టి తన సైన్యముతో కూడి తిరిగి వెళ్ళుటకు నిశ్చయించుకొనెను. మిక్కిలి గౌరవముతోనొసంగిన అతిథిసత్కారమును పొంది సంతసించినప్పటికీ ఖిన్నుడుగా అగుపించెను. పధ్నాలుగువేల వికోశఖడ్గసైనికులలో అయిదు లేదా ఆరువేల మంది సైనికులు వాందబాష ఐతిహాసిక యుద్ధమందు స్వర్గమునందు ఆనందించుటకు వెడలిపోయిరి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

तस्माद्देशात् अवशिष्टेन सैन्येन महावैभवेन महत्या कीर्तिसम्पदा च न्यवर्तत। मार्गे श्रीमुक्करस्सन् छिन्नकरोऽनेकभिन्नदेवालयानां मठादीनां च जीर्णोद्धाराय अपारधनवितरणं कुर्वन् दारिद्र्यपीडितानां कन्यानां विवाहं कारयित्वा विधर्मिणां गोवधाद्यत्याचारान् निरस्य आर्तार्तिनिर्वापणं कुर्वन् बहुदिनानन्तरं सुरपुरमभ्यागच्छत्। न्यायेन मार्गेण महीं पालयन् प्रजादरणीयो बहुमान्यः द्विपञ्चाशत् सप्तशतैकसहस्रतमे वत्सरे नाकसुखमनुभवितुम् इहलोकं तत्याज। गोसलवंशीयानां पितृभूमौ छिन्नकरवेङ्कटनायकस्य शिथिलशिलामूर्तिः दृश्यते।

इह सुरपुरे दशरात्रोत्सवे दुर्गाष्टम्यां महानवम्यां च पूजायै निहितेषु अस्त्रशस्त्रेषु छिन्नकरस्यायोमयो हस्तः अद्यापि दृष्टिगोचरो भवति।

ఆ దేశమునుండి మిగిలిన సైనికులతో చాలా వైభవముగా గొప్పనైన కీర్తిసంపదతో మరలెను. మార్గమందు ఛిన్నకరవేంకటనాయకుడు చాలా శిథిలదేవాలయాల, మఠాల జీర్ణోద్ధరణ కొరకు, అపారధనమును పంచిపెడుతూ, దారిద్ర్యముతో పీడింపబడుచున్న కన్యలకు వివాహము గావించి, భిన్న మతస్థుల గోవధాది అత్యాచారాలను ఖండిస్తూ ఆర్తిజనుల దుఃఖాన్ని నివారిస్తూ, చాలా రోజుల తరువాత సురపురమునకేతెంచెను. న్యాయమార్గములో రాజ్యమును పాలించుచూ, ప్రజలకు ఆదరణీయుడు, సమ్మానయోగ్యుడు క్రీ.శ. 1752 వ సంవత్సరములో స్వర్గసౌఖ్యములననుభవించుటకై భూలోకమును వదిలిపెట్టెను.

గోసలవంశీయుల పితృభూమియందు ఛిన్నకరవేంకటనాయకుని శిథిలమూర్తి కానవచ్చును.

నేటికిని సురపురమందు దసరా ఉత్సవములో దుర్గాష్టమి మహార్నవమి పూజ కొరకు ఉంచబడే అస్త్రశస్త్రములందు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

-राघवपामनायकः-

छिन्नकरवेङ्कटनायकस्य पुरुषसन्ततिर्नासीत्। अतः रामनायकस्य औरसः तस्य दत्तपुत्रोऽभवत्। राघवपामनायक इति स प्रसिद्धः। स द्वितीयपामनायक इति वा स्मर्यते। त्रिपञ्चाशदुत्तरसप्तशतैकसहस्रतमे वर्षे तस्य राज्याभिषेकेणैव संस्कृतेः पुनरुद्धरणमारभत। संशासनं समञ्जसं प्रजाहितकरमासीत्। अभेद्यदुर्गनिर्माणं कृतम्। परिखाश्च खाताः अष्टादशशतघ्नीश्च गिरीणां सुभद्रस्थलेषु स्थापिताः। अग्निचूर्णभवनं निर्मितम्। पञ्चविंशतिसहस्रायःपिण्डान् (गुलिकान्) कारयामास। सैन्यमत्यधिकं सुसज्जितं कृतम्। कल्पनायककालात् प्रभृति दीयमानं करं महाराष्ट्राधिपो न दत्तवान्। अतः षण्मासपर्यन्तं महाराष्ट्रीयैर्जन्यमभूत्। अन्ते सन्धिर्भूत्वा बाजीरायो यथापूर्वं करप्रदानमङ्गीचकार।

ఛిన్నకరవేంకటనాయకుని ఇనుపచేయి దృష్టిగోచరమగును.

రాఘువపామనాయకుడు -

ఛిన్నకరవేంకటనాయకునికి మగసంతానము లేదు. కావున రామనాయకుని ఔరసపుత్రుడు అతడికి దత్తపుత్రుడాయెను. అతడు రాఘువపామనాయకుడనియు, ద్వితీయ పామనాయకుడనియు స్మరించబడును. క్రీ.శ. 1753 వ సంవత్సరమునందు అతడి రాజ్యాభిషేకము తోడనే సంస్కృతి పునరుద్ధరణ మొదలయినది. అతడి శాసనము ఉత్తమముగాను ప్రజాహితకరముగాను ఉండెను. ఛేదింపబడని విధంగా దుర్గనిర్మాణము జరిగినది. కందకములు తవ్వబడినవి. పదునెనిమిది శతఘ్నులు కొండలయొక్క సురక్షితస్థలములందుంచబడినవి. అగ్నిచూర్ణభవనము నిర్మించబడినది. ఇరువది అయిదువేల ఇనుపగుండ్లు చేయబడినవి. సైన్యము చాలా పటిష్టముగావించబడినది. కల్పనాయకుని కాలము నుండి యీయబడుచున్న కప్పము మహారాష్ట్రాధిపతి చెల్లించలేదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

राघवपामनायको महान् संस्कर्ता विद्वान् ग्रन्थकर्ता च। आन्ध्रभाषायां तेन रचितं "भार्गवपुराणम्" तत्पुस्तकं मद्रासग्रन्थालये सुरक्षितम्। अद्यापि अमुद्रितमस्ति। तस्मिन् स्ववंशजानां वंशवृक्षविवरणं कृतमस्ति। महापण्डितः पण्डितपोषकः बुक्कपट्टणनगरात् अण्णयार्यश्रीनिवासार्यौ महामेधाविनौ आनीतवान्। अस्य काले सांस्कृतिकसुवर्णयुगस्यारम्भः। वैदिकधर्माभिमानी विजयनगरसांस्कृतिकपरम्परां रिरक्षुः बद्धकटिः। अस्य काल एव सुरपुरे श्रीवेणुगोपालस्वामिमन्दिरनिर्माणं राजगुरोः श्रीनिवासार्यस्य पाञ्चरात्र वैखानसोभयागमपरिज्ञानतल्लजस्याभिमते सप्तदश च चतुस्सप्ततितमे वर्षे परमभागवतो वीराधिवीरो विना रोगादिपीडा भगवन्तमवाप राजयोगी।

కావున మహారాష్ట్రీయుల తోడ ఆరునెలల పాటు యుద్ధము సంభవించినది. తుదకు సంధి జరిగి బాజీరావ్ మునుపటివోలె కప్పమును కట్టుటకు ఒప్పుకొనెను.

రాఘువపామనాయకుడు గొప్ప సంస్కర్త, విద్వాంసుడు, గ్రంథ కర్తయును అయివున్నాడు. ఆంధ్రభాషలో అతడిచే రచించబడిన భార్గవపురాణము అనే గ్రంథము మద్రాసు గ్రంథాలయములో భద్రపరుచబడినది. నేటికిని ముద్రణ కావించబడలేదు. అందు తన వంశీయుల వంశవృక్షవివరణమును పొందుపరిచెను. మహాపండితుడు, పండితపోషకుడు బుక్కపట్టణనగరము నుండి అణ్ణయ్యార్య శ్రీనివాసార్యయను ఇరువురు గొప్ప మేధావులను రప్పించెను. ఇతడి కాలమందు సాంస్కృతిక సువర్ణయుగము ఆరంభమాయెను. వైదికధర్మాభిమాని, విజయనగరసాంస్కృతిక పరంపరను రక్షించగోరి నడుము బిగించెను. ఇతడి పాలనకాలమందే సురపురమందు శ్రీ వేణుగోపాలస్వామి మందిరనిర్మాణము పాంచరాత్రవైఖానసోభయాగమ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

तदनन्तरं देवेन्द्रवेङ्कटनायकः राज्यभारमुवाह। अस्य राज्यभारकाले भक्तिसुमङ्गली मन्दस्मिता शुष्कहृदयानि श्यामलान्यकार्षीत्। अस्य ज्येष्टा पत्नी रङ्गमाम्बा श्रीतिरुमलश्रीनिवासस्य भगवतः भक्ता राजभवने एव भगवद्दर्शनमवाप। अद्यापि श्रीतिरुमलै तिरुपति क्षेत्रे सुरपुरस्य प्रशंसा श्रूयते। देवेन्द्रवेङ्कटनायकः 1801 वर्षपर्यन्तं राज्यमकरोत्।

तस्य काले कोऽपि प्रशंसार्हराजकीयविषयो न दृश्यते।

प्रपञ्चे कस्मिँश्चिदपि काले कस्मिँश्चिदपि राष्ट्रे वा देशे वा कापि परिस्थितिः शाश्वती न दृश्यते। भानूदयात्पूर्वं उषःकालः ततो भानूदयः। सर्वत्र

పరిజ్ఞానతల్లజుడైన రాజగురువు శ్రీనివాసార్యుని అభిమతమునకను గుణముగా జరిగినది. క్రీ.శ. 1774 వ సంవత్సరములో పరమభాగవతుడు, వీరాధివీరుడు, రోగపీడరహితుడును అయిన ఆ రాజయోగి భగవంతుని చేరెను.

అటు పిమ్మట దేవేంద్రవేంకటనాయకుడు రాజ్యభారమును వహించెను. ఇతడి పరిపాలనసమయమందు చిరునగవుతో కూడిన భక్తిసుమంగళి వాడిన హృదయాలను చిగురింపజేసినది. ఈతడి పెద్దభార్య రంగమాంబ శ్రీ తిరుమల శ్రీ నివాసుని భక్తురాలై రాజభవనమందే భగవంతుని దర్శనమును పొందినది. నేటికినీ శ్రీ తిరుమల తిరుపతి క్షేత్రములో సురపుర ప్రశంస వినవచ్చును. దేవేంద్రవేంకటనాయకుడు క్రీ.శ. 1801 వ సంవత్సరము వరకు రాజ్యమును పాలించెను.

అతడి శాసనకాలమందు ప్రశంసార్హమైన రాజకీయ విశేషమేమియును కానరాదు.

ప్రపంచమందు ఏ కాలమందుగాని ఏ రాష్ట్రమందు గాని, ఏ పరిస్థితియును శాశ్వతముగా కానరాదు. సూర్యోదయమునకు మునుపు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

मङ्गलश्च। मध्यान्हे सर्यप्रभा प्रखरा। सैव परमोच्चस्थितिः। पश्चात् भानोः पश्चिमाद्रिं प्रति गमनम्। तस्य सायंकालपर्यन्तं कान्तिः। ततो रात्रिः। कर्मविश्रान्तिः। सुखदुःखे उन्नत्यवनती सम्पद्विपदौ जीवनमृत्यू इत्यादिपरिस्थितयः चक्रवत् परिवर्तन्ते।

मनुष्याणां शुभाशुभकर्मफलानुसारं भगवत्सङ्केतलीलया सुख दुःखेऽनुभूयेते। तेऽवस्थेऽनिवार्ये सर्वत्र सर्वास्ववस्थासु चेयमेवानुभूतिः।

कल्पनायकात् प्रभृति देवेन्द्रवेङ्कटनाकयपर्यन्तं तेषां भाग्यभानोः उत्तरायणं प्रति गमनम्। पुनः अभिजिल्लग्नानन्तरं दिक्षिणायनं प्रतिगमनं प्रारभत।

ఉషఃకాలము. పిమ్మట సూర్యోదయము. అంతట మంగళము. మిట్ట మధ్యాహ్నపు సూర్యుని వేడి ప్రచండముగానుండును. అదియే మహోన్నతస్థితి. తదుపరి పడమటి కొండకు సూర్యుడి పయనము. సాయంకాలము వరకు అతడి వెలుగు ఉండును. పిమ్మట రాత్రి. కార్యమునకు విరామము. సుఖదుఃఖములు, పెరుగుదలతరుగుదలలు, సంపదలువిపత్తులు, జీవనమృత్యువులు మొదలయిన పరిస్థితులు చక్రమువలె మారుచుండును. మనుష్యుల మంచిచెడ్డ పనుల ఫలితముననుసరించి భగవంతుని సంకేతలీలతోడ సుఖదుఃఖములు అనుభవించబడును. ఆ అవస్థలు తప్పనిసరిగానుండును. అంతటనూ అన్ని అవస్థలయందు ఇదియే అనుభవము.

కల్పనాయకుని మొదలు దేవేంద్రవేంకటనాయకుని పర్యంతము వారి సౌభాగ్యసూర్యుని ఉత్తరాయణగమనము, మరల అభిజిత్ లగ్నానంతరము దక్షిణాయన గమనము ఆరంభమాయెను.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

–पृष्ठे प्रताडनम्–

देवेन्द्रवेङ्कटनायकानन्तरं दुर्दैववशात् राजकीयान्दोलनं प्रारभत। अन्तः कलहैः प्रशासनं शिथिलीभवितुमारभत। स्वार्थपराः छिद्रान्वेषिणः राज्यतन्त्रमस्तव्यस्तं कर्तुं प्राक्रमन्त। नायकेषु राज्याधिकारलिप्साऽवर्धत। तेषु ऐक्यता लुप्ताऽभवत्। निजामः सुरपुरसंस्थानाभद्रतां ज्ञात्वा आङ्ग्लसर्वकार सहायेन लाभमाप्तुं प्रायतत।

एतस्मिन्नेव काले ब्रिटिषईस्टिण्डिया कम्पनिमहाराष्ट्रपेशवमध्ये सन्धिरभवत्। तत्फलतः सुरपुरसंस्थानप्रवेशाधिकारः निजामवशीकृतः। ब्रिटिष सर्वकारस्यासीदेष कुतन्त्रोपायः। नायकानां सम्मतिं विना निजामस्याद्वारप्रवेश एष आसीत्।

- వెన్నుపోటు -

దేవేంద్రవేంకటనాయకుని తరువాత దౌర్భాగ్యవశాత్తు రాజకీయాందోళనము ఆరంభమాయెను. అంతఃకలహములతో ప్రశాసనము శిథిలమగుట ఆరంభమాయెను. స్వార్థపరులు, లోపాలను వెతుకువారు, రాజ్యపాలనమును అస్తవ్యస్తము చేయుట మొదలిడిరి. నాయకులందు అధికారవాంఛ పెరిగినది. వారియందు ఐకమత్యము లోపించినది. సురపురసంస్థానపు అస్థిరతను గాంచి నిజాము ఆంగ్లప్రభుత్వసహాయముతో లాభమును పొంద ప్రయత్నించెను. ఈ తరుణమందే బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ మహారాష్ట్రపేష్వాల నడుమ సంధి జరిగినది.

ఫలితముగా సురపురశాసనములోకి తలదూర్చే అవకాశము నిజామునకు దక్కినది. ఇదియే బ్రిటిషుప్రభుత్వపు కుతంత్రోపాయము. నాయకుల అనుమతితో ప్రమేయము లేకుండానే నిజాము తలదూర్చసాగెను.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

–कान्ताम्बा–

एतन्मध्ये सुरपुरे एकसंवत्सरं यावत् स्त्रीराज्यमासीत्। कान्ताम्बा नाम्नी राज्ञी बभूव। दायादाः पूर्णलाभं प्राप्तुमयतन्त। स्वातंत्र्याभिमानं शिथिलितम्। राजकीयकोलाहलमवर्धतात्यधिकम्। मृता कान्ताम्बा।. पिड्डनायकः राज्याधिकारं स्व्यकरोत्।

कान्ताम्बा मरणानन्तरमेव अद्यावधि सुरपुरनायकैः प्राप्तापजयापमान परम्पराम् असहिष्णवो लब्धावसराः प्रतीकारं चीकीर्षवः शत्रवः प्रतीक्षमाणा आसन्। तेष्वन्यतमः महाराष्ट्रीयः श्रीमान् 'रास्ता' सुरपुरसैन्ययोर्मिथः घोरयुद्धं प्रारभत। निजामस्तु सन्धिप्रकारेण यावच्छक्ति लाभं सम्पादयितुं गुप्तरीत्या महाराष्ट्रीयाणां सहायकोऽभूत्।

- కాంతాంబ -

ఈ తరుణంలో సురపురమందు ఒక సంవత్సరకాలము పాటు స్త్రీరాజ్యపరిపాలనముండినది. కాంతాంబయనెడి రాణియుండెను. దాయాదులు పూర్తిగా లాభమునొందుటకు ప్రయత్నించిరి. స్వాతంత్ర్యాభిమానం శిథిలితమాయెను. రాజకీయకోలాహలము మిక్కుటమాయెను. కాంతాంబ మరణించెను. పిడ్డనాయకుడు రాజ్యాధికారమునొందెను. కాంతాంబ మరణానంతరము అప్పటివరకు సురపురనాయకుల చేతిలో పొందబడిన పరాజయావమానముల పరంపరను సహించనివారు, అవకాశమును చేజిక్కించుకొన్నవారు ప్రతీకారేచ్ఛగలవారైన శత్రువులు ఎదురుజూడసాగిరి. అట్టి వారిలో ఒకడైన మహారాష్ట్రీయుడైన 'శ్రీమాన్ రాస్తా' సురపురసైన్యము తోడ ఘోరయుద్ధమునారంభించెను. నిజాముప్రభువేమో సంధితోడ ఎంతవీలయితే అంత లాభమును పొందగోరి రహస్యముగా మహారాష్ట్రీయుల సహాయకుడిగా

In Public domain. Digitization Muthulakshmi Research Academy

दशदिनायोधने सुरपुरं पराजितम्। त्रिलक्षरूप्यकं धनम् अपराधमूल्यमिति सुरपुरराजः पिड्डनायकः रास्ताश्रीमते दत्तवान्। पुनश्चेतःपूर्वं सुरपुरवशे स्थिता महाराष्ट्रीया सर्वा भूमिः त्यक्ता। तेन बह्वल्पसमयानन्तरमेव पुनरपि नेपालीयभटवर्धितेन महाराष्ट्रसैन्येन घोरयुध्दमभूत्। विजयिनो महाराष्ट्रीयाः सुरपुरं विध्वंसितमेवाकुर्वन्। सुरपुरराज्यं तत्स्वाधीनमिवाभवच्च।

–सफलं निजामषड्यन्त्रम् –

विदितविषय एव यत् निजामः सुरपुरसंस्थानमित्रमासीत्। पूर्वसुरपुरनायकेनोपकृतः प्रथमनिजामः। तं वीराधिवीरं गौरवभाजनं कृत्वा स्वपार्श्वे न्यवेशयच्च। असहायको पिड्डनायकः अतीवक्लिष्टपरिस्थितौ सहायार्थं हैद्राबादसंस्थानं गतः। तदा चन्दूलालः महामन्त्रिपदमारूढः। स अतीवलोभी षड्यन्त्ररचने निजाममहाविश्वासपात्रम्। निजामतः सप्तसहस्रसैनिकान्

వ్యవహరించెను. పదిరోజుల యుద్ధములో సురపురము ఓడినది. మూడులక్షల రూపాయల ధనమును, అపరాధరుసుముగా సురపురరాజు పిడ్డనాయకుడు 'రాస్తా' కు చెల్లించెను. ఇంకను మునుపు సురపుర వశమందున్నట్టి మహారాష్ట్రభూమియంతయు వదులుకోబడినది. చాలా కొద్ది కాలం తరువాతనే తిరిగి నేపాలీయ భటులచే పెంచబడిన మహారాష్ట్రసేన తోడ ఘోరయుద్ధము జరిగినది. గెలిచిన మహారాష్ట్రీయులు సురపురమును విధ్వంసమొనర్చిరి. సురపురము వారి స్వాధీనమయినట్లుగానుండెను.

- సఫలం నిజాము షడ్యంత్రము -

తెలిసిన విషయమేమనగా నిజాము సురపురసంస్థానపు మిత్రుడిగానుండెను. పూర్వము మొదటి నిజాము సురపురనాయకుని సహాయమునొందినవాడు. ఆ వీరాధివీరుణ్ణి గౌరవపాత్రుణ్ణి చేసి తన ప్రక్కన కూర్చొండబెట్టుకొనెను.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

लब्ध्वा सुरपुरमागत्य राज्यं वशीकृत्य यथापूर्वं प्राजापालने रतश्च। किन्तु निजामाय प्रतिफलरूपेण प्रतिसंवत्सरं पञ्चाशत् सहस्ररूप्यकाणि अवधिनियमं विना प्रदातुं वचनमदात्। निजामः एतत् धनं येन केन प्रकारेणापि प्रवर्धमानं कृत्वा प्रत्यर्पयितुम् अशक्यं ऋणभारं तस्योपरि चिक्षेप। अन्यायषड्यन्त्र महाचित्रविचित्रसन्धय एव सुरपुरसंस्थान क्रान्तिकारणमभूवन्। ब्रिटिषकम्पनिसर्वकारकूटराजनीतिवशीभूताभ्यां पेशव निजामाभ्यां सुरपुरसंस्थानावनतिरारब्धा। बहुविस्तृतराज्यमिदानीं कृष्णा भीमयोर्मध्ये स्थितमासीत्। बृहद्राज्यवैभवो ह्रस्वतां गतः।

అసహాయుడైన పిడ్డనాయకుడు చాలా క్లిష్టపరిస్థితులలో సహాయము కొరకు హైద్రాబాద్ సంస్థానమునకు వెళ్ళెను. అట్టి సమయములో చందూలాల్ మహామంత్రి పదవినధిరోహించెను. అతడు పరమలోభి, షడ్యంత్రరచనలో నిజామునకు విశ్వాసపాత్రుడు. నిజామునుండి ఏడువేల మంది సైనికులను పొంది సురపురమునకేతెంచి రాజ్యమును కైవసము చేసుకొని ప్రజాపాలనలో మునిగెను. కాని నిజామునకు ప్రతిఫలరూపంలో ప్రతి సంవత్సరము యాభైవేలరూపాయలను కాలనియమేమీ లేకుండగనే ఇచ్చుటకు మాట యిచ్చెను. నిజాము ఈ ధనమును ఏదోయొకవిధముగా పెంపొందించి తిరిగి యిచ్చివేయుటకు వీలులేని ఋణభారమును ఆతనిపై మోపెను.

అన్యాయ షడ్యంత్ర మహా చిత్ర విచిత్ర సంధులే సురపురసంస్థాన ఉద్యమానికి కారణమాయెను. బ్రిటిషు కంపెనీ ప్రభుత్వకూటరాజనీతి వశీభూతులైన పేశవనిజాములచే సురపురసంస్థానపు పతనము మొదలయినది. చాలా విస్తారమైన రాజ్యము కృష్ణాభీమానదుల నడుమనుండెడిది. గొప్పనైన రాజ్యవైభవము నశించినది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

यदा सशक्तास्तदा सुरपुरनायकान् हिंसाभाजनं कुर्वन्तो धनमपहृतवन्तश्चान्तःशत्रवः बहिःशत्रवश्चापि। लब्धानि भवन्त्यत्र सुरपुरक्रान्तिमूलकारणानि। ब्रिटिषनिजामावेव अधिकं मूलकारणम्। आङ्ग्लाः निजामं मध्यस्थं कृत्वा स्वार्थसाधनं प्राप्नुवन्तश्चासन्।
तैलर इति नामधेयस्य तदा सुरपुरमधिवसतः आङ्ग्लाधिकारिणो लेखनेभ्योऽवगम्यते सर्वम्।

पिड्डनायकानन्तरं देवेन्द्रवेङ्कटनायकस्य पौत्रः राज्यस्वाधीनकरणे महतीमनिवार्यां समस्यामेव प्राप्तवान्। यतस्तस्य पितुः द्वे भार्ये। ते भगिन्यौ। एकस्मिन्नेव दिने एकस्मिन्नेव मुहूर्ते विवाहिते ते। उद्वाहकाले राजा कनिष्ठां दक्षिणपार्श्वस्थां कृत्वोपविष्टः। तस्मात् कनिष्ठापि सैव पट्टमहिषी। नायकानामियं पद्धतिः। राजमहिष्याः प्रथमपुत्र एव राज्याधिकारी।

ఎప్పటివరకు స్థితిమంతులో అప్పటివరకు సురపురనాయకులను హింసించి అంతర్గతశత్రువులు, బహిర్గతశత్రువులు ధనమునపహరించిరి. సురపురక్రాంతిమూల కారణములు ఇక్కడ లభించును. బ్రిటిషు ప్రభుత్వము నిజాములే ఎక్కువగా మూలకారణములు. ఆంగ్లేయులు నిజామును మధ్యవర్తిగానుంచి స్వార్థమును పొందుచుండెడివారు.

సురపురమందు నివసించిన 'టేలర్' అను పేరు గల ఆంగ్లాధికారి లేఖల వలన ఈ విషయములు తేటతెల్లమగును.

పిడ్డనాయకుని పిదప దేవేంద్రనాయకుని మనుమడు రాజ్యమును సొంతం చేసుకొనుటకు చాలా అనివార్యసమస్యలను ఎదుర్కొనెను. ఏలయన అతని తండ్రికి ఇరువురు భార్యలు. వారు అక్కాచెల్లెళ్ళు. ఒకేరోజు ఒకే ముహూర్తమునందు పెండ్లాడినారు. పెండ్లినాడు రాజు చెల్లెలిని కుడివైపు కూర్చొండబెట్టుకున్నాడు. అందువల్ల చెల్లెలు కూడా పట్టపురాణియాయెను. నాయకులదీ రివాజు. పట్టమహిషి మొదటికొడుకే రాజ్యాధికారి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

नृपतेर्मरणानन्तरं कनिष्ठा राज्ञी ज्येष्ठपुत्रस्य कृष्णनायकस्य राज्यबाध्यतामघुष्यत्। ज्येष्ठायाः सुतोऽपि जोषं नासीत्। निजामराजसभायां राज्याधिकाराय उपायनं प्रदातुमुपस्थितः। चन्दूलालः महान् राजकीयव्यवहारनिपुणः। धनार्जनविषयेऽतीवलुब्धः। सुरपुरात् धनापहरणव्यवहृतौ बद्धदीक्षः प्रतीक्षमाणः सम्प्राप्तसुसमयं समञ्जसममन्यत।

स कृष्णनायकमप्याह्वयत्। एष कृष्णनायकस्ततोऽप्यधिकं प्रदातुमङ्ग्यकरोत्। राज्याधिकारप्राप्तये निरूपितानि पञ्चदशलक्षरूप्यकाणि तेनाङ्गीकृतानि सम्मतानि च। एतादृगन्यायधनस्वीकरणे आङ्ग्लसर्वकारेण प्रोत्साहितो निजामः। विचित्रन्यायः। कृष्णनायकस्य पार्श्वे तावद्धनं नासीत्। अतः सः किञ्चिद्धनं दत्वा परिशिष्टं केषुचित् संवत्सरेषु पूर्णतया दातुं निरधारयत्। एतद्राजकीयसन्धिपत्रं तदात्वे रसदन्ताङ्ग्लशासकेन हस्ताक्षराङ्कितमासीत्।

రాజు మరణానంతరము చిన్నరాణి పెద్ద కొడుకు కృష్ణనాయకుడికి రాజ్యపు బాధ్యతలను అప్పగించినది. పెద్దభార్య కొడుకు కూడా చూస్తూ ఊరుకోలేదు. నిజాము రాజసభయందు రాజ్యాధికారమునకై బహుమానాన్ని యీయటానికి హాజరయినాడు. చందూలాల్ చాలా రాజకీయ వ్యవహారనిపుణుడు. డబ్బు సంపాదించే విషయములో దురాశాపరుడు. సురపురము నుండి డబ్బునపహరించే వ్యవహారమందు దీక్షపూని ఎదురుచూస్తున్నవాడై దొరికిన అవకాశము బహుచక్కనైనదని తలంచెను. అతడు కృష్ణనాయకుని కూడా పిలిపించెను. కృష్ణనాయకుడు అతడికంటే ఎక్కువ డబ్బు యీయటానికి ఒప్పుకున్నాడు. రాజ్యాధికారమును పొందుటకు నిర్ధారించిన పదిహేను లక్షల రూపాయలను యీయటానికి అంగీకరించాడు. ఈ విధముగా అన్యాయపూర్వకంగా డబ్బు తీసుకోవటానికి ఆంగ్లప్రభుత్వము నిజామును ప్రోత్సాహించెడిది. విచిత్రమైన న్యాయము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

सुरपुरराजकीयव्यवहतौ एवमारब्धः आङ्ग्लप्रवेशः। तेषां षड्यन्त्रवशीभूय निजामः स्वार्थसाधनाय तत्संतृप्तये सुरपुरसांस्कृतिकराजनैतिकवैभवविनाशाय कारणं बभूव।

कृष्णनायकस्यान्तिमदिवसेषु संस्थानस्य सम्पूर्णाधिकारः तस्य ज्येष्ठपत्न्याः राज्ञ्याः स्वाधीने गतः। कृष्णनायको महापण्डितोऽपि अतिविलासी आसीत्। ऋणबाधाऽत्यधिका बभूव। आदायादपि व्ययोऽधिकः कृतः। केचिन्नीतिबहिरा (नीतिबाह्याः) अयोग्याः स्वार्थपराः प्राप्तावकाशाः राजकीयव्यवहारेषु हस्तक्षेपं कर्तुमारभन्त। राज्यस्य करादायः अत्यल्पो बभूव।

కృష్ణనాయకుని దగ్గర అంత డబ్బు లేకుండెను. కొంత డబ్బు యిచ్చి, మిగిలినది కొలది సంవత్సరములలో పూర్తిగా యిచ్చుటకు నిర్ధారించుకొనెను. ఈ రాజకీయసంధి పత్రము ఆనాటి 'రసదంత' అనెడి ఆంగ్లశాసకుడి సంతకంతో కూడియుండెను.

సురపురరాజకీయవ్యవహారమందు ఈ విధంగా ఆంగ్లేయులు తలదూర్చనారంభించారు. వారి షడ్యంత్రవశీభూతుడై నిజాము స్వార్థసాధనముకై వారిని సంతృప్తిపరచుటకై సురపుర సాంస్కృతికరాజ నైతిక వైభవ నాశనమునకు కారణమాయెను.

కృష్ణనాయకుని చివరి రోజులలో సంస్థానపు పూర్తి అధికారము అతడి పెద్ద భార్య అయిన రాణి హస్తగతమయినది. కృష్ణనాయకుడు మహాపండితుడయ్యు చాలా విలాసపురుషుడుగానుండెను. అప్పులబాధ మిక్కుటమాయెను. రాబడి కన్నా ఖర్చు ఎక్కువాయెను. కొందరు అవినీతిపరులు, అయోగ్యులు, స్వార్థపరులు అవకాశాన్ని దొరకబుచ్చు కొన్నవారు రాజకీయవ్యవహారములందు తలదూర్చ నారంభించిరి. రాజ్యము యొక్క కప్పము రూపంలోని రాబడి తగ్గిపోయినది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

प्रजाः कृषीवलाश्च तेषां च धनाढ्यानां दुष्प्रवर्तनकारणात् परप्रदेशान् गन्तुमारभिरे। निजामाय दीयमानावशिष्टधनसङ्ग्रहस्य कृते नायकानां धनाढ्यानां मध्ये विरसस्सञ्जातः। छिद्रान्वेषिणां शतॄणां महानवकाशः समुपकल्पितः। अन्तःकलहः प्रशासनम् अधमयितुमारभत। राज्ञ्याः दायादा बहवः हितैषिणश्चाल्पसंख्याकाः। छद्मवेषधारिणो निजामस्य हितैषिणो राज्ञीं सेवमाना आसन्।

– ग्रिसले सन्धानम् अशान्तिप्रारम्भः –

अस्मिन्नतिपरिक्लिष्टविरससमय एव ऋणपरिहाराय हैद्राबादसंस्थानतः फ्राङ्कग्रिलसले नामाङ्ग्लाधिकारी सुरपुरं प्रेषितः। एष संस्थानस्य हीनदशामद्राक्षीत्। निजामऋणपरिहाराय सुलभरीत्या कोऽप्युपायो न दृष्टस्तेन। अन्ते राजकीयजटिलकुटिलार्थिकोपायं चिन्तितवान्।

ప్రజలు, రైతులు ఆ ధనవంతుల చెడు వ్యవహారము వల్ల ఇతరప్రాంతములకు వలస పోవనారంభించారు. నిజామునకై యీయవలసిన మిగిలిన డబ్బును కూడబెట్టే విషయములో నాయకులకు ధనవంతులకు మధ్య పొరపొచ్చాలు వచ్చాయి. అవకాశవాదులైన శత్రువులకు తప్పులెన్నె గొప్ప అవకాశము. అంతఃకలహాలు రాజ్యపరిపాలనమును కుంటుపడేటట్లు చేయనారంభించాయి. రాణికి దాయాదులు పెక్కురు. శ్రేయోభిలాషులు అల్పులు. కపటవేష ధారులైన నిజాము శ్రేయోభిలాషులు రాణిని సేవించుచుండిరి.

గ్రిసలే సంధానము—అశాంతి ప్రారంభము

ఇట్టి అతిక్లిష్టప్రతికూలపరిస్థితులందే బాకీవసూలుకై హైద్రాబాదు సంస్థానమునుండి ఫ్రాంక్ గ్రిసలే అను ఆంగ్లాధికారి సురపురమునకు పంపబడెను. ఈతడు సురపురపు హీనదశను గాంచెను. నిజాము బాకీ వసూలుకై సులభమైన ఉపాయమేమీ అగుపించలేదు. తుదకు రాజకీయజటిల కుటిలార్థికోపాయమునాలోచించెను.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

1. एकलक्षरूप्यकवरमानग्रामाः निजामाय दत्ता भवन्तु।
2. तदेकलक्षरूप्यकवरमानं चत्वारिंशत्सहस्ररूप्यकोपायनतुल्यं भवेत्।
3. सुरपुरसंस्थानाधिपैः निजामप्रदेशे पञ्चाशत् पञ्चसहस्ररूप्यकाणि अद्यावधि स्वव्यये उपभुक्तानि निजामाय त्यक्तानि भवन्तु।

पुनश्च मन्त्रिणां विंशतिसहस्रपरिमितं व्यवस्थाधनं विंशतिसहस्रमितं राजभवने क्रियमाणं व्ययधनं स्थगिते भवताम्।

अन्योपायं न जानानः कृष्णनायकः सन्धिपत्रं स्वहस्ताक्षराङ्कितमकरोत्। देवदुर्गसुरपुरसंस्थानप्रदेशयोः केचिद्विभागाः त्यक्ताश्चाऽभूवन्।

गतेषुकेषुचिद्दिनेषु कृष्णनायकोऽकस्मात् एकचत्वारिंशत्वयाः पञ्चत्वं गतः। तदा तस्य पुत्रः वेङ्कटनायकः केवलमष्टवर्षवयस्कः।

1. ఒక లక్ష రూపాయల వరమాన గ్రామాలు నిజామునకీయవలయును.
2. ఆ ఒక లక్షరూపాయల వరమానము నలుబది వేల రూపాయల బహుమానముతో సమానముగానెంచబడవలయును.
3. సురపురసంస్థానాధీశులచే ఇప్పటివరకు నిజాము ప్రదేశమందు తమకై ఖర్చు చేసుకున్న యాభై అయిదు వేల రూపాయలు నిజాము కొరకే వదిలివేయవలయును.
4. మరియు మంత్రుల కుద్దేశించిన యిరవైవేలవరకు వ్యవస్థాధనమును, రాజభవనమందు ఖర్చుచేసే యిరవైవేలరూపాయల ధనము నిలిపివేయబడవలయును.

గత్యంతరం లేక కృష్ణనాయకుడు సంధిపత్రముపై సంతకముచేసెను. దేవదుర్గసురపురసంస్థానప్రదేశములలోని కొన్ని ప్రాంతాలు కూడా వదులుకోబడ్డాయి. కొద్ది రోజులకే కృష్ణనాయకుడు నలభై ఒక్క సంవత్సరముల వయస్సులోనే గతించెను.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

राजकीयतन्त्रेषु अतिबुद्धिमती अनुभवशालिनी राज्ञी ईश्वराम्बा। तस्यै ग्रिस्लेसन्धानं नारोचत। राजनीतिनिपुणा शक्तिमती च सा। पतिमरणानन्तरं संस्थानस्योत्तराधिकारं स्व्यकरोत्। अष्टवर्षवयसः पुत्रस्य वेङ्कटनायकस्य यावत् प्रबुद्धत्वं तावत् सा स्वयमेव राज्याधिकारं वोढुं निरधारयत् अघोषयच्चापि। रसदन्तं विदितसमाचारं चाप्यकरोत्। इतःपूर्वं कृतप्रयत्ने विफलमनोरथश्चासीत् कृष्णनायकस्य भ्राता पिङ्गनायकः। अयं समयः समञ्जस इति मन्यमानः सोऽपि राज्याधिकाराय लोलुपतां प्रदर्शयितुमारभत। तस्यानुयायिनः केवलमुदरम्भरिणः बहवश्चासन् राजभवने। ते ईश्वराम्बाविरुद्धे अपप्रचारमेवाकुर्वन्। सा शीलभ्रष्टा विलासिनीति परिवादाँश्च प्रयुञ्जाना मुक्तकण्ठम् एवं वृत्ता राज्यानर्हा इत्यपि

ఆనాటికి అతడి పుత్రుడు వేంకటనాయకుడు కేవలము ఎనిమిది సంవత్సరాల వయస్సువాడు. రాణి ఈశ్వరాంబ చాలా బుద్ధిమంతురాలు, అనుభవజ్ఞురాలు. ఆమెకు గ్రిసలే సంధానము రుచించలేదు. ఆమె రాజనీతి నిపుణురాలు, శక్తిమంతురాలును. భర్త మరణించిన పిమ్మట సంస్థానపు ఉత్తరాధికారమును స్వీకరించెను. ఎనిమిది సంవత్సరాల వయస్సున్న కొడుకు వేంకటనాయకుడు పెద్దవాడగు వరకు రాజ్యాధికారమును స్వయముగానే నిర్వహించుటకు నిర్ధారించుకొని ప్రకటించెను. రసదంతునికి కూడా సమాచారమును పంపెను. మునుపు చేసిన ప్రయత్నములలో విఫలమైన కృష్ణనాయకుని సోదరుడు పిడ్డనాయకుడు యిదియే తగిన సమయమని యెంచి రాజ్యాధికారమునకై ప్రాకులాడనారంభించెను. అతడి అనుచరులు కేవలము పొట్టపోసుకునే వాళ్ళు పెక్కురు రాజభవనమందుండిరి. వారు ఈశ్వరాంబకు విరుద్ధంగా దుష్ప్రచారమునే చేయుచుండిరి. ఆమె

In Public domain. Digitization Muthulakshmi Research Academy

वावदूका प्रलपितुमारभन्त। तथैव ते वादविवादं चक्रुः। ग्रिस्ले एतत्सर्वम् आङ्ग्लप्रभुत्वं विदितमकरोत्। .पिङ्डनायक एव अर्हो भवतीत्यपि स्वाभिप्रायमदात्। गवरनरजनरलः तस्याभिप्रायमेव पुपोष।

– न बिभेति सुशीला राज्ञी गौरवर्णेभ्यः –

एतेन राज्ञी अतीव रुष्टाऽभवत्। संस्थानस्य विरोधिनां प्रतीकारं कर्तुं निश्चिकाय। ग्रिस्लेसन्धानं सा न्यक्कृतवती। गवरनरजनरलस्याभिप्रायमपि अधरीकृतवती।

हैद्राबादसंस्थाने निवसन्तम् आङ्ग्लसर्वकाररसदन्त इति शासकं फ्रेसरनामानं पिङ्डनायकः सविनयं प्रार्थयत, राज्ञी ईश्वराम्बा मह्यमधिकारं न ददातीति “किं बहुना सः फ्रेसरं राज्ञ्याः विरोधिनमप्यकार्षीत्।” तदा विधेयता

శీలభ్రష్టురాలు, విలాసినీ అని అపవాదములను మోపి ముక్తకంఠముతో రాజ్యమునకు అనర్హురాలు అనియు వాగుడుకాయలు ప్రేలాపనలను చేయసాగిరి. అట్లే వాదోప వాదములను చేసిరి. గ్రిసలే యిదంతా బ్రిటిషుప్రభుత్వమునకు ఎరుక పరిచెను. పిడ్డనాయకుడే అర్హుడు కాగలడనియు తన అభిప్రాయమును తెలిపెను. గవర్నర్ జనరల్ అతడి అభిప్రాయమునే సమర్థించెను.

- సుశీలయైన రాణి తెల్లవారికి భయపడలేదు -

దీనితో రాణి చాలా కోపించినది. సంస్థానవిరోధుల పట్ల ప్రతీకారము తీర్చుకొనుటకు నిశ్చయించుకొనెను. గ్రిసలే సంధానమును తిరస్కరించెను. గవర్నర్ జనరల్ అభిప్రాయమును కూడా ఖాతరు చేయలేదు. హైద్రాబాదు సంస్థానములో నివసిస్తూన్న ఆంగ్లప్రభుత్వమునకు చెందిన 'రసదంత' అనెడి శాసకుణ్ణి, 'ఫ్రెసర్' అనే అధికారిని పిడ్డనాయకుడు సవినయముగా ప్రార్థించెను. 'రాణి ఈశ్వరాంబ నాకు అధికారము ఇచ్చుట లేదు. వేయేల! 'ఫ్రెసర్' అనువాణ్ణి రాణికి శత్రువుగా తయారుచేసెను. తన ఆజ్ఞను

In Public domain. Digitization Muthulakshmi Research Academy

परिपालनाय सः रसदन्तः तस्यै आज्ञापत्रमपि प्रेषितवान्। सा सम्मतिं ददतीवादृश्यत। अथापि पिङ्गनायकस्य विश्वासो नाभूत्। ग्रिस्ले अधिकारिणे पत्रं प्रेषितवान्। शासकस्याज्ञानुसारं ग्रिस्ले पुनः सुरपुरमागतः। सर्वं यथावकाशं सम्यक् परिशीलनं कृत्वा राज्ञी प्रजाप्रिया शक्तिमती चातः प्रशासकाज्ञां सफलीकर्तुं बलप्रदर्शनं प्रयोगश्च आवश्यकमिति रसदन्तं शासकं सविस्तरं विदितोदन्तजातमकरोत्।

बलप्रयोगाय शासकः रसदन्तः अनुमतिं न ददौ। तथैव युक्त्या राज्ञ्याः ईश्वराम्बायाः मनःपरिवर्तनं शेमुषीपरिवर्तनं च कर्तुम् अभिप्रैत्। स्वमनीषितं स्पष्टयकरोच्च। परेऽहनि ग्रिस्ले राजभवनसभां गतः। पुनश्च शासकस्य आज्ञां पालयितुं प्रस्तावमकरोत्। सा अथकिमिति प्रत्यब्रवीत् पूर्ववत्। तथापि ग्रिस्ले पौनःपुन्येन तमेवविषयमचर्चत्। सा परिहासं कृत्वा जहास।

పరిపాలించవలసినదిగా రసదంతుడు రాణికి ఆజ్ఞాపత్రమునంపెను. ఆమె ఒప్పుకున్నట్లే అగుపించెను. అయినను పిడ్డనాయకునికి నమ్మకము కలుగలేదు. గ్రిసలే అధికారికి పత్రమును పంపెను. శాసకుని ఆజ్ఞననుసరించి గ్రిసలే మళ్ళీ సురపురమునకేతెంచెను. సర్వమును చక్కగా పరిశీలించి రాణి ప్రజారంజకురాలని, శక్తిమంతురాలని, కావున ప్రశాసకుని ఆజ్ఞ సఫలీకృతమగుటకు బలప్రదర్శనము, బలప్రయోగము అవసరమగునని రసదంతశాసకునికి ఎరుకపరచెను.

రసదంతశాసకుడు బలప్రయోగమునకై అనుమతినీయలేదు. తెలివిగా రాణి ఈశ్వరాంబ మనస్సును మార్చాలని అభిప్రాయపడ్డాడు. తన ఆలోచనను వెలిబుచ్చినాడు కూడా. మరునాడు గ్రిసలే రాజభవనసభకు వెడలెను. తిరిగి శాసకుని ఆజ్ఞను పాలించుమని ప్రస్తావనను తెచ్చెను. మునుపటివోలె 'అటులనే'నని జవాబిచ్చెను. అయినను గ్రిసలే మాటిమాటికి అదే విషయమును చర్చించెను. ఆమె పరిహాసపూర్వకముగా నవ్వెను.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ग्रिस्ले अपमानित इवासीत् पुनश्च शासकं सर्वं विदितोदन्तं चकार। इदानीं सैन्यं प्रेषितं भवतीति विश्वस्त आसीत्। परं तथा नाभूत् प्रत्युत तस्याः मनोज्ञीकारं सम्पादयितुम् आज्ञप्तवान्। तेन शासकेनार्धाङ्गीकरहस्तक्षेपेण विह्वलमनाः स्वोद्योगात् विमुक्तिमयाचत।

सेनाबले सति पिङ्डनायकं राजानं कर्तुं कोऽप्यातङ्को न भविष्यतीति तस्याभिप्राय आसीत्।

तदा ईश्वराम्बायाः आज्ञायां द्विसहस्रसङ्ख्याका महायोधा आसन् सज्जाः। सा प्रजानायकान् सर्वान् आकारयित्वा संस्थानस्य स्वातन्त्र्याभिमानरक्षणाय स्वसहायाय च योद्धुं प्रतिज्ञाताः। एतदतिरिच्यापि धनं प्राप्य योद्धुं हैद्राबादतः रोहिला अरबाश्च लभ्या आसन्। परं तेषां नदीतारणाय सिद्धाः प्लवाः ग्रिसलेमहाशयेन रुद्धा अभवन्।

గ్రిసలే అవమానితుడైనట్లుగా భావించెను. మరల శాసకునికి అంతయు తెలిపెను. ఇప్పుడు సైన్యము పంపించబడునని నమ్మెను. కాని అట్లు జరుగలేదు. పైగా ఆమె మనస్సును ఒప్పించుటకు ప్రయత్నించవలసినదిగా ఆజ్ఞాపించెను. ఆ శాసకుని అర్ధాంగీకార హస్తాక్షేపాలతో విహ్వలుడై తన ఉద్యోగమునుండి విముక్తిని కోరెను. సైన్యముండగా పిడ్డనాయకుని రాజుని చేయుటకు ఆటంకమేమియూ ఏర్పడబోదని అతడు అభిప్రాయపడెను. ఆనాటికి ఈశ్వరాంబ అదుపాజ్ఞలలో రెండువేల మహాయోధులు సిద్ధముగానుండిరి. ఆమె ప్రజానాయకులందర్నీ పిలిపించి సంస్థానపు స్వాతంత్ర్యాభిమాన రక్షణకొరకై, తన సహాయము కొరకై పోరాడుటకు ప్రతిన చేయించెను. ఇంతియేగాక డబ్బు తీసుకుని పోరాడుటకు హైద్రాబాదు నుండి రోహిలులు, అరబ్బులను పోరాటానికి అద్దెకు తీసుకొనే వెసులుబాటు ఉన్నది. కాని వారిని నది దాటించడానికి సిద్ధం చేసిన పడవలను గ్రిసలే ఆపివేసాడు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

कृष्णाभीमानद्यौ सम्पूर्णजलपूरिते आस्ताम्। परप्रदेशेभ्यः अतिशीघ्रं सैन्यबलागमनमशक्यमासीत्।

ब्रिटिषसर्वकारः स्वेदृश्यां राजकीयक्लिष्टपरिस्थितौ रसदन्तो फ्रेसरमहाशयो मैदासतैलर इति नामानं महाराजकीयव्यवहृतिपटुमाह्वयत्। सुरपुरराजकीयपरिशीलनाय स नियुक्तोऽभवत्। द्विमासानन्तरं द्विसहस्रमितं सैन्यं प्रेषयितुं चाश्वासनमदात्। तदानीं पर्यन्तं युक्त्यैव राज्ञीं विदिताङ्ग्लाभिप्रायां कर्तुमादिदेश। ग्रिसले अधिकारिणो यत् कर्तुमशक्यमासीत् तत् पूरयितुम् आदिष्टः। अन्योपायं नादृश्यत। नियमनमङ्गीचकार तैलरः।

– मैदासतैलरः–

षोडशवर्षवयास्तैलरः इङ्ग्लाण्डदेशात् भारतमागत्य निजामस्य

కృష్ణాభీమానదులు నీటితో నిండుగానుండెను. ఇతరప్రదేశముల నుండి అతి తొందరలో సైన్యబలమును రప్పించుట అసంభవమాయెను.

బ్రిటిషుప్రభుత్వము ఇట్టి రాజకీయ క్లిష్ట పరిస్థితులందు రసదంతుడ్ని, ఫ్రెసర్ని, మైదాస టైలర్ అనెడి కడు రాజకీయవ్యవహారనిపుణుడిని ఆహ్వానించెను. సురపురరాచకార్యాల పరిశీలనకు అతడు నియమితుడయ్యెను. రెణ్ణెల్ల తరువాత రెండువేల మంది సైన్యాన్ని పంపుటకు భరోసానిచ్చెను. అప్పటివరకు యుక్తితోడనే రాణికి ఆంగ్లేయుల అభిప్రాయమును ఎరుకపరచవలసినదిగా ఆదేశించెను. గ్రిసలే అధికారులు చేయలేకపోయిన దానిని పూర్తి చేయవలసినదిగా ఆజ్ఞాపించెను. వేరే ఉపాయమేమీ కానరాలేదు. టేలర్ నియమమునంగీకరించెను.

- మైదాస్ టేలర్ -

పదునారేండ్లప్రాయపు టేలర్ ఇంగ్లాండు దేశము నుండి భారతదేశమున కరుదెంచి నిజామునకు గులామాయెను. సేవపట్ల అతడి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

कर्मकरोऽभूत्। सेवायां तस्य मनोभावं पुरस्कृत्य तं राजकीयव्यवहाराधिकारिणं चक्रुः। गतेषु संवत्सरेषु राजकीयव्यवहृतौ दक्षोऽभवत्। सुरपुरसंस्थानसुव्यवस्थायै नियुक्तोऽभवत्। बालराजो वेङ्कटनायकः पिङ्गनायकः राज्ञी च तत्परिवारश्च इतरनागरिकाश्च सुरनगरे तस्मै सुस्वागतमवादिषुः।

तान् सर्वान् स्वान्तः कलहान् दूरीकृत्य विस्मृत्य चैकीभूय संस्थानसुव्यवस्थायै निरता भवितुम् अवादीत्। भ्रष्टव्यवस्थानि संस्थानानि ब्रिटिषसर्वकारेण स्ववशीकृतानीत्यप्यजागरयत्।

बालराजः कोमलाङ्गो विनयसम्पन्नः प्रसन्नस्वभावोऽदृश्यत। गौरवर्णस्याधिकारिणः पुरतः सङ्कोचरहित आसीत्। अनेकप्रश्नानकरोत्। अन्ते स्वमातरं द्रष्टुमामन्त्रणमदात्।

మనోభావమును పురస్కరించుకొని రాజకీయవ్యవహారముల అధికారిగా నియుక్తిణ్ణి చేసిరి. గడిచిన సంవత్సరములలో రాజకీయవ్యవహారములలో దక్షుడాయెను. సురపురసంస్థానాన్ని చక్కదిద్దుటకు నియోగింపబడెను. బాలరాజు వేంకటనాయకుడు, పిడ్డనాయకుడు, రాణి, వారి పరివారము, తక్కిన నాగరికులు సురనగరమందు అతడికి స్వాగతము పలికిరి.

అంతఃకలహములను దూరముగానుంచి, మరచి ఒక్కటియై సంస్థానమును చక్కబరచుటకు పూనుకొనమని చెప్పెను. భ్రష్టుపట్టిన వ్యవస్థ కల సంస్థానములను బ్రిటిషుప్రభుత్వము వశపరచుకొన్నదనియు వారిని మేల్కొలిపెను.

బాలరాజు కోమలదేహము కలవాడు, వినయసంపన్నుడు, ప్రసన్నస్వభావము కలవాడుగా కానవచ్చెను. తెల్లదొరముందు మొహమాటపడలేదు. చాలా ప్రశ్నలు వేసెను. చివరకు తన తల్లిని చూచుటకు ఆహ్వానించెను.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

प्रथमं तावत् राज्यस्य सर्वान् प्रमुखनायकानधिकारिणश्च तैलरोऽभाषत। स सर्वानादृतानकरोत्। तृतीयेऽहनि राज्ञीं द्रष्टुं गतः। ग्रिसले महाशये गते राज्ञी सन्तुष्टाभूच्च। इदानीं राजकीयव्यवहृतिगौरवं प्रदर्शयन्तीवादृश्यत केवलम्। राजभवने बालराजो वेङ्कटनायकस्तस्मै स्वागतमुवाच।

–तैलरस्य षड्यन्त्ररचनम्–

नवघटिकापर्यन्तं राज्ञ्या ईश्वराम्बया भाषितं सर्वमश्रुणेत् तैलरः। अनन्तरं तिस्रः सूचनाः तस्याः पुरतस्तेन मण्डिताः।

प्रथमांशः – राज्ञी संस्थानस्य सर्वण्यायव्ययपत्राणि स्वस्य (तैलरस्य) वशीकृतानि करोतु।

द्वितीयतृतीयांशौ – संस्थानराजमुद्रां सशस्त्रजनाँश्च तत्स्वाधीने करोतु।

మొదటగా రాజ్యపు అందరు ప్రముఖనాయకులతో, అధికారులతో ముచ్చటించెను. అందరిని ఆదరించెను. మూడవనాడు రాణిని చూచుటకు వెళ్ళెను.

గ్రిసలే దొర వెళ్ళిపోవటంతో రాణి సంతసించినది. ఇప్పుడు కేవలము రాజకీయవ్యవహారములపట్ల గౌరవమును చూపించుచున్నట్లుగా కానవచ్చెను. రాజభవనమందు బాలరాజు వేంకటనాయకుడు అతడికి స్వాగతము పలికెను.

- టేలర్ షడ్యంత్రరచన -

తొమ్మిది గంటలపాటు రాణి ఈశ్వరాంబ పలుకులనన్నింటినీ టేలర్ ఆలకించెను. పిమ్మట ఆమె ఎదుట మూడు ప్రస్తావనలనుంచెను.

మొదటి ప్రస్తావన – రాణి సంస్థానపు ఆదాయఖర్చుల పత్రములన్నింటినీ తనకు అప్పగించవలయును.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ईश्वराम्बा आदौ सङ्कोचं प्रकटयन्ती तदनन्तरं राजमुद्रां विना सर्वं तदधीनं करोमीति सम्मतिं सूचितवती। तस्या ईदृशीं वाणीं प्रयोजनकरीं न बुद्ध्वा एकां युक्तिमकरोत्।

संस्थानमभितः अधिवसतः पिड्डनायकस्य पक्षपातिनो नायकान् प्रलोभनवशीभूतानन्याँश्च एकैकमेव प्रीणयन् भाययन् स्वनिवासमाह्वयत् अभाषत च।

सर्वकारेण राज्याधिकाराय सम्मतं च नियुक्तं पिड्डनायकं निजामसर्वकारम् आङ्ग्लसर्वकारं चाहत्य वर्तितव्यमेवेति। तैः लेखनपूर्वकाङ्गीकारमवाप।

రెండు మరియు మూడు ప్రస్తావనలు – సంస్థానరాజముద్రను, సశస్త్ర జనులను తనకు స్వాధీనపరచవలయును.

ఈశ్వరాంబ మొదట సంకోచాన్ని చూపి అటుపిమ్మట రాజముద్ర తక్క అంతటిని అతడి వశమొనర్చుటకు అంగీకరించెను.

ఆమె మాటలు ప్రయోజనకరములుగావని యెంచి ఒక యుక్తిని పన్నెను. సంస్థానమునకు ఇరువైపులా నివసిస్తూన్న పిడ్డనాయకుని పక్షపాతులైన నాయకులను, దురాశాపరులను, ఇతరులను ఒక్కొక్కరిని మెప్పిస్తూ భయపెడ్తూ తన నివాసమునకు రప్పించి మాటలాడెను.

ప్రభుత్వముచే రాజ్యాధికారము కొరకు నియోగింపబడిన పిడ్డనాయకునికి, నిజాము ప్రభుత్వానికి, ఆంగ్లప్రభుత్వమునకు లోబడి వ్యవహరించవలయును. రాతపూర్వకముగా వారి అంగీకారమును పొందెను.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

तदनुमतिलेखनपत्रं हैद्राबादरसदन्तं प्रेषितवान्। राजभवनचतुःशत सशस्त्रसैनिकान् पृथक् चकार। द्विदिनानन्तरं राज्ञ्याः सैनिकाः षट्शतसंख्याकाः तैलरमपश्यन्। अनन्तरं संस्थानस्य अश्वारोहिणः तत्रागच्छन्। सर्वेषां तेषां न दत्तमासीत् वेतनम्। तैलरः स्वभरवशे द्विमासवेतनं पिड्डनायकेन तेभ्य अदापयत्। परिणामकारीवाभूत् तस्य युक्तिः। तत्फलतस्ते सैनिकाः पिड्डनायकमुपगम्य तं प्रणेमुश्च।

अनन्तरम् आयव्ययपत्रसमालोचना प्रारब्धा। आर्थिकसर्वव्यवहारः राज्ञ्याः आप्तमित्रस्य चनबसप्पनाम्नोऽधिकारिणः वशे आसीत्। तस्य बन्धनं सुलभशक्यं नासीत्। तैलरः स्वरक्षणार्थमागतं द्विशतकम्पनिसैनिकबलं तद्धेतवे लग्नं कर्तुं नैच्छत्। केवलं युक्त्यैव बद्धः चनबसप्पः पिड्डनायकसहायेन।

వారి రాతపూర్వక హామీపత్రమును హైద్రాబాదు నగరమునందలి రసదంతునికి పంపించెను. రాజభవనపు నాలుగువందల సశస్త్ర సైనికులను వేరుచేసెను. రెణ్ణెల్ల తర్వాత ఆరువందల మంది రాణి సైనికులు టేలర్ ను దర్శించుకొనిరి. తదుపరి సంస్థానపు అశ్వారోహకులు అచటికి ఏతెంచిరి. వారందరికి జీతాలు యీయబడలేదు. టేలర్ తన దగ్గరున్న డబ్బుతో రెణ్ణెల్ల జీతాన్ని పిడ్డనాయకుని ద్వారా వారికి యిప్పించెను. అతని యుక్తి పారినది. ఫలితముగా సైనికులు పిడ్డనాయకుని సమీపించి అతడికి నమస్కరించిరి.

తరువాత ఖర్చురాబడి పత్రముల గూర్చిన ఆలోచన మొదలయ్యింది. ఆర్థికవ్యవహారాలన్నీ రాణికి ఆప్తమిత్రుడైన 'చనబసప్ప' అనే అధికారివశములోనుండెను. అతడిని బంధించటం అంత సులభము కాదు. టేలర్ తన రక్షణ కొరకు విచ్చేసిన రెండు వందల కంపెనీ సైనికుల బలమును ఆ అవసరానికి వాడటానికి ఇష్టపడలేదు. చనబసప్పను కేవలము యుక్తితో, పిడ్డనాయకుని సహాయముతో బంధించెను.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

–आङ्ग्लषड्यन्त्रमध्ये वर्धमानो राजकुमारः–

एतावन्तं कृत्वापि तैलरस्तृप्तिं नाविन्दत। "तां चेश्वराम्बां चन्नबसप्पं संस्थानात् बहिः यावन्न प्रेषयिष्यामि तावत् तूष्णीं न भविष्यामीति निश्चिकाय।" "इङ्गलाण्डस्थं स्वमित्रं तेनैवं पत्रं लिखितमासीत्। संस्थानेषु अस्माकमीदृशा अर्धाङ्गीकारहस्तक्षेपाः प्रवेशाश्च बहुषु समयेषु गण्डान्तराणां करणं भविष्यन्तीति।"

-ఆంగ్లషడ్యంత్రముల మధ్య పెరుగుచున్న రాజకుమారుడు -

ఇంత చేసి కూడా టేలర్ తృప్తినొందలేదు. ఈశ్వరాంబను చన్నబసప్పను ఎప్పటివరకు సంస్థానమునుండి బహిష్కరించనో అప్పటివరకు ఊరకనే ఉండనని నిశ్చయించుకొనెను. ఇంగ్లాండునందలి తన మిత్రుడికి ఈవిధముగా లేఖ రాసెను. సంస్థానములందు మన యిట్టి అర్ధాంగీకారపూర్వకముగా తలదూర్చటం, ప్రవేశించటం చాలాసార్లు గండాంతరములకు కారణములగును.

టేలర్ రాణిని గూర్చి చేసిన ఈ నిర్ణయము వృథా యని తేలిపోయినది. తరువాత ఆమె గురించి ఏర్పడిన సదభిప్రాయమును తుడిచి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

तैलरेण राज्ञ्याः उद्दिश्य कृत एवं प्रकारो निर्णयोऽनवसर विचार एव बभूव। पश्चात्तामधिकृत्य समञ्जसमभिप्रायं चिन्तयितुमपि तस्याशक्यमिव परिणमतिस्म। इदानीं राज्ञ्याः आयव्ययपत्रपरिशीलनं कृत्वा तूर्णमेव धनागारे स्थितं द्विलक्षाधिकं रूप्यकं धनं स्वाधीनं कर्तुं तां पप्रच्छ। राजतन्त्ररहस्यभेदनिपुणा राज्ञी तत्कालोचितमुत्तरमेवादात्। "बद्धः चनबसप्पः विमुक्तः क्रियताम्। संस्थानप्रशासने परहस्तक्षेपो माभूत्। राज्ये ममाधिकार एव भवतु। तदानीमेव एकलक्षरूप्यकं दास्यामीति" स्वाभिप्रायं प्राकटयत्।

तैलरस्तस्या अन्तस्तन्त्रं अज्ञासीत्। सा रहस्येव तस्य निवासं विध्वंसयितुं यतते स्म। तस्या मनसि दौर्बल्यं जनयितुं चन्नबस्सप्पं लिङ्गसुगूर आङ्ग्लनिःस्थानं प्रेषयितुं निरधारयत्। पञ्चविंशतिभटानां नेतृत्वे एकस्यां रात्रौ तथाकरोत्। तस्य विमुक्तये मार्गे कृता प्रयत्ना विफला बभूवुः।

వేయుటకు అసమర్థుడాయెను. రాణి ఆదాయఖర్చుల పత్రపరిశీలనము చేసి వెంటనే ధనాగారమందున్న రెండు లక్షల పైచిలుకు డబ్బును స్వాధీన పరచుమని అడిగెను. రాజ్యతంత్రరహస్య భేదనిపుణురాలైన రాణి సమయోచితముగా సమాధానమిచ్చెను. 'బంధింపబడిన చనబసప్పను విముక్తిణ్ణి చేయవలయును. సంస్థానప్రశాసనమందు బయటివారు తలదూర్చటమనేది ఉండరాదు. రాజ్యమందు నా పెత్తనమే ఉండవలయును. అప్పుడే లక్షరూపాయలను యిస్తాన'ని తన అభిప్రాయాన్ని ప్రకటించినది.

టేలర్ ఆమె అంతరంగాన్ని తెలుసుకోలేకపోయాడు. రహస్యముగా అతడి నివాసాన్ని నాశనము చేయుటకు రాణి ప్రయత్నిస్తుండేది. ఆమె మనస్సునందు దౌర్బల్యాన్ని పుట్టించడానికి చనబసప్పను లింగసుగూరు ఆంగ్లస్థావరమునకు పంపటానికి నిర్ధారించుకొన్నాడు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

केवलं धनार्जनायैव सुरपुरसैन्ये रोहिला अरबाश्चासन्। तैलरस्तान् विसर्जयित्वा नगरात् बहिष्कृतानकरोत्। एवं यदा राज्यतन्त्रप्रसारः कार्याचरणेऽवर्तत, तदानीमेव मद्रासनगरात् सिकन्दराबादं गच्छन्तं षड्विशंतिपदातिसैन्यं विदितमभूत्। तत्पदातिसैन्यस्य कश्चिद् भागः तैलरस्य सूचनानुसारं निकषा सुरपुरं कृष्णानद्यास्तटे निवासमकरोत्।

एतत्सर्वं विदित्वा प्रसङ्गावधानं पुरस्कृत्य राज्ञी एकलक्षरूप्यकं धनं तैलरस्य स्वाधीनमकरोत्। स तु निजामस्य परिशिष्टऋणपरिहाराय प्रेषितवान्। पुनश्चापरा योजना कृता तेन। बालराजं वेङ्कटनायकं सिंहासनारूढं विधातुं

ఇరువదిఅయిదు భటుల నేతృత్వంలో ఒకనాటి రాత్రి ఈ కార్యాన్ని నిర్వర్తించాడు. అతడ్ని విముక్తిణ్ణి చేయుటకు తీసుకువెళ్తున్న మార్గములో చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టాయి.

కేవలము డబ్బు సంపాదనకొరకే సురపురసైన్యమందు రోహిలులు, అరబ్బులు ఉండినారు. టేలర్ వారిని తొలగించి నగరము నుండి బహిష్కరించెను. ఇట్లు ఎప్పుడయితే రాజ్యతంత్రప్రసారము కార్యాచరణ మందు కొనిరాబడిందో అట్టి సమయమందే మద్రాసునగరమునుండి సికిందరాబాదుకు యిరువదియారు పదాతి సైన్యము వెళ్ళుచున్నదని తెలియవచ్చినది. ఆ పదాతిసైన్యపు కొంతభాగము టేలర్ సూచనానుసారము సురపురమునకు దగ్గరలో కృష్ణానదీ తీరంలో నివాసముండెను. ఇది తెలిసికొని ప్రసంగావధానమును పురస్కరించుకొని, రాణి ఒక లక్ష రూపాయల ధనమును స్వాధీనము పరచెను. అతడును ఆ డబ్బును నిజాము యొక్క మిగిలియున్న అప్పును తీర్చటానికి పంపించెను.

తిరిగి ఇంకొక ఎత్తుగడను పన్నెను. బాలరాజైన వేంకటనాయకుడ్ని సింహాసనముపై కూర్చోండబెట్టటానికి సన్నాహాలు మొదలయ్యాయి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

समारम्भा आरब्धाः। रसदन्तगवरनरजनरलाभ्यां शासकप्रशासकाभ्यां तथा कर्तुम् आज्ञा प्रदत्तासीत्।

पिड्डनायको नैच्छदेतत्। स सम्मतिं न ददौ। सत्यप्येवं महावैभवेन वेङ्कटनायकस्य पट्टाभिषेकमहोत्सवः वेदघोषमध्ये समुपकल्पितो विध्युक्तप्रकारेण।

स्वयं तैलरः एव बालराजं वेङ्कटनायकं हस्तेन गृहीत्वा सिंहासने निवेशयामास। समागतान् पौरान् सभां चोद्दिश्य अघुष्यत्।

"राजा वेङ्कटनायक एव सुरपुरसंस्थानस्य राजा। अयं निजामाङ्ग्लसर्वकारयोः मित्रम्। अस्य मित्राण्येवास्माकं मित्राणि। अस्य शत्रव एवास्माकं शत्रवः। यावद्युक्तवयस्कः तावदयं राजा आङ्ग्लप्रभुत्वरक्षणे हितासक्तौ च समुल्लसति। अनन्तरं राज्यं तस्याधीनं भविष्यति।"

రసదంత గవర్నర్ జనరల్ లకు ఆ విధముగా ఆచరించుటకు ఆజ్ఞ ఈయబడినది.

పిడ్డనాయకునికిది రుచించలేదు. అతడు అంగీకారము తెలుపలేదు. ఈవిధంగానున్ననూ చాలా వైభవముగా వేదఘోష నడుమ విధిప్రకారము వేంకటనాయకుని పట్టాభిషేకమహోత్సవము నిర్వర్తించబడినది.

టేలరే స్వయముగా బాలరాజు వేంకటనాయకుని చేయి పట్టుకొని సింహాసనమందు కూర్చుండబెట్టెను. విచ్చేసిన పౌరులను, సభనుద్దేశించి యిట్లు పలికెను-

'రాజు వేంకటనాయకుడే సురపురసంస్థానమునకు పాలకుడు. ఈతడు నిజాము, ఆంగ్లప్రభుత్వములకు మిత్రుడు. ఈతడి మిత్రులే మనకు మిత్రులు. ఈతడి శత్రువులే మనకు శత్రువులు. యుక్తవయస్సు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

तैलरः पिड्डनायकायैव प्रातिनिध्यमदात्। स्वयं च राज्यभारं वहन् राजकीयव्यवहारान् निर्वोढुमारभत। दशवर्षवयस्कस्य वेङ्कटनायकस्य विद्याभ्यासविनयाधानव्यवस्थामकार्षीत्। अनुभवशालिनो विद्वांसः तं विनेतुं नियुक्ताः। चारित्रिकशासनिक-सम्बन्धिनो विषयान् स्वयम् उपविष्टं तमशिक्षयच्च। एवमष्टवर्षपर्यन्तं राजा तैलरस्य नेतृत्वे प्रवर्धमान आसीत्। स तस्यातीव प्रेमास्पदं पुत्र इव बभूव। तैलरोऽपि तमपारकरुणाभाजनम् अकरोत्। वेङ्कटनायको बालराजः तम् "अप्पाजी"ति ह्वयति स्म।

-ऋणमन्तरहितम्-

तैलरस्य समस्याः न परिसमाप्ताः। संस्थानादायबहुभागः निजामस्यान्तरहितऋणस्यापनयनाय गलतिस्म। आङ्ग्ला यदि नागच्छेयुः तर्हि

వచ్చేవరకు ఆంగ్లప్రభుత్వము రక్షణయందు, హితాసక్తులందు పెరుగుచుండును. అటుపిమ్మట రాజ్యము అతడి అధీనమగును.'

టేలర్ పిడ్డనాయకునికే ప్రాతినిధ్యమునిచ్చెను. రాజ్యభారమును స్వయముగా మోస్తూ రాజ్యవ్యవహారములను చక్కబెట్టుటనారంభించెను. పది సంవత్సరముల వయస్సు గల వేంకటనాయకుడు విద్యాభ్యాసవినయములను నేర్చుకొను వ్యవస్థను కల్పించెను. అనుభవశాలురైన విద్వాంసులు అతడ్ని వినయవంతుడ్ని చేయుటకు నియోగింపబడిరి. చారిత్రకశాసనిక సంబంధవిషయాలను తానే స్వయముగా బోధించెను. ఇవ్విధంగా ఎనిమిది సంవత్సరములపాటు టేలర్ నేతృత్వములో రాజు పెరుగుచుండెను. అతడు టేలరుకు ప్రేమాస్పదుడైన పుత్రుని వలెనుండెను. టేలర్ కూడా అతణ్ణి అపారమైన కరుణాపాత్రుణ్ణి గావించెను. బాలరాజు వేంకటనాయకుడు అతడిని 'అప్పాజీ' అని పిలుచుచుండెను.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

निजामस्य ऋणपरिहारो न भवेद्धि। आङ्ग्लानां प्रवेश एव सुरपुरनिवासिनाम् असमाधानकारणम्। संस्थानसुव्यवस्थायै नासीद्धनम्। एकत्र राजभवने राजपरिवारः ऋणाभिवृद्धिमेव तनोति स्म। अन्यत्र धनिकानां वज्रमुष्टिभ्यः यथा तथा वापि विमुक्ताः कृषीवलाः पलायनमेव चक्रुः। क्षेत्राणां करग्रहणसुव्यवस्था नासीत्। तैलरः राज्यमभितः सञ्चरन् क्रमेण सर्वप्रकारैः सुव्यवस्थामकार्षीत्। कृषीवलाः क्षेत्रेषु निर्भयाः केदारकर्मसु पुनश्च निरताः। सर्वकारः दृढ इति प्रजा विश्वसितुमारभिरे। निजामस्य ऋणस्य कोऽपि आधारो नासीत्। अन्तरहितं ऋणमेवासीत्। तैलरः संस्थानस्य पुरातनराजकीयव्यवहृतिपत्राणां सम्यक् निष्पक्षपातं परिशीलनमकरोत्।

- అంతే లేని ఋణము -

టేలర్ సమస్యలు తీరలేదు. సంస్థానపు ఆదాయంలో సింహభాగము నిజాము అంతేలేని ఋణమును తీర్చటానికే ఖర్చయిపోయేది. ఆంగ్లేయులు రాకుండినట్లయితే నిజాము ఋణము తీరేది కాదు. ఆంగ్లేయుల ప్రవేశమే సురపురనివాసులకు సహింపరానిదయ్యెను. సంస్థానమును చక్కదిద్దుటకు డబ్బే లేకుండెను. ఒకవంక రాజభవనమందు రాజపరివారము ఋణమును పెంచుచునే యుండిరి. మరోవంక ధనికుల వజ్రపు పిడికిళ్ళనుండి ఏదో ఒకలా విడిపించుకున్న రైతులు పారిపోవుచుండిరి. వ్యవసాయభూముల పన్ను వసూలుకై మంచి ఏర్పాటే లేకుండెను. టేలర్ రాజ్యమునకిరువైపులా తిరుగాడుతూ క్రమముగా అన్ని రకాలైన వ్యవస్థలను ఏర్పాటు చేసెను. రైతులు పొలములందు నిర్భయముగా తిరిగి పొలం పనులు చేయనారంభించారు. ప్రభుత్వము స్థిరమైనదని ప్రజలు నమ్మజొచ్చిరి. నిజాము ఋణమునకాధారమేమియు లేదు. ఋణమునకంతమే లేకుండెను. టేలర్ సంస్థానపు పాత రాజకీయవ్యవహారపత్రములను చక్కగా నిష్పక్షపాతముగా పరిశీలించెను.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

निजामस्सुरपुरं विनष्टमिव कुर्वन्नस्तीति स मेधावी मेने। अथापि सुरपुरात् देयं धनं पञ्चलक्षरूप्यकमिति दर्शयति स्म निजामसर्वकारः। तैलरः स्वागमनानन्तरं 1,66,000 रूप्यकाणि प्रेषितवानासीत्। इदानीं पूर्णपरिशीलनानन्तरं सुरपुरं निजामाय देयं धनं नास्त्यैव प्रत्युत स्वयं निजामः सुरपुरात् एकादशलक्षरूप्यकमधिकं धनं गृह्णानः इति च तद्धनं सः प्रतिनिवर्तयितुं योग्यमिति गवरनरजनरलाय प्रार्थनापत्रद्वारा निवेदयामास। आङ्ग्लसर्वकारः निजाममाज्ञापयामास एकादशलक्षरूप्यकं धनं प्रतिनिवर्त्यतां सुरपुरराज्ञे इति। एषाज्ञानलः निजामं जीवन्तं दग्धुमारभत।

నిజాము సురపురమును నాశనము చేయుచున్నాడని ఆ మేధావి భావించెను. అయినప్పటికీ సురపురమునుండి రావలసిన డబ్బు అయిదు లక్షల రూపాయలని నిజాము ప్రభుత్వము చూపిస్తూండేది. టేలర్ తను వచ్చిన తర్వాత ఒక లక్ష అరవై ఆరు వేల రూపాయలను పంపించియుండెను. ఇప్పుడు పూర్తిగా పరిశీలించిన పిమ్మట సురపురము నిజామునకీయవలదినదేమియూ లేదని, పైగా స్వయంగా నిజామే సురపురమునుండి పదకొండు లక్షల రూపాయలను ఎక్కువగా తీసుకొన్నాడనియు, ఆ డబ్బును అతడు తిరిగిఅప్పగించవలయునని గవర్నర్ జనరల్ ని ప్రార్థనా పత్రము ద్వారా వేడుకొనెను. ఆంగ్లప్రభుత్వము పదకొండు లక్షల రూపాయలను సురపురమునకు అప్పగించవలయునని గవర్నర్ జనరల్ ని ప్రార్థనా పత్రము ద్వారా వేడుకొనెను. ఆంగ్లప్రభుత్వము పదకొండు లక్షల రూపాయలను సురపురమునకు తిరిగి ఇచ్చివేయవలసినదిగా నిజామును ఆజ్ఞాపించినది. ఆ ఆజ్ఞాగ్ని నిజామును జీవించియుండగానే దహించుటయారంభించెను.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

–राज्यसुधारणा–

तैलरः नगरे राज्यार्हसुव्यवस्थाः अकार्षीत्। कृतः सुव्यवस्थितो राजमार्गः। करग्रहणसुविधानं विधाय राजादायसमीचीनव्ययप्रबन्धोऽक्रियत। सुरपुरात् कृष्णानदीपर्यन्तं विस्तीर्णो मार्गः कारितः। नवं बृहदतिसुन्दरं "बकिङ्हं" राजभवनसदृशं निर्मितं राजभवनम्। स्वनिवासाय गिरौ "तैलरभवनं" विरचितम्। बालराजाय इङ्ग्लाण्डतः एकाश्वरथः आनीतः राज्ये हिंसाचारचौर्यपीडादयः स्थगिताः। पञ्चचत्वारिंशदुत्तराष्टशतैकसहस्राब्दे बालराजस्य चैलोत्सवः सर्वकारसम्मत्या महासमारम्भे समुपकल्पितः।

–बालराजो रक्षितः–

पिड्डनायको रहसि कुटिलतन्त्रं रचयित्वा संस्थानमेव परहस्तगतं यथा

- రాజ్యపునరుద్ధరణము -

టేలర్ నగరమందు రాజ్యమునకు తగిన వ్యవస్థను పొందుపరచెను. రాజమార్గము చక్కబరచబడెను. పన్ను వసూలు ఏర్పాట్లు రాబడి ఖర్చుల వ్యవస్థను చక్కదిద్దెను. సురపురము నుండి కృష్ణానది వరకు వెడల్పైన దారిని నిర్మించెను. బకింగ్ హామ్ రాజభవనమును తలపించే కొత్తనైన, పెద్దదైన, చాలా అందమైన రాజభవనమును నిర్మించెను. తను నివసించుటకై కొండపై టేలర్ భవనమును కట్టించెను. బాలరాజు కొరకు ఇంగ్లాండు నుండి ఒంటి గుర్రపు రథమును తెప్పించెను. రాజ్యములో హింసాచారములు, దొంగతనములు వంటి పీడలు నిలిచిపోయినవి. క్రీ.శ. 1845 వ సంవత్సరము ప్రభుత్వ అనుమతితో చాలా వైభవముగా బాలరాజు చైలోత్సవము జరుపబడినది.

- బాలరాజు రక్షింపబడినాడు -

పిడ్డనాయకుడు రహస్యంగా కుటిలతంత్రమును రచించి సంస్థానమే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

भवेत् तथा कर्तुं यतते स्म। तैलरेण विषयो ज्ञातः सकाले। तस्य कुटिलप्रयत्नो निष्फलीकृतः। एतन्मध्ये बालराजं निहन्तुं नवरात्रोत्सवेषु गूढतम-भयङ्करकुटिलकुत्सितशात्रवं षड्यन्त्रं विदितमासीत्। चाणाक्षः महाचतुरः तत्सर्वं कुटिलोपायं शात्रवं नाशयित्वा पिङ्गनायकमाहूय सूक्तिभिः अजागरयत्। अतः राजा सुरक्षितः।

–तैलरः सर्वाधिकारी–

दिने दिने पिङ्गनायकस्य दुर्वर्तनमधिकाधिकमभवत्। तस्यानुयायिभिः कृता प्रजापीडा अतीवासह्याभवत्। यदाकदा वा रोगोल्बणेन मतिहीन इव भवतिस्म पिङ्गनायकः। इदानीं तैलरेण स प्रच्युताधिकारोऽभवत्।

आङ्ग्लसर्वकारः तैलरमेव सम्पूर्णाधिकारिणं कृतवान्। अस्मिन्नेवावसरे पार्श्ववायुपीडितो मृतो पिङ्गनायकः।

పరహస్తగతమయేటట్లుగా ప్రయత్నించుచుండెను. తగిన సమయములోనే టేలర్ విషయాన్ని తెలుసుకున్నాడు. అతడి కుటిలయత్నాన్ని విఫలముగావించెను. ఈ మధ్యలో బాలరాజును చంపుటకు నవరాత్రి ఉత్సవములందు పన్నిన రహస్యమైన, భయంకరమైన కుటిల కుత్సిత శత్రు సంబంధమైన షడ్యంత్రము తెలియవచ్చినది. చాలా చతురుడైన టేలర్ శత్రువుల కుటిలోపాయమును నాశనము చేసి పిడ్డనాయకుని పిలిచి మంచిమాటలతో మందలించెను. అట్లు రాజు రక్షింపబడెను.

టేలర్ సర్వాధికారి -

రోజురోజుకు పిడ్డనాయకుని ఆగడాలు మితిమీరుచుండెను. అతడి అనుచరులు చేస్తున్న ప్రజాపీడనము సహించరానిదయ్యెను. అప్పుడప్పుడు రోగము హెచ్చి మతి కోల్పోయిన వాడిలా ఉండేవాడు పిడ్డనాయకుడు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

व्यतीतेषु मृताशौचदिवसेषु तैलरः तूर्णमेव राजसभां विरचय्य सर्वकारस्याज्ञां विदितामकरोत्। राज्ञ्याः अनुयायिनः परिवारांश्च राजमातुरधिकारः प्रशासने भवितव्य इति विवदमाना आसन्। परं स्वनामाङ्किता मद्रैवाधिकृतराजमुद्रेति अधिकारवाण्या स्पष्टयकरोत् तैलरः। तथैव राजमात्रे न्यवेदयच्च। ममाक्षेपणं नास्तीति सोत्तरं दत्तवती। सर्वाधिकारी तैलरः बालराजं वेङ्कटनायकं कोशागारकवाटोद्घाटनादिकुञ्चिकोपयोगं दर्शितवान्। शनैः शनैः राजकीयव्यवहारान् तमवगमय्य योग्यप्रशासकं कर्तुमारभत।

–सीमा बहिर्निष्कासिता–

तैलरस्य प्रथमपत्नी मृता। तस्याः मृतिचिह्नं क्रैस्तवस्मशाने दृश्यते सुरपुरे। प्रायस्तदनन्तरमेव सः हैद्राबादसंस्थानं गतवानासीत्। राजमाता सुसमयं

ప్రస్తుతము టేలర్ అతడిని అధికారమునుండి తొలగించినాడు. ఆంగ్లప్రభుత్వము టేలరునే పూర్తిస్థాయి అధికారినిగా నియమించెను. అదే సమయంలో పార్శ్వవాయుపీడితుడై పిడ్డనాయకుడు మరణించెను.

మైలరోజులు గడిచిన పిమ్మట రాజసభను ఏర్పాటు చేసి ప్రభుత్వాజ్ఞను ఎరుకపరిచెను. రాణి అనుచరులు, పరివారజనులు ప్రశాసనములో రాజమాతకు అధికారముండవలయునని వాదులాడుచుండిరి. కాని తన పేరు చెక్కిన ముద్రయే అధికారిక రాజముద్రయని అధికారస్వరముతో స్పష్టపరచెను. అటులనే రాజమాతకెరుకపరచెను. నాకు అభ్యంతరము లేదని ఆమె బదులిచ్చినది. సర్వాధికారి టేలర్ బాలరాజు వేంకటనాయకునికి కోశాగారకవాటము తెరవటము, తాళం చెవి ఉపయోగించటం వంటివి చూపించెను. మెల్లమెల్లగా రాజకీయవ్యవహారములను అతడికి విడమర్చిచెబుతూ యోగ్యుడైన ప్రశాసకునిగా తీర్చిదిద్దుట మొదలిడెను.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

प्राप्तवती। कासिम इति अधिकारी निजामसर्वकारेणात्र प्रेषित आसीत्। स तस्या राजकीयचेष्टासु प्रचोदकोऽभवत्। रहसि तन्त्रमरचयत्सा। हैद्राबादतः द्वादशशतसङ्ख्याकान् अरबान् आहूय संस्थानं वशीकर्तुं प्रायतत। काशिमस्य आप्तमित्रेण राजमातुः गुप्तपत्रं हैद्राबादसंस्थाने अरबाणाम् अधिकारिणे प्रेषितम्। स छद्मवेषधारी तत्पत्रं रसदन्तं प्रायच्छत्। रसदन्तः शासकः तैलरं विदितकुटिलतन्त्रमकरोत्। तूर्णमेव तैलरः सुरपुरसंस्थानमागत्य सर्वं समीकृतवान्। तस्मिन् संवत्सरे सुरपुरं मारिकामहारोगग्रस्तमासीत्। बालराजः मारिकापीडितः। परं भगवत्कृपया समीचीनचिकित्सोपचारैरुल्लाघोऽभवत्।

- సరిహద్దు ఆవలకు బహిష్కరణ -

టేలర్ మొదటి భార్య మరణించెను. ఆమె మృతి చిహ్నము సురపురములో క్రైస్తవులస్మశానమందు అగుపించును. బహుశా అటుపిమ్మటనే అతడు హైద్రాబాద్ సంస్థానమునకు వెళ్ళెను. రాజమాతకు తగిన సమయము లభించింది. 'కాసిమ్' అనే అధికారి నిజాము ప్రభుత్వము చేత ఇటకు పంపబడినాడు. అతడు రాణి రాజకీయవ్యవహారములందు ప్రచోదకుడాయెను. రహస్యముగా రాణి మంతనాలను చేసెను. హైద్రాబాదు నుండి పన్నెండువందల మంది అరబ్బులను పిలిపించి సంస్థానమును వశపరచుకొనుటకు ప్రయత్నించెను. కాసిమ్ యొక్క ఆప్తమిత్రునిచే రాజమాత రహస్యపత్రము హైద్రాబాద్ సంస్థానమందు అరబ్బుల అధికారికి పంపబడెను. ఆ మోసకారి రసదంతునికి ఆ పత్రాన్ని అందజేశాడు. రసదంత శాసకుడు టేలరుకు కుటిలతంత్రమును ఎరుకపరిచెను. వెంటనే టేలర్ సురపురమునకేతెంచి అంతా చక్కబెట్టెను. ఆ యేడు సురపురము మారికా రోగము బారిన పడెను. బాలరాజు కూడా రోగపీడుతుడాయెను. కాని భగవంతుని కృప వలన మంచి చికిత్స వల్ల కోలుకొన్నాడు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

जना सन्तुष्टा बभूवुः। तैलरः प्रामोदिष्ट।

अपरस्मिन् संवत्सर एव बालराजस्य नववर्षा भगिनीं मद्राससमीपे सौन्दीराजकुमाराय विंशतिवर्षीयाय स्वयं तैलरः दत्वा विवाहितामकरोत्। द्वितीये वर्षे पुनः राजकुमारः रोगग्रस्तः। तदा विश्रान्त्यर्थं तैलरः तं स्वभवन एव निवेशयामास।

संस्थानस्य आदायव्ययपत्राणां परिशीलनानन्तरं 1,21,402 रूप्यकादायस्थितं धनं सञ्जातम्। अथापि सुरपुरे जनास्तैलरस्याधिवासं नैच्छन्। तैलरः हेद्राबादनगरं गत आसीत्। तस्य पुनरागमने अतीव विलम्बो जातः।

विलम्बमेव आधारं कृत्वा जना मन्तुमारभिरे "सर्वकारेण तैलरः प्रच्युताधिकारः अत एव वयं स्वतन्त्रा इतः परमिति।"

ప్రజలు సంతసిల్లిరి. టేలర్ ఆనందించెను.

మరుసటి యేడు బాలరాజు తొమ్మిదేండ్ల చెల్లిల్ని మద్రాసు దగ్గరలోని ఇరవై ఏండ్ల సౌందీ రాజకుమారునికి టేలరే స్వయముగా ఒసగి వివాహము జరిపించెను. మరుసటి సంవత్సరము తిరిగి రాజకుమారుడు రోగము పాలయ్యెను. అప్పుడు విశ్రాంతి కొరకు టేలర్ అతడిని తన భవనమందే ఉంచెను.

సంస్థానపు రాబడిఖర్చుల పత్రముల పరిశీలనానంతరము ఒక లక్ష ఇరవై ఒక్క వేల నాలుగు వందల రెండు రూపాయల మిగులు కనిపించెను. అయినప్పటికీ సురపురములో టేలర్ నివాసము జనామోదము కాలేదు. టేలర్ హైద్రాబాదుకు పయనమయ్యెను. అతడు తిరిగి రావటంలో చాలా జాప్యం జరిగింది. ఆ జాప్యమునాధారంగా చేసుకుని జనులు ప్రభుత్వముచే టేలర్ అధికారము నుండి తొలగింపబడ్డాడని, కాన మనమిక స్వతంత్రులమని తలచుచుండిరి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

–एवं किंवदन्ती प्रसृता –

राजमाता पुत्रं वेङ्कटनायकमवादीत् "कदापि तैलरं विदितसुरपुरोदन्तजातं मा कुरु" इति। मात्रा एवं निर्बन्धितोऽपि स रहसि शीघ्रमेव यदि नागमिष्यसि तर्हि आन्दोलनं भवेदेवेह मम प्राणापायश्च सम्भवेदिति पत्रं प्रेषयामास। इह राजमाता पुरप्रमुखानाकारयित्वा "तैलरस्य कामप्याज्ञां नाद्रियामहे" इति तेषां वाग्दानमलभत। सैव कोशाधिकारिणमाज्ञापयित्वा पर्याप्तं धनं प्राप्तुमारभत। त्रिमासपर्यन्तं तैलर अस्वस्थ आसीत्। पूर्णारोग्यं सम्प्राप्य सुरपुरमागतः। कम्पनीसैन्यं तस्य रक्षार्थमासीत्। बालराजो वेङ्कटनायकः अनेकमैलदूरं गत्वा "अप्पा" इति तैलरमालिङ्ग्य तस्मै सुस्वागतमवादीत्(स्वागतम्)। सुरपुरं प्रविष्टे तस्मिन् तैलरे सर्वत्र सशस्त्रसैनिकाः समदृश्यन्त। तज्ज्ञात्वा कथमपि स्वनिवासं गत्वा विश्वासिकजनान् राजभवनं सम्प्रेष्य तैः राजमातरं भवन एव बद्धां

- పుకార్లిట్లు షికార్లు చేసినవి -

రాజమాత పుత్రుడైన వేంకటనాయకునితోనిట్లు పలికెను 'ఎప్పుడూ టేలరుకి సురపురంలో జరిగినదానిని గురించి తెలుపకుము.' తల్లీవిధముగా నిర్బంధించినప్పటికీ అతడు రహస్యముగా 'తొందరగా రానట్లయితే యిచ్చట గొడవలు పెచ్చరిల్లును నాకు ప్రాణాపాయము కలుగును' అని పత్రమునంపెను. ఇటు రాజమాత పురప్రముఖులను పిలిచి 'టేలర్ యొక్క ఆజ్ఞనేదియు ఖాతరు చేయమని' వారిచే ప్రతిజ్ఞ చేయించెను. ఆమెయే కోశాధికారిని ఆజ్ఞాపించి కావలసిన డబ్బును పొందనారంభించెను.

మూణ్ణెళ్ళపాటు టేలర్ అస్వస్థుడుగానుండెను. పూర్తిగా కోలుకున్న తరువాత సురపురమునకు వచ్చెను. అతడి రక్షణకై కంపెనీ బలగముండెను. బాలరాజు వేంకటనాయకుడు చాలా మైళ్ళ దూరం ఎదురువెళ్ళి 'అప్పా' అని టేలరును ఆలింగనము చేసుకొని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

कारयामास। रसदन्तशासकेन विलिखितस्याज्ञापत्रस्यानुवादं तस्यै प्रेषितवान्।

इदानीमेतत्सर्वं ज्ञातुं वेङ्कटनायकः अर्हश्च बुद्धिमानासीत्। राजभवन एव तस्य गौरवं नासीत्। तस्य सेवकोऽपमानित आसीत्।

राजभवने पञ्चशतसङ्ख्याकाः सशस्त्राः रक्षका आसन्। राजमातुरादेशानुसारं सर्वतः जनाः सुरपुरमागन्तुमारभिरे। दुर्गे राजानुवर्तिसैन्यमासीत्। आज्ञप्तं तत् शीघ्रमागन्तुम्। महारक्तपातसम्भवोऽदृश्यत। परिस्थितिः भयानका आसीत्। तैलरस्य वशे केवलं द्विशतसङ्ख्याकं सशस्त्रसैन्यमासीत्। गुलबर्गालिङ्गसुगूरप्रदेशयोः अष्टशताधिकाः सैनिकाः आगच्छन्ति स्म सुरपुरम्। सुरपुरात् बहिः राजमातुः निष्कासोऽनिवार्य इति

అతడికి స్వాగతము పలికెను. సురపురప్రవేశముతోడనే అంతటా సశస్త్రసైనికులు కనిపించిరి. అది తెలుసుకొని ఎట్లో తన నివాసమును చేరి విశ్వాసపాత్రులైన జనులను రాజభవనమునకంపి వారిచే రాజమాతను భవనమందే బంధించెను. రసదంతశాసకునిచే రాయబడ్డ ఆజ్ఞాపత్రాన్ని తర్జుమాగావించి ఆమెకంపెను.

ఇదంతయూ. తెలిసికొనుటకు, అర్థముచేసుకొనుటకు వేంకటనాయకుడు అర్హుడు, బుద్ధిమంతుడు అయివున్నాడు.

రాజభవనమందే అతడికి గౌరవము లేదు. అతడి సేవకుడు అవమానింపబడెను. రాజభవనమందు ఐదువందలమంది సశస్త్రరక్షకులుండిరి. రాజమాత ఆదేశానుసారము అన్ని వైపుల నుండి జనులు సురపురమునకు రాసాగిరి. దుర్గమందు రాజునకనుకూలమైన బలగముండెను. తొందరగా ఇటకు రావలసినదిగా ఆజ్ఞాపించబడెను. చాలా రక్తపాతము సంభవించునని అనిపించెను. పరిస్థితి భయానకముగానుండెను. టేలర్ అధీనమందు కేవలము రెండువందలమంది సశస్త్రబలగమున్నది. గుల్బర్గా, లింగసుగూర్

In Public domain. Digitization Muthulakshmi Research Academy

आदावेव तैलरः आङ्ग्लसर्वकारं प्रार्थितवान्। तस्या निवासः सुरपुरेऽनर्थान्दोलनक्रान्तिकारणं भवेदिति च प्रख्यापनमपि प्रेषितवानिदानीम्।

रसदन्तशासकः जनरलफ्रेसरः स्वयं सुरपुरमागमिष्यामीति तैलरं विदितमकरोत्।

–सुरपुरे फ्रेसरः–

इदानीं राजमाता स्वपरिस्थितिं ज्ञातवती। अन्योपायो नास्तीत्यमन्यत। क्रान्तिकारकाः तैलरं शरणं ययुः। अन्येद्युस्सा सगौरवं तैलरमाह्वयत्। आगते तस्मिन् साऽब्रवीत्। "राजमाताहं गौरवमाकाङ्क्षे" इत्युक्त्वा सङ्गुप्तानि संस्थानस्य मुक्तरत्नवज्रवैडूर्याद्याभरणानि अनर्घ्याणि तस्याधीने कृतवती। तानि स कोशागारे

ప్రదేశముల యొక్క ఎనిమిది వందల పైచిలుకు సైనికులు సురపురమునకు వచ్చుచుండిరి.

సురపురమునుండి రాజమాతను పంపివేయటము అనివార్యమని ముందుగానే ఆంగ్లప్రభుత్వమును టేలర్ కోరెను. ఆమె నివాసము సురపురమందు అనర్థాందోళనక్రాంతికారణము కాగలదని వినతిపత్రమును కూడా ఇప్పుడు పంపించెను.

రసదంతశాసకుడు జనరల్ ఫ్రెసర్ తామే సురపురమునకు విచ్చేయుదమని టేలరుకు తెలిపారు.

- సురపురమందు ఫ్రెసర్ -

ఇపుడు రాజమాత తన పరిస్థితిని తెలుసుకొన్నది. వేరే ఉపాయము లేదని తలచింది. ఉద్యమకారులు టేలరును శరణుజొచ్చిరి. మరునాడు ఆమె గౌరవపూర్వకంగా టేలరును ఆహ్వానించింది. అతడు రాగానే ఆమె 'రాజమాతనైన నేను గౌరవాన్ని కోరుకుంటాను' అని పలికి దాచి వుంచిన ముత్యాలు, రత్నాలు, వజ్రవైఢూర్యాలు మొదలయిన అమూల్య ఆభరణములను అతని అధీనము చేసింది. అతడు వాటిని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

सुभद्राण्यकरोच्च। समञ्जसमिदं सन्दर्शनं बालराजस्य वेङ्कटनायकस्य समाधानकरमभूत्।

शासको रसदन्तः सुरपुरमागतः। वेङ्कटनायकस्य परिचयं तस्मै अकरोत् तैलरः। अत्युत्कृष्टरीत्या राजा वेङ्कटनायकः धृतराजवैभववेषः। अतिगम्भीरः रसदन्तशासकेन कृतानां प्रश्नानां सम्यगनुभवशालीव योग्यान्युत्तराणि ददौ। तदा राजभवने सर्वे बान्धवाः निकषा तम् आसन्। स शासकः तैलरस्य राजकार्याणि प्रशशंस।

अन्येद्युरेव राजमाता ईश्वराम्बा सुयोग्यसैनिकसुव्यवस्थायां दासीजनपरिवृता बलारीमार्गेण बेङ्गलूरे स्वमातृगृहं प्रेषितवती(गतवती)।

–अराजकतायामपि निर्भयो राजा –

पुनः द्विवर्षपर्यन्तं सुरपुरं शान्तिसौहार्दयुतमासीत्। राजा वेङ्कटनायको

కోశాగారములో భద్రపరచెను. చక్కటి ఈ ఒడంబడిక బాలరాజు వేంకటనాయకునికి సమాధానకరమయ్యెను.

శాసకుడు రసదంతుడు సురపురానికి విచ్చేశాడు. టేలర్ అతడికి వేంకటనాయకుణ్ణి పరిచయం చేసాడు. రాజు చాలా ఉత్కృష్టరీతిలో రాజవైభవోపేతవేషాన్ని ధరించాడు. చాలా గంభీరముగా రసదంతశాసకుడు అడిగిన ప్రశ్నలకు అనుభవశాలిలాగా చక్కగా సమాధానాలిచ్చాడు. ఆ సమయంలో రాజభవనములో అందరు రాజబంధువులు అతనికి దగ్గరలోనున్నారు. శాసకుడు టేలర్ రాజకార్యాలను మెచ్చుకున్నాడు.

మరుసటి రోజే మంచి యోగ్యులైన సైనికవ్యవస్థతోడ దాసీజనములతో కూడిన రాజమాత ఈశ్వరాంబను బళ్ళారి మార్గముగుండా బెంగళూరులోని ఆమె తల్లిగారి యింటికి పంపించారు.

- అరాచకస్థితిలో కూడా రాజు నిర్భయుడు -

తిరిగి రెండేళ్ళపాటు సురపురం శాంతిసౌహార్దాలతో విలసిల్లినది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

वयसा बुद्ध्या च प्रवर्धमानः प्रबुद्धो भवति स्म। राज्यकार्याणामन्तर्बाहिरसर्वरहस्यान्यवगन्तुमारभत। समये प्राप्ते तैलरः आङ्ग्लप्रभुत्वपद्धतिम् आङ्ग्लानां स्वाभिमानं, स्वदेशप्रेम, स्वातन्त्र्ययोद्धॄणां क्रामवेल वाषिङ्गटन इत्यादीनां जीवनचरित्राणि च बोधयति स्म तम्। राजाभ्यस्तराज्यतन्त्रः इदानीं प्रशासने असाधारणनिपुणतां प्रादर्शयत्। राज्यादायवृद्ध्यै तैलरेण सूचितानि सर्वाणि तन्त्राणि सम्यगभ्यस्तानि। राजकीयजटिलव्यवहृतिकुशलतां प्राप्तुमारभत। बोन्हालकचकनूरु इत्यादिस्थानेषु खातानि तटाकादीनि स्वयं दृष्ट्वा व्यवस्थां करोति स्म। अद्यापि बोन्हालतटाकप्रस्तरभूमौ रक्तोपलनिर्मितभवनमस्ति भग्नदशायाम्। राजमातुरीश्वराम्बायाः स्थलान्तरसमये पश्चादपि तत्र तत्र शान्तिभङ्गा अभूवन्।

రాజా వేంకటనాయకుడు వయస్సులోను, బుద్ధిలోను అభివృద్ధి చెందుతూ మేధావియగుచుండెను. రాచకార్యముల అంతర్గతబహిర్గతరహస్యము లన్నింటినీ తెలుసుకోసాగాడు. సమయమురాగానే టేలర్ అతడికి ఆంగ్లప్రభుత్వపద్ధతిని, ఆంగ్లేయుల స్వాభిమానాన్ని, స్వదేశప్రేమ, క్రామ్ వేల్, వాషింగ్ టన్ మొదలయిన స్వాతంత్ర్యయోధుల జీవనచరిత్రలను బోధించెను. రాజా వేంకటనాయకుడు రాజ్యతంత్రాన్ని అభ్యసించి ఇప్పుడు శాసనములో అసాధారణనైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నాడు. రాజ్యపు ఆదాయాన్ని పెంచటానికి టేలర్ సూచించిన ఉపాయాలనన్నింటినీ చక్కగా నేర్చుకున్నాడు. రాజకీయజటిలవ్యవహారకౌశలాన్ని పొందనారంభించాడు. బోన్హాల్, కచకనూరు మొదలైన స్థానాల్లో తవ్వించిన చెరువులు మొదలైన వాటిని స్వయంగా చూచి వ్యవస్థనేర్పరుస్తూండేవాడు. నేటికి కూడా బోన్హాల్ చెరువు తీరభూమిలో ఎర్రరాతితో నిర్మించబడిన భవనము శిథిలావస్థలో ఉన్నది. రాజమాత ఈశ్వరాంబను తరలించే తరుణంలోను, తరువాతనూ అక్కడక్కడ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

सर्वकारभवनं भग्नमासीत्। विचारणाय सैनिकन्यायालय उपकल्पितः। अपराधिन इति अधिकारिणः बद्धाः। । कैश्चिदपि कारणैः आपादितानां विरुद्धे न लब्धं साक्ष्यम्। न बभूव सिद्धः तेषामपराधः। निरपराधिन इति विमुक्ता आपादिताः। अतः गवरनरजनरलः राजमाता निरपराधिनीति निर्णयं ददौ। "तैलरेण विना कारणं राजमाता सुरपुरात् बहिर्निष्कासिता तस्याः स्थलान्तरं विचारं विना कृतमस्ति। तदसमञ्जसम्। राजमातुर्विरोधे तस्य तीव्रक्रमाः प्रशासनं ह्रेपयन्ति। राजनीतिविरुद्धाश्च। तस्याः वैयक्तिकविषयेषु तस्य हस्तक्षेपः न समञ्जसः" इति सुरपुरागमनाय प्रदत्ताज्ञा राजमाता सुरपुरे मासाशनं प्राप्तवती। मरणपर्यन्तं सा तैलरं कदापि शान्तियुतं नाकरोत्। सा पार्श्ववायुपीडिता चान्तकाले।

శాంతికి భంగం వాటిల్లింది. ప్రభుత్వభవనము పగులగొట్టబడింది. విచారించటానికి సైనికన్యాయాలయము ఏర్పాటైంది. అపరాధులంటూ అధికారులు బంధింపబడ్డారు. ఏవో కారణాల వల్ల నిందితులకు విరుద్ధంగా సాక్ష్యం లభించలేదు. వారి నేరము ఋజువు కాలేదు. నేరారోపణ కావించబడ్డవారు నిరపరాధులని విడిచిపేయబడ్డారు. అందువల్ల గవర్నర్ జనరల్ 'రాజమాత నిరపరాధిని' అని తీర్పునిచ్చాడు. 'కారణమేమీ లేకుండానే ఆమెను వేరే ప్రాంతానికి తరలించారు. ఇది తగనిది. రాజమాతకు విరోధంగా అతడి తీవ్రమైన చర్యలు ప్రశాసనానికి తలవంపులు తెస్తున్నాయి. రాజనీతి విరుద్ధములు కూడా. ఆమె వ్యక్తిగత వ్యవహారాలలో తలదూర్చటం తగని పని' అని. సురపురమునకు రావటానికి రాజమాతకు ఆజ్ఞ యీయబడింది. ఆమె సురపురంలో తిరిగి ఆశ్రయాన్ని పొందింది. చనిపోయేవరకు ఆమె టేలరును ప్రశాంతంగా ఉండనివ్వలేదు. చివరి రోజుల్లో ఆమె పార్శ్వవాయువు చేత బాధపడింది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

क्रि.श. अष्टादश च त्रिपञ्चाशत्तमे वर्षे राजा प्रबुद्धः अष्टादशवर्षाब्देयः। राज्यभारं वोढुं तस्य समञ्जसः कालः सुरपुरं पुनरपि सर्वसम्पत्समृद्धिपदे विराजमानमासीत् समदृश्यत च।

हैदराबादसंस्थानं प्रक्षुब्धपरिस्थितिपीडितमासीत्। संस्थानस्य ऋणबाधा अत्यधिकं विजृम्भमाणा आसन्। सर्वकारीया अन्यायेन भर्त्सनेन ताडनेन पीडनेन प्रजाभ्यः धनापहरणं कर्तुं प्रवृत्ताः। विह्वला भयभीता जना जीवितुं आङ्ग्लसर्वकाराधीनप्रदेशान् गन्तुमारभन्त। सर्वत्र हाहाकारस्तत्र। तदानीं प्रक्षुब्धे राज्ये राजकीयपरिस्थितिरपि विचित्रमार्गानुगामिनी अभवत्। ईदृश्यां परिस्थितौ राजा वेङ्कटनायकः स्वयं राज्याधिकारं वोढुम् आङ्ग्लसर्वकारः सम्मतिं ददौ। रसदन्तशासकस्यानुमत्या सुदीर्घं विचाराभिप्रायं लिखित्वा तस्मिन्

క్రీ.శ. 1853వ సంవత్సరములో రాజా వేంకటనాయకుడు పదునెనిమిది సంవత్సరాల వయస్సుకలవాడాయెను. తెలివితేటలు కలిగియుండెను. రాజ్యభారాన్ని మోయటానికి అతనికి తగిన సమయము వచ్చింది. సురపురము మళ్ళా అన్ని సంపదలు సమృద్ధితోటి తులతూగుచుండెను.

హైద్రాబాద్ సంస్థానము అల్లకల్లోల పరిస్థితులతో పీడింపబడెను. సంస్థానపు ఋణబాధ చాలా తీవ్రంగానుండేది. ప్రభుత్వాధికారులు అన్యాయంగా, బెదిరింపులతో, కొట్టి, వేధింపులతో ప్రజలనుండి డబ్బును కొల్లగొట్టటానికి పూనుకున్నారు. భయవిహ్వలులైన ప్రజలు బ్రతకటానికి ఆంగ్లప్రభుత్వము అధీనములోనున్న ప్రదేశాలకు తరలివెళ్ళటం ఆరంభించారు. అక్కడ అంతటా హాహాకారాలు. అప్పుడు అల్లకల్లోలమైన రాజ్యంలో రాజకీయపరిస్థితి కూడా చిత్రవిచిత్రమలుపులను తిరుగుతుండేది. ఈ పరిస్థితులలో స్వయంగా రాజ్యాధికారాన్ని వహించమని ఆంగ్లప్రభుత్వము రాజా వేంకటనాయకుడికి అనుమతినిచ్చింది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

"राज्ञे सुरपुरराज्याधिकारप्रदानानन्तरमपि आत्मानं प्रतिनिधिं कर्तुं स्वयमेवासूचयत्। स्वमासिकवेतनं सुरपुरसंस्थानं द्विसहस्ररूप्यकधनं प्रददात्वि"ति प्रार्थयत प्रशासकं गवरनरजनरलम्।

"तैलरस्य कार्याणि प्रशंसार्हाणि। परं राज्ञि अधिकारं वहति आङ्ग्लप्रतिनिधेः आवश्यकता न भवेदिति आदेशः सम्प्राप्तः।"

राज्ञि स्वसम्मतिं प्रयच्छति सति, प्रातिनिध्यं समञ्जसं भूयादिति, कथमपि तैलरेण बहूपकृतो राजा तस्य प्रतिनिधित्वं अङ्गीकरोत्येवेति अध्यादेशस्य मनीषितं भवेदेव, स्वयं आङ्ग्लाः (ईस्टिण्डिया कम्पनि अधिकारिणः) निस्पृहा इत्यवगमयितुम् आङ्ग्लसर्वकारराजकीयचेष्टेयं भवेदेव।

రసదంతశాసకుని అనుమతితో టేలర్ సుదీర్ఘమైన విచారాభిప్రాయాన్ని రాసి అందులో 'రాజుకు సురపుర రాజ్యాధికారాన్ని యిచ్చిన తరువాత కూడా తనను ప్రతినిధిని చేసుకొనుటకు స్వయముగానే సూచించెను. నెలభత్యముగా సురపురసంస్థానము నుండి రెండువేల రూపాయల డబ్బునిమ్మని' ప్రశాసకుడైన గవర్నర్ జనరల్ని ప్రార్థించెను.

'టేలర్ పనులు మెచ్చదగినవి. కాని రాజు అధికారాన్ని చేపట్టగా ఆంగ్లప్రతినిధి అవసరముండబోదని' ఆదేశమందినది.

రాజే తన అంగీ కారాన్ని తెలిపితే ప్రాతినిధ్యము వహించడం సమంజసంగా ఉంటుంది. ఎలా అయినా టేలర్ ఉపకారం పొందిన రాజు తమ ప్రాతినిధ్యాన్ని అంగీకరిస్తాడులే అన్నది ప్రభుత్వపుటెత్తుగడ కావచ్చును. ఆంగ్లేయులు స్వయంగా ఏ కోరికలు లేనివారు. ఏమీ ఆశించని వారు, అని తెలపటానికే ఆంగ్లప్రభుత్వపు రాజకీయవ్యూహం కావచ్చును. కాని యువకుడైన రాజు స్వాభిమానపాఠాన్ని టేలర్ నుండే నేర్చుకున్నాడు. ప్రశాసకుడు గవర్నర్ జనరల్ పంపిన ఆజ్ఞా పత్రాన్ని టేలర్ రాజు ముందు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

परन्तु तरुणो राजा स्वाभिमानपाठं तैलरादेवाशिक्षत। प्रशासकेन गवरनरजनरलेन सम्प्रेषितम् आज्ञापत्रं तैलरः राज्ञः पुरतः पपाठ। यथाशक्ति कार्तज्ञं प्रकटयन् अतिसमञ्जसेन दमेन चाधिकारदर्पमदर्शयन् सविनयं एवमवादीत्।

'अद्य प्रभृति मम शिरसि बृहद्भारः' इति। तैलरस्तु पुनः रसदन्तं द्रष्टुं हैद्राबादसंस्थानं गतः पुनरागतश्च।

परं राज्याधिकारो वेङ्कटनायकस्य वशीकृतो नाभूत्। तैलरेण सह राजा मृगयां चकार। तटाके तरणचालनं चाकरोत्। एवं बहूनि दिनानि व्यतीयुः। किमर्थं मां तैलरः अधिकारं वोढुं नेच्छति इति चिन्तयति स्म पदेपदे। तैलरस्तु शान्तिपाठमेव शिक्षयति स्म। रोगपीडितां मातरं द्रष्टुं राजा गतः। ईश्वराम्बा स्वाभिमानदेवता सविनयं पुत्रेण समर्पितं वन्दनमपि न स्व्यकरोत्। क्रोधपूर्णनयना कम्पमाना स्वातन्त्र्याभिमानाश्रूणि विमुञ्चन्ती सुतम् अभर्त्सयत्।

చదివాడు. యధాశక్తి కృతజ్ఞతను వెలిబుచ్చుతూ చాలా నిగ్రహంతో, అధికారదర్పమునేమాత్రం ప్రదర్శించకుండా వినయముతోడ 'నేటి నుండి నా తలపై కడు భారమున్నదని' నుడివెను.

టేలర్ రసదంతుని చూడ్డానికి హైద్రాబాద్ సంస్థానానికి వెళ్ళి తిరిగివచ్చాడు.

కాని రాజ్యాధికారము వేంకటనాయకునికి యీయలేదు. టేలర్ తోటి రాజు వేటకు వెళ్ళాడు. చెరువులందు ఈత కొట్టాడు. ఈవిధంగా చాలా రోజులు గడిచాయి. టేలర్ నాకు అధికారమునప్పగించుటకు ఎందుకు యిష్టపడటం లేదని పదే పదే ఆలోచించసాగెను. టేలర్ శాంతిపాఠాన్నే వల్లెవేస్తుండేవాడు. రోగముతో బాధపడుతున్న తల్లిని చూడ్డానికి రాజు వెళ్ళాడు. స్వాభిమానదేవత యయిన ఈశ్వరాంబ వినయంగా పుత్రుడు సమర్పించిన వందనాన్ని కూడా స్వీకరించలేదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

"तवाधिकाराय महान्तं प्रयत्नं न करोषि चेत् संस्थानं तैलरवज्रमुष्टिं त्यक्त्वा त्वां राजब्रुवं कदापि न सेवते। त्वं न बालः। प्रबुद्धकेसरीव किं नाचरसि। गोसलवंशीयम् आत्मानं किं नाद्यापि जानीषे।

गवरनरजनरलप्रशासकं प्रेषयितुं पत्रलेखनावसर आसीच्च। समये प्राप्ते राजा तैलरमेव प्रतिनिधिरित्यस्य शब्दस्य कोऽर्थः कृपया मे ब्रूहीत्य"पृच्छत्।

स सविस्तरं सर्वं तस्मा अकथयत्। राजभवननिवासिनः सदभिमानिनः स्वातन्त्र्याभिमानिनश्च केचिदीदृशं प्रतिनिधिं नेच्छाम इति अभिप्रायसूचकं पत्रं सज्जमकुर्वन्। केषाञ्चित् तैलरमधिकृत्य शोभनो विचार एवासीत्। परं निष्कारणम् अथवा क्षुद्रकारणवशात् कबलीकृतसंस्थानानां बृहद्राज्यानां परदेशीयानां तेषां दुष्कृत्यानि सस्मरुः।

కోపంతో నిండిన కన్నులు కలదై, వణుకుచున్నదై, స్వాతంత్ర్యాభిమానాశ్రువులను విడుస్తూ కొడుకుని చీవాట్లు పెట్టింది.

'నీ అధికారము కోసం గట్టి ప్రయత్నము చేయనట్లైతే సంస్థానము టేలర్ వజ్రపుపిడికిలిని వదిలి నిన్ను ఎన్నటికీ సేవించదు. మేల్కొన్న సింహంలా ఎందుకు ఆచరించవు? గోసలవంశీయుడవని నిన్ను ఎందుకు ఈనాటికీ తెలుసుకోలేకున్నావు? '

గవర్నర్ జనరల్ ప్రశాసకుడికి పత్రం వ్రాసి పంపటానికి అవకాశము కూడా చిక్కింది.

'సమయము రాగానే రాజు టేలరునే 'ప్రతినిధి' అను శబ్దమునకేమి అర్థము? దయతో నాకు వివరించండి' అని అడిగాడు. అతడు అంతా విడమర్చి రాజుకు చెప్పాడు. రాజభవననివాసులు, అభిమాన వంతులు, స్వాతంత్ర్యాభిమానులు కొందరు 'యిట్టి ప్రతినిధిని మేము యిష్టపడటం లేదు' అని అభిప్రాయసూచకపత్రాన్ని సిద్ధం చేసారు. మరి కొందరికి టేలర్

In Public domain. Digitization Muthulakshmi Research Academy

एतेषां कपिमुखानां सहवासादेव दूरावासः समञ्जस इति निर्णयं ददुः। एतादृशपत्रेण सद्य एव महती आपत्तिः समापतेदिति राजमाता तानजागरयत्। राजा तु तदा जोषमेवास।

रसदन्तशासक पुनः पत्रं लिलेख। "पूर्ववत् संस्थाने अव्यवस्था मा भूत् इति सुव्यवस्था स्थापनाय तैलरं प्रतिनिधिं कर्तुं सर्वकारस्यापेक्षा। वः स्पष्टाभिप्राय इष्यते।"

राजा प्रत्युत्तरं ददौ "महतः सर्वकारस्यानुग्रहमवलम्ब्यैव सर्वकार्यनिर्वाहः प्रचलिष्यति।" तदात्वे रसदन्तसरजानले शासकः पुनः वेतनप्रदानविवरणैः सहालिखत्पत्रम्। इदानीं राजा सुस्पष्टमुत्तरमदात्

విషయంలో మంచి అభిప్రాయమే యుండేది. కాని నిష్కారణంగా లేదా క్షుద్రకారణంతో సంస్థానాలను, పెద్దరాజ్యాలను కబళించిన పరదేశీయులను, వారి దుష్కృత్యాలను గుర్తుతెచ్చుకున్నారు. ఈ కోతిముఖాల సహవాసము కంటే దూరంగా నివసించుటయే సమంజసమని నిర్ణయించారు. ఇలాంటి పత్రముతో తొందరలో చాలా పెద్ద విపత్తు వచ్చి పడగలదని రాజమాత వారిని హెచ్చరించింది. రాజయితే ఆ సమయంలో మిన్నకుండెను.

రసదంతశాసకుడు తిరిగి పత్రాన్ని రాశాడు.

'మునుపటిలాగా సంస్థానంలో అవ్యవస్థ కలుగకూడదని మంచి వ్యవస్థ ఏర్పాటుకై టేలరును ప్రతినిధిగా చేయటానికి ప్రభుత్వము యిష్టపడుతున్నది. మీ స్పష్టమైన అభిప్రాయమును తెలియగోరుచున్నాము.'

రాజు ప్రత్యుత్తరమునిచ్చాడు. 'గొప్పనైన ప్రభుత్వపు అనుగ్రహము తోడనే అన్ని కార్యాలు నిర్వహించబడును.' అప్పటి రసదంత, సర్ జాన్ లే శాసకుడు తిరిగి వేతనప్రదానవివరణములతో పత్రమును రాసాడు. ఇప్పుడు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

"महासर्वकारसूचितनियमानामनुसारं राजकीयप्रतिनिधि र्नियुक्तश्चेत् संस्थानदृष्ट्या महान्व्ययविषयो भवेत्"

राज्ञः प्रत्युत्तरं रसदन्तशासकस्य कटुता प्रदर्शनकारणमभूत् गवरनरजनरलो दलहौसिप्रशासकोऽभिप्रैत्। गर्विष्ठानामियं सौजन्यरहिता भाषा। प्रशासकोऽसन्तुष्टश्चाभवत्। एवं परिवर्तिनी राजकीयपरिस्थितिः सती अपि राज्ञे पट्टाधिकारप्रदाने विलम्बावसरो नासीदेव। जनाः रक्तक्रान्तिं कुर्युरिति भयमासीदेव। अत्रान्तरे तैलरं हैद्राबादसंस्थानमागन्तुमाहूय नूतनीं वराडमण्डलस्य मण्डलाधिकारिपदवीं वोढुं रसदन्तशासकस्तस्मा अध्यादेशं प्रेषितवान्। एतन्मध्ये तीर्थयात्रायै राजमाता ईश्वराम्बा लिङ्गसुगूरुसमीपे पुनः रोगपीडिता मृता च।

రాజు స్పష్టమైన జవాబునిచ్చాడు. ప్రభుత్వము సూచించిన నియమానుగుణం రాజకీయప్రతినిధి నియుక్తుడైనచో సంస్థానానికి చాలా ఖర్చుతో కూడిన వ్యవహారమవుతుంది. రాజు జవాబు రసదంతునికి కోపం కలిగించింది. గవర్నర్ జనరల్ డల్ హౌసి ప్రశాసకుడు యిట్లు అభిప్రాయపడ్డాడు 'పొగరుబోతుల సౌజన్యరహితభాషయే యిది.' ప్రశాసకుడు అసంతుష్టుడయ్యెను. ఇట్లు రాజకీయపరిస్థితులు మారుతున్నప్పటికీ రాజునకు రాజ్యాధికారమునొసగుటలో జాగుచేయు అవకాశమేమియు లేకుండెను. ప్రజలు రక్తపాతముతో కూడిన ఉద్యమాన్ని లేవనెత్తుదురేమోనని భయము కల్గెను. అంతలో టేలరును హైద్రాబాద్ సంస్థానానికి పిలిచి క్రొత్తనైన వరాడమండలానికి మండలాధికారి పదవిని చేపట్టటానికి రసదంతశాసకుడు అతడికి ఆదేశాన్నిచ్చాడు. ఇంతలో తీర్థయాత్రకై వెళ్ళిన రాజమాత ఈశ్వరాంబ లింగసుగూరు దగ్గర తిరిగి రోగపీడుతురాలై మరణించింది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

अनन्तरमेव सुरपुरराज्याधिकारं राज्ञे प्रदातुं गवरनरजनरलप्रशासकः प्रेषितवानध्यादेशम्। अधिकारप्रदानाय निर्णीतो दिवसः।

पुनश्च तस्मिन्नध्यादेशे –

भूयोऽपि सुरपुरे अव्यवस्था चेत् महान् सर्वकारः मध्ये प्रवेशं कृत्वा सुव्यवस्थां च शासनप्रस्थापनं कुर्यादिव। बहुशः पूर्णतया राजा राज्यभ्रष्टश्च कृतो भवेत्।

इति कटुतमासह्यशासननियमोऽप्यासीत्। अनिच्छन्नप्याङ्ग्लसर्वकारः स्वलाभदायककारणप्रचोदितः अर्धमनसा अधिकारप्रदानमघुष्यत्। राज्याधिकारप्राप्तिपूर्वमेव राजानं राज्यभ्रष्टं कर्तुमिच्छा सर्वकारस्य कुचेष्टैव। क्व राज्यप्रशासनशुभाशयः सम्यक् परिपालनं न करोषि चेत् राज्यभ्रष्टो भविष्यतीति

అటుపిమ్మటనే గవర్నర్ జనరల్ ప్రశాసకుడు సురపురరాజ్యాధికారాన్ని రాజుకు ఒసగుటకు ఆదేశాన్ని పంపాడు. అధికారాన్ని యీయటానికి రోజు నిర్ణయించబడింది.

ఇంకను ఆ ఆదేశంలో-

'మరల సురపురంలో అవ్యవస్థ ఏర్పడినట్లయితే ప్రభుత్వము చొరవ తీసుకుని వ్యవస్థను చక్కబరచటం, శాసనాన్ని ప్రతిష్ఠాపనం చేయటం జరుగుతుంది. రాజు పూర్తిగా రాజ్యభ్రష్టుడు గావింపబడును'

అని కటువైన సహింపరాని శాసననియమాన్ని విధించెను. ఇష్టం లేకున్నా ఆంగ్ల ప్రభుత్వము తమకు లాభదాయకమేయగునని కారణంతో ప్రచోదింపబడి అర్థాంగీకారంతోడనే అధికారప్రదానమును ప్రకటించెను.

రాజ్యాధికారమును పొందటానికి మునుపే రాజును రాజ్యభ్రష్టుణ్ణి చేయాలనే ప్రభుత్వపు కోరిక కుచేష్టయేయగును. రాజ్యప్రశాసనశుభాశయా లేమిటి సరిగా పాలించకపోతే రాజ్యభ్రష్టుడవగుదువని బెదిరింపులేమిటి?

In Public domain. Digitization Muthulakshmi Research Academy

भर्त्सनं क्व? येन केन प्रकारेणापि "गुडं भक्षयामीति" न्यायमनुसृत्य सम्पूर्णराज्यं निगलितुमेव कुटिलराजनीतिं सूचयत्यध्यादेशो ननु?

–राज्ञः पट्टाधिकारः – तैलरनिर्गमनञ्च–

एवं सत्यप्यन्ते जूनमासस्य 30 तमे दिनाङ्के 1853 तमे क्रिस्ताब्दे अधिकारप्रदानसमारम्भ उपकल्पितः। तैलरः तन्मित्रं च काडेल नामा राजभवनमभिगतौ। सभामण्डपं सुष्ठु राजवैभवेनालङ्कृतमासीत्। प्रशासकस्याज्ञाम् इतरघोषणानि च श्राविताानि। तैलरः नृपतेः सुकोमलकण्ठे पुष्पमालामार्पयत्। अभाषत च यथा माम् असेवध्वं तथैवेमं राजानं श्रीवेङ्कटनायकं सेवमानाः संस्थानस्य सर्वाभिवृद्ध्यै कारणं भवत। पुनः नृपतेः कण्ठे प्रफुल्लसुममालाम् अर्पयित्वा तस्मिन् सगौरवं राजमुद्रां तस्मै प्रयच्छति सति शतघ्नीनां प्रयोगेण

'ఏదో యొక విధంగా బెల్లం తింటాను' అనే న్యాయాన్ని అనుసరించి సంపూర్ణరాజ్యమును కబళించే కుటిలరాజనీతిని సూచిస్తుంది కదా ఈ శాసనము.

- రాజు పట్టాభిషేకము – టేలర్ నిర్గమనము -

ఇదిలావున్ననూ చివరికి క్రీ.శ. 1853 వ సంవత్సరంలో జూన్ నెల ముప్పైవ తారీఖున అధికారప్రదానోత్సవము ఏర్పాటైంది. టేలర్ అతడి మిత్రుడు కాడేల్ అనునతడు రాజభవనమునకు వెళ్ళారు. సభాభవనము చక్కగా రాజవైభవోపేతంగా అలంకరింపబడింది. ప్రశాసకుని ఆజ్ఞ ఇతర ఆదేశాలు వినిపించబడ్డాయి. టేలర్ రాజు యొక్క చాలా కోమలమైన కంఠమందు పుష్పమాలను అర్పించెను. ఏ విధంగా నన్ను సేవించారో అదే విధంగా ఈ రాజు వేంకటనాయకుణ్ని సేవిస్తూ సంస్థానము యొక్క సర్వతోముఖాభి వృద్ధికి తోడ్పడండి అని పలికెను. తిరిగి రాజు కంఠమందు వికసించిన పుష్పములతో కూడిన పుష్పమాలను అర్పించి సగౌరవముగా టేలర్ రాజముద్రను అతడికొసగుచుండగా శతఘ్నుల ప్రయోగము తోడ

महत् राजगौरवप्रदानं प्रदत्तमभूत्।

अश्वा अनृत्यन्त। गजास्तमवन्दन्त। महावैभवः प्रदर्शितः पट्टाभिषेकसमारम्भः समाप्तश्च। तत्र मिलितानां जनानाम् अतीव सन्तोषः समजनि। तैलरस्याभिमानिनां विषादो जातः।

द्विदिनपर्यन्तं राजा वेङ्कटनायकः देवालयेषु पूजाराधनाप्रार्थनासमारम्भैः आत्मानं धन्यं मेने। तृतीये दिने तैलरसन्दर्शनाय तत् भवनमगात्। तैलरस्याभिप्रायानुसारं गवरनरजनरलप्रशासकाय सर्वाधिकारिणे कार्तज्ञं समर्प्य सविनयं सगौरवं पत्रं लिखितवान्। तैलरेण साकं मनसा बहुसमयपर्यन्तम् अभाषत च। तदैव राज्यभारे दृश्यमानसमस्याविवरणं तस्मिन् कुर्वति, यूनोः राज्ञः शीघ्रग्रहणशक्तिं प्रसङ्गावधाननिर्धारणापटुत्वं विदित्वातितुतोष तैलरः। राजा सैन्यसङ्ग्रहाभिलाषो मम नास्तीत्यवादीत्। चतुर्भ्यः मासेभ्यः सुरपुरसैन्ये रौहिलानाम् अरबाणां च देयमासीद्वेतनम्। तद्वेतनप्रदाने कोशागारो रिक्तो भवेदिति संशीतिश्च। अतः सैनिकबलं न्यूनीकर्तुमभिप्रैत्।

గొప్పరాజగౌరవప్రదానము గావించబడింది. అశ్వములు నర్తించినవి. గజములు అతడికి నమస్కరించినవి. గొప్పనైన వైభవము ప్రదర్శించబడింది. పట్టాభిషేకోత్సవము పూర్తయినది. అక్కడకేతెంచిన ప్రజలు చాలా సంతోషించారు. టేలర్ అభిమానులకు మాత్రం విషాదం కలిగింది. రెండు రోజుల పాటు రాజా వేంకటనాయకుడు దేవాలయములలో పూజారాధనప్రార్థనాసమారంభాలతో తన్ను ధన్యుణ్ణిగావించుకొన్నాడు. మూడవనాడు టేలరును చూడ్డానికి అతడి భవనానికి వెళ్ళాడు. టేలర్ అభిప్రాయాన్ని అనుసరించి సర్వాధికారి గవర్నర్ జనరల్ ప్రశాసకుడికి కృతజ్ఞతలను సమర్పిస్తూ వినయముతోడ గౌరవముతోడ పత్రాన్ని రాసాడు. టేలరుతో మనస్సు విప్పి చాలా సేపు ముచ్చటించాడు. రాజ్యభారాన్ని మోసే క్రమంలో ఎదురయ్యే సమస్యలను వివరిస్తూ, యువకుడైన రాజు యొక్క

In Public domain. Digitization Muthulakshmi Research Academy

वेङ्कटनायकस्य विश्वासार्हाणि नासन् मित्राणि। तैलरेण दर्शितां प्रीतिं स्मृत्वा एकं वा द्वौ वा ग्रामौ तस्मै कृतज्ञतास्मरणार्थं दातुं मनश्चकार। तस्य भवनं विंशतिसहस्ररूप्यकमूल्यं दत्वा क्रेतुं वचनमदात्।

रसदन्तशासकस्याज्ञानुसारं राजकीयव्यवहृतिसम्भाषणं समाप्तिमगमत्। त्यक्तं सुरपुरं तैलरेण।

यूनो वेङ्कटनायकस्य स्वसंस्थानपूर्ववैभवविस्तृतमहाराजकीय सांस्कृतिकेतिहासपरिज्ञानं सम्यगासीत्।

संस्थानस्य राजकीयप्रसृमरत्ववैभवः आङ्ग्लानां सहायेनैव अथवा हस्तक्षेपणेनैव न्यूनीकृतः कथं निजामस्य वशे गत इति दृढज्ञानमासीच्च। इमं

తొందరగా గ్రహించే శక్తిని, ప్రసంగావధాననిర్ధారణ పటుత్వాన్ని తెలుసుకొని టేలర్ సంతోషించాడు. రాజు సైన్యమును కూడబెట్టాలనే కోరిక నాకు లేదని చెప్పాడు. సురపురసైన్యంలో రోహిలులకు అరబ్బులకు నాలుగునెలల జీతము చెల్లించవలసియుండెను. ఆ జీతము చెల్లిస్తే కోశాగారము ఖాళీ అవుతుందని అనుమానము. కావున సైనికబలగాన్ని తగ్గించాలని అభిప్రాయపడ్డాడు.

వేంకటనాయకుని మిత్రులు విశ్వాసపాత్రులు కారు. టేలర్ ప్రదర్శించిన ప్రేమను తలచుకొని ఒకటో రెండో గ్రామాలను అతడికి కృతజ్ఞతాపూర్వకముగా యీయటానికి సంకల్పించెను. అతడి భవనాన్ని యిరవైవేల రూపాయల ధరనిచ్చి కొంటానని మాట యిచ్చాడు.

రసదంతశాసకుని ఆజ్ఞానుసారము రాజకీయవ్యవహారచర్చలు ముగిసాయి. టేలర్ సురపురాన్ని వదిలిపెట్టాడు. యువకుడైన వేంకటనాయకునికి తన సంస్థానపు పూర్వవైభవము, విశాలమైన రాజకీయసాంస్కృతిక ఇతిహాసపరిజ్ఞానం చక్కగా యుండెను.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

सार्वत्रिकमनर्थं विनाशं च रचयित्वापि आङ्ग्लाः स्वस्मिन्ननुग्रहं कुर्वाणा इव दृश्यन्ते। तेषां चेष्टा केवलं वञ्चनपरा कुटिलनीतिगर्भा इति राज्ञा मनसि प्रायः उच्चैः प्रहसितमेव भवेच्च।

निजामस्य राज्ये सर्वकार एव नास्ति। अराजकता ताण्डव नृत्यमेव दृश्यते। संशासनं किमिति न श्रूयते। एवं सत्यपि अन्धाः आङ्ग्लशासकाः मह्यं सुव्यवस्था स्थापनं कर्तुं शासनं कुर्वन्तीति स्मृत्वा स्मृत्वा राजा वेङ्कटनायकस्तप्तसर्वावयवः क्रोधपूरितोऽभवत्।

आङ्ग्लैः कबलितानि सर्वाणि राज्यानि संस्थानानि च एवमेव समालोचनां कुर्वन्ति स्म। क्रैस्तगुरूणां हिन्दुमतान्तरीकरणनीचवृत्तिभिः सन्तप्तजना संकृद्धा बभूवुश्च। दलहौसीप्रशासकस्य कुटिलराजनीतिकारणादेव

సంస్థానపు రాజకీయ మహావైభవము ఆంగ్లేయులు తలదూర్చటం వల్లనే క్షీణించినదని, నిజాము హస్తగతమయినదని అవగాహన యుండెను.

ఈ అనర్థాన్ని కలిగించియు ఆంగ్లేయులు తన యందు దయ చూపుచున్నట్లుగా ప్రవర్తిస్తున్నారు. వారి చేష్టలు మాటల వరకే పరిమితము. కుటిలనీతితో నిండినవి అని రాజు మనస్సులోనే నవ్వుకొనుచుండవచ్చు.

నిజాము రాజ్యములో ప్రభుత్వమే లేదు. అరాచకపు తాండవనృత్యమే కనిపిస్తున్నది. పరిపాలనమేదియు కానరాదు. ఇలా వుండగా కూడా గ్రుడ్డివారైన ఆంగ్లశాసకులు నన్ను మంచి వ్యవస్థను ఏర్పాటు చేయమని ఆదేశిస్తున్నారని తలచుకొని రాజా వేంకటనాయకుడు దహింపబడిన అవయవములు కలవాడై కుపితుడైనాడు.

ఆంగ్లేయులచే కబళింపబడిన రాజ్యములు మరియు సంస్థానములు అన్నీ ఇదే విధంగా సమాలోచించుచుండెడివి. క్రైస్తవగురువుల హిందూ మతాంతరీకరణ నీచవృత్తులచే సంతప్తులైన జనులు కుపితులైరి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

उत्तरभरतखण्डे राजानः प्रमुखसंस्थानिकाश्च पराजिता आङ्ग्लविरुद्धे रहसि महाक्रान्तिं कर्तुमुद्युक्ताः।

दक्षिणापथे निजामस्य सहायेन आङ्ग्लाः कबलितसंस्थाना आसन्। दलहौसीमहाशयानन्तरं केनिङ्गप्रशासक आगतः कलिकथाम्।

अस्यां राजकीयडोलायमानपरिस्थितौ राजा वेङ्कटनायकः पञ्चवर्षपर्यन्तं राज्यं चकार।

तस्मिन्नेव केनिङ्गमहाशयकाले सम्पूर्णभारते आङ्ग्लसर्वकारविरुद्धे सर्वत्र क्रान्तिरारब्धा। सञ्जातानि जन्यानि। इतिहासकाराः भटद्रोह इति यम्मन्यन्ते स एव भारतीय प्रथमस्वातन्त्र्यसङ्ग्रामः। क्रि.श. 1857 तमे वर्षे क्रान्त्यनल विस्फुलिङ्गाः प्रसृताः क्रान्तिकारिणः देहलीं स्वाधीने आनेतुम् उपाक्रमन्त।

డల్ హౌసి ప్రశాసకుని కుటిలరాజనీతికారణంగానే ఉత్తరభరతఖండములో ప్రముఖసంస్థానాలు ఓడింపబడ్డాయి. ఆంగ్లేయులకు విరుద్ధంగా రహస్యంగా తిరుగుబాటును చేయటానికి సిద్ధపడ్డాయి.

దక్షిణాపథంలో నిజాము సహాయంతో ఆంగ్లేయులు సంస్థానాలను కబళించారు. డల్ హౌసి శాసకుని తదుపరి కెనింగ్ ప్రశాసకుడు కలకత్తాకు విచ్చేశాడు. ఇట్లూగిసలాడుతున్న రాజకీయపరిస్థితుల్లో రాజా వేంకట నాయకుడు అయిదు సంవత్సరాలపాటు రాజ్యాన్ని పరిపాలించాడు. కెనింగ్ ప్రశాసకుని కాలంలోనే సంపూర్ణభారతదేశములో ఆంగ్లప్రభుత్వానికి విరుద్ధంగా అంతటా తిరుగుబాటు మొదలయ్యింది. యుద్ధములు సంభవించాయి. ఇతిహాసకారులు 'సిపాయిల తిరుగుబాటు' అని దేన్నైతే వ్యవహరిస్తారో అదే భారతీయ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామము. క్రీ.శ. 1857 వ సంవత్సరము అంతటా తిరుగుబాటు అనే అగ్ని విస్ఫులింగాలు విరజిమ్మబడ్డాయి. తిరుగుబాటుదారులు ఢిల్లీని స్వాధీనపరచుకొనుటకు ఉపక్రమించారు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

परं दुर्दैवेन सर्वत्र क्रान्तिदमनमभूत्। अस्मिन् घोरप्रयत्ने बहवः आङ्ग्लाः असंङ्ख्याका आङ्ग्लभटाः हताः। प्रसृतस्सर्वत्र स्वातन्त्र्यानल प्रसृमरत्वोष्णस्पर्शः। सुरपुरराज्यस्य यूनोः स्वातन्त्र्यप्रियता तत् स्पर्शनेनोत्साहिता सञ्जीविता च। आङ्ग्लप्रभुत्ववज्रमुष्टिविमुक्ता यदि भवेम तर्हि मज्जनैः स्वातन्त्र्यप्रियैः साकं सुखी भवेयं सनातनसंस्कृतिपरिपालनाय सुसमयं लभेयम् (लभेय) इति राजा वेङ्कटनायकः स्वभावसिद्धस्वातन्त्र्यप्रियो वीराधिवीरोऽमन्यत।

कोपणनगरदुर्गं वशीकृत्य नामतः भीमरायः महावीरः सुरपुरमागत्य राजानमैक्षत। तमुत्साहपूरितं चाकरोत्। तस्य गतवैभवं पूर्वमहावीराँश्च तत्स्मृतिपथे आनयत्। उत्तरभारते महती क्रान्तिरासीत्। केवलं दशसहस्रयोद्धृभिः राज्ञा युद्धं कृतं भवतु। बलग्राम-कोल्लापुर-महीशूर-बलारि-रायचूर-धारवाड-

కాని దౌర్భాగ్యం కొద్దీ అంతటా తిరుగుబాటు అణచివేయబడింది. ఈ ఘోరప్రయత్నంలో అసంఖ్యాకంగా ఆంగ్లభటులు హతులయ్యారు. స్వాతంత్ర్యాగ్ని నుండి వెలువడుతున్న వేడి అంతటిని స్పృశించినది. సురపురరాజ్యపు యువకుడి స్వాతంత్ర్యప్రియత్వం ఆ స్పర్శతో ప్రోత్సాహింపబడి ఉజ్జీవింపబడినది. 'ఆంగ్లప్రభుత్వపు వజ్రపు పిడికిళ్ళనుండి విముక్తులమయితే స్వాతంత్ర్యప్రియులైన నా ప్రజలతో కలిసి సుఖముగానుండెదను. సనాతనసంస్కృతి పరిపాలనకు మంచి సమయమును పొందుదును' అని స్వభావసిద్ధమైన స్వాతంత్ర్యప్రియుడు, వీరాధివీరుడు అయిన రాజా వేంకటనాయకుడు తలపోసాడు.

కోపణనగరదుర్గాన్ని వశం చేసుకొని భీమరాయడను మహావీరుడు సురపురానికి వచ్చి రాజును సందర్శించుకొన్నాడు. అతణ్ని ఉత్సాహపరుస్తూ, అతడి గతవైభవాన్ని మునుపటి మహావీరులను స్మృతిపథమునకు తెచ్చాడు. ఉత్తరభారతంలో గొప్ప తిరుగుబాటు ఉండెను.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

कलादगी इत्यादिभागेषु जनाः आङ्ग्लानां विरुद्धे क्रान्तिं कुर्वन्तः सन्ति। अतः स्वातन्त्र्यदेवी रक्षणपटीयान् भूत्वा बद्धदीक्षो भवितुमर्हसीति प्रार्थयत। तेषां सर्वेषां सुरपुरराजा एव नायको भविष्यतीति महाराष्ट्रीयाणां सूचनाप्यासीत्।

महीपालसिंहनामा गूढचारः एकं शतं रूप्यकं धनं प्राप्य प्रचाराय नियुक्त आसीत्। जमखण्डीतः पर्याप्तवित्तसहितौ तस्य सहायार्थं द्वौ गूढचारौ सञ्चरतः स्म। बलग्रामस्थान एकोनविंशति–गुल्मात् चतुःशतसङ्ख्याकाः भटाः पूर्वमेव सन्देशं प्राप्तवन्तः। बहवोऽङ्गीकारं ददुः।

चतुर्भ्यो मासेभ्यः सुरपुरे अग्निचूर्णगुलिकोत्पादनमत्यधिकमासीत्। अगणितस्वातन्त्र्ययोद्धारः अन्यप्रदेशेभ्यः सुरपुरमागन्तुमारभन्त। हैद्राबादतः रोहिलानाम् अरबाणां सैन्यप्रवेशनकार्यं प्रावर्तत।

కేవలము పదివేల యోధులతో రాజు యుద్ధం చేయాలి. బలగ్రామ-కొల్లాపూర్ -మహీశూర-బలారి-రాయచూర్-ధారవాడ్-కలాదగీ మొదలైన భాగాల్లో జనులు ఆంగ్లేయులకు విరుద్ధంగా తిరుగుబాటు చేస్తున్నారు. అందువల్ల స్వాతంత్ర్యదేవి రక్షణకు సమర్థుడవై దీక్షాబద్ధుడవగుటకు అర్హుడవని ప్రార్థించెను. వారందరికి సురపురరాజే నాయకుడు కాగలడని మహారాష్ట్రీయులు కూడా సూచించారు.

మహీపాలసింహుడనే గూఢచారి వంద రూపాయల భత్యానికి ప్రచారానికై నియోగింపబడ్డాడు. జమఖండి నుండి తగిన డబ్బును కలిగియున్న ఇద్దరు గూఢచారులు అతడికి సహాయమునకు తిరుగుచున్నారు. బలగ్రామస్థానములో పందొమ్మిదవ గుల్మము నుండి నాలుగు వందల మంది భటులు మునుపే సందేశాన్ని పొందారు. చాలామంది అంగీకరించారు. నాలుగు నెలలపాటు సురపురమందు అగ్ని చూర్ణము, గోళకముల ఉత్పాదనము అత్యధికముగానుండెను. అసంఖ్యాకంగా స్వాతంత్ర్య యోధులు వేరే ప్రాంతాలనుండి సురపురమునకు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

एतत्सर्वम् आङ्ग्लाधिकारिणो ज्ञातवन्तः। तत्सैन्यं तत्र तत्र उग्रक्रमान् युञ्जते स्म। परं स्वातन्त्र्ययोद्धॄणां द्विगुणीकृतोत्साहोऽवर्धत। आङ्ग्लसर्वकारात् राजा वेङ्कटनायकः सन्देशं प्राप्तवान्।

"न कृतो मया कोऽपि तादृशोऽपराधः" इति प्रत्युत्तरं प्रेषितवान्। आङ्ग्लप्रभुत्वमिदानीं वेङ्कटनायकस्य मनोभिप्रायं सुस्पष्टम् अज्ञासीत्। आङ्ग्लानां पूर्णतया महासन्दिग्धसमय एषः। पूर्णभारते स्वातन्त्र्यद्रोहिणं निजामं विना सर्वे राजानः संस्थानिकाः पदच्युता आङ्ग्लसर्वकारविरोधिन आसन्।

तदात्वे गवरनरजनरलप्रशासकस्यायमभिप्रायः "यदि निजामोऽस्मान् त्यजेत् भारतमस्माकं न स्यादेव।" मित्रस्य निजामस्य सैन्यसहायेन गूढचाराणां सहयोगेन करनलमालकम इति सेनाधिपस्य नेतृत्वे सुसमर्थं सैन्यं सुरपुरमभ्यागच्छत्।

తరలిరావటం మొదలుపెట్టారు. హైద్రాబాదు నుండి రోహిలుల, అరబ్బుల సైన్యప్రవేశకార్యము జరుగుచున్నది.

ఇదంతా ఆంగ్లాధికారులు తెలుసుకున్నారు. వారి సైన్యము అక్కడక్కడ ఉద్యమకారుల్ని అణగదొక్కసాగింది. కాని స్వాతంత్ర్యయోధుల ఉత్సాహము ద్విగుణీకృతమయినది. ఆంగ్లప్రభుత్వమునుండి వేంకటనాయకుడు సందేశమును పొందాడు.

'నా చేత ఎట్టి అపరాధము చేయబడలేదు' అని బదులిచ్చాడు. వేంకటనాయకుని మనోగతము ఆంగ్లేయులకు తేటతెల్లమయ్యింది. ఆంగ్లేయులకు యిది చాలా సందిగ్ధసమయము. పూర్ణభారతంలో స్వాతంత్ర్యద్రోహి నిజామును తప్పించి రాజులందరు సంస్థానాధీశ పదవుల నుండి పైదొలగింపబడి ఆంగ్లప్రభుత్వ విరోధులైనారు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

मद्रास्सैन्यस्य करनलह्यूजसः देवदुर्गात् सुरपुरपूर्वसीम्नि न्यवसत्। लिङ्गसुगूरस्थं आङ्ग्लसैन्यं कृष्णानद्याः क्लिष्टभद्रस्थले सुसज्जितमासीत्।

–स्वातन्त्र्यसमरः–

हैद्राबादरसदन्तशासकः राजानं वेङ्कटनायकं भूयोऽपि पत्रं लिखित्वा "आङ्ग्लविरोधिनी चेष्टा गण्डान्तरस्य कारणं भवेदित्यवगमयितुं" प्रायतत। सेनानी नाम्ना रोसक्यांबलः सुरपुरमागत्य राज्ञे पत्रमदर्शयत्। आङ्ग्लप्रभुत्वविषये तेन नृपतिना कृतविधेयता वाग्दानं तं स्मारयामास।

ఆనాటి గవర్నర్ జనరల్ ప్రశాసకుని అభిప్రాయమిది 'నిజాము మనలను వదిలిపెట్టి యుండినట్లయితే భారతము మన వశమయ్యేది కాదు'. మిత్రుడు నిజాముని సైన్య సహాయముతో గూఢచారుల సహాయంతో 'కరనలమలకమ' అనే సేనాధిపతి నేతృత్వములో సమర్థమైన సైన్యము సురపురమునకు వచ్చింది. మద్రాసు సైన్యము యొక్క 'కర్నల్ హ్యూజస్' దేవదుర్గము నుండి సురపురపు తూర్పు సీమయందు తిష్ఠ వేసింది. లింగసుగూరుకు చెందిన ఆంగ్లసైన్యము కృష్ణానది క్లిష్టమైన సురక్షితస్థలమందు సిద్ధముగానుండెను.

- స్వాతంత్ర్యసమరము -

హైద్రాబాదునందలి రసదంత శాసకుడు రాజా వేంకటనాయకునికి మళ్ళీ పత్రం వ్రాసి ఆంగ్లప్రభుత్వవిరోధచర్యలు మరియొక విపత్తుకు కారణం కాగలదని నచ్చచెప్పటానికి ప్రయత్నించాడు. 'రోసక్యాంబెల్' అను సేనాని సురపురమునకు వచ్చి రాజుకు పత్రాన్ని చూపించాడు. ఆంగ్లప్రభుత్వవిషయంలో రాజుచే చూపబడ్డ విధేయత, చేసిన వాగ్దానము అతడికి గుర్తుచేయబడ్డాయి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

"अत्र स्वार्थपराणां जीवन्मृतानां शोभनः समयो भवेच्च। निजामवत् यदि राजा वेङ्कटनायकोऽपि आङ्ग्लसर्वकारस्वाधीनो भूत्वा वर्तेत तर्हि सुरपुरसंस्थानमपि एकोनविंशतिः च सप्तचत्वारिंशत् यावत् पारतन्त्र्यशृङ्खलाबद्धं विधवासुन्दरमुखमिव विलसेत् ।

अन्यभारतीयराजन्यसंस्थानपराधीनवैभववत्। परं तस्य नाम स्वातन्त्र्येतिहासे न भवेदेव।" परं "ये पराधीनतां याता ते वै जीवन्त एव मृताः।" तादृशं पराधीनसुखं वा जीवनं वा मरणं वा नैच्छत् स्वातन्त्र्यसमराङ्गणमहानेता महावीरधौरेयो राजा वेङ्कटनायकः।

बहुकालपर्यन्तं परस्परसम्भाषणमभूत्तयोर्मध्ये। राजा तु स्वनिर्णय एव दृढ आसीत्। स्वातन्त्र्यसंरक्षणार्थं युद्धमेव कर्तुं दृढसङ्कल्पः।

ఇప్పుడు స్వార్థపరులైన జీవన్మృతులుగా పరిగణింపబడేవారికి శుభసమయమేయగును. రాజా వేంకటనాయకుడు కూడా ఆంగ్ల ప్రభుత్వానికి కట్టుబడియుండినట్లయితే సురపురసంస్థానము కూడా క్రీ.శ. 1947 వ సంవత్సరము వరకు తక్కిన భారతీయ రాజసంస్థానములవోలె పరాధీనవైభవమును పోలి పారతంత్ర్యపు గొలుసులతో బంధింపబడిన విధవ ముఖమువోలె ఉండెడిది. కాని స్వాతంత్ర్యేతిహాసములో దాని పేరు ఉండేది కాదు. కాని యెవరయితే పరాధీనులైరో వారే కదా జీవన్మృతులు. స్వాతంత్ర్యసమరాంగణనాయకుడు, మహావీరాగ్రేసరుడు రాజా వేంకటనాయకుడు అట్టి పరాధీనసుఖాన్ని గాని, జీవితాన్ని గాని, మరణాన్ని గాని యిష్టపడలేదు. చాలాసేపు వారిరివురి మధ్య సంభాషణ జరిగింది. రాజు తన నిర్ణయానికే కట్టుబడ్డాడు. స్వాతంత్ర్యసంరక్షణకై యుద్ధం చేయటానికే సంకల్పించాడు. మద్రాస్ (సెంధీ) ఆరకాట్ (ఆయకడి) మహీశూర మొదలైన ప్రదేశములనుండి కూడా స్వాతంత్ర్యప్రియులు రాసాగిరి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

मद्रास (सौन्दी) आरकाट (आयकडि) महीशूर इत्यादि प्रदेशेभ्य अपि स्वायत्तप्रियाः सुरपुरमागताः।

असमीचीनराजकीयपरिस्थितौ कृतानां सन्धिविग्रहाणां नाहं बाध्यः इति राजा मेने। यशो वा मृत्युर्वेति तस्य महामनसः सुदृढाभिप्रायः।

सङ्क्रुद्धा रुष्टा जना राजदूतं हन्तुमुद्युक्ताः। राजा तान् राजधर्मज्ञो "राजदूतो न वध्य" इति निवारयामास। क्यांबलरं स्वस्थानं सुरक्षितं प्रेषयामास च।

विमुक्तः सः लिङ्गसुगूरस्थसैन्यसहायमाप। क्रि.श. 1858 तमे वर्षे फेब्रवरीमासे सप्तमदिनाङ्के लिङ्गसुगूरस्थं सर्वं सेनाबलम् आनीय सुरपुरसमीपमागत्य गिरिगह्वरेषु न्यवसत्। सेनानी आर्थरविण्डह्यं स्वसैन्येन साकं कण्टकोपलरहिते विस्तारप्रदेशे निवासः क्षेमकर इति मन्यमानस्तथैवाकरोत्।

ప్రతికూల పరిస్థితులలో చేయబడ్డ సంధివిగ్రహాలకు నేను బాధ్యుణ్ణి కాను అని రాజు తలపోసెను. చావో యశస్సో కలుగగలదని దొడ్డ మనస్సు గల రాజు అభిప్రాయపడ్డాడు. కుపితులు రోషావిష్టులు అయిన ప్రజలు దూతను చంప ప్రయత్నించారు. రాజదూతను చంపరాదని రాజధర్మజ్ఞుడైన రాజు వారిని నివారించాడు. క్యాంబల్ ను స్వస్థలానికి సురక్షితంగా పంపివేసెను. విముక్తుడైన ఆతడు లింగసుగూరునందలి సైన్యసహాయమును పొందెను. క్రీ.శ. 1858 వ సంవత్సరములో ఫిబ్రవరి నెలలో ఏడవ తారీఖున లింగసుగూరు నందలి సేనాబలాన్నంతటినీ తెచ్చి సురపురము దగ్గరికి వచ్చి కొండగుహలలో నివసించెను. 'ఆర్థర్ విండ్ హ్యాం' తన సైన్యంతో ముళ్ళు, రాళ్ళురప్పలు లేని విశాలభూమియందు నివాసము క్షేమకరమని తలచి అట్లే ఆచరించెను.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

-अनिवार्यमभूद्युद्धम्-

स्वनेतृत्व एव सुरपुरमहाशूराणां सैन्यबलेन साकं रात्रौ अरबैः रोहिलैश्चेतरमित्रसैनिकैः योधैः विण्डह्यामसैन्येन युद्धमकरोत् महावीरो राजा। गणनातीता युद्धे मृताः व्रणिताश्च। नायकस्य प्रवर्धमानं महोत्साहपूरितं सैन्यबलं वीक्षमाणो भयभीतः। यतः तस्य महद्बलं नष्टम्। देवदुर्गे निवसन्तं करनलह्यूसं प्रति शीघ्रमेव सन्देशं प्रेषितवान्। सुरपुरात् देवदुर्गो द्वादशमैलदूरेऽस्ति। अन्येद्युरेव प्रातः करनलसैन्यं सुरपुरवेङ्कटनायकस्य दायादसहायेन विण्डह्यामसैन्यममिलत्।

अतिभयङ्करं यमराष्ट्रविवर्धनजन्यमारभत। राजा स्वयं नेता भूत्वा पराक्रमेण युध्यमानः स्वसैन्यप्रोत्साहनकारणं बभूव। मद्रास् अश्वारोहिणां ब्रिटिषसैन्यस्य क्यापटनन्यूबेरी, नायकनिशितखड्गस्य प्रथमाहुतिरभूत्। तस्य सहायकः महावीरः स्टिवर्ड नामा व्रणितो भूमौ पपात ममार च। शतृसैन्यं

- యుద్ధము అనివార్యమయ్యెను -

మహావీరుడైన రాజు తన నేతృత్వంలోనే సురపురమహాశూరుల సైన్యబలముతో రాత్రియందు అరబ్బులతో, రోహిలులతో మిత్రసైనికులయిన యోధులతో కలిసి విండ్ హ్యామ్ సైన్యముతో తలపడెను. లెక్కలేనంతమంది చనిపోయారు. పెక్కురు గాయాల పాలయ్యారు. నాయకుని అంతకంతకూ పెరుగుతున్న చాలా ఉత్సాహపూర్ణసైన్యబలాన్ని చూచి భయ భీతుడయ్యాడు. అతడి బలగం చాలా నశించింది. దేవదుర్గమందు నివసిస్తూన్న కర్నల్ హ్యూస్ కు తొందరగా సందేశాన్ని పంపించాడు. సురపురమునుండి దేవదుర్గము పన్నెండు మైళ్ళ దూరములోనున్నది. మరునాడు ప్రొద్దున్నే కర్నల్ సైన్యం సురపుర వేంకటనాయకుని దాయాదుని సహాయంతో విండ్ హ్యామ్ సైన్యమును కలుసుకున్నది. యమరాష్ట్రము వర్ధిల్లునట్లుగా భయంకరమైన యుద్ధము సంభవించింది. రాజు స్వయంగా నాయకుడై పరాక్రమముతో యుద్ధము చేస్తూ తన

In Public domain. Digitization Muthulakshmi Research Academy

हतमिवासीत्। द्वौ आङ्ग्लसैन्याधिकारिणौ विकृतौ मृतौ च। माकिं शतृसैन्यं पलायितम्। तद्दिवसविजयोत्साहसन्तुष्टाः नायकसैनिकाः। सहायकाश्च गिरीनारुह्य दुर्गं प्राविशन्।

अधुनापि रुक्मापुरे क्यापटन् जार्जन्यूबेरीसेनापतेः समाधिः दृश्यते। समधिभित्तौ फलके तस्याभिधानं युद्धे तन्मृतिदिनं लिखितं च दृश्यते।

निसर्गतः गिरीणां मध्ये स्थितं सुरपुरदुर्गम् अभेद्यम् अप्रधुर्ष्यमासीत्। भद्रस्थानानाम् अभेद्यदुर्गप्राकाराणां संरक्षणाय पर्याप्तं रक्षणसैन्यमासीत्। दुर्गभित्तीनां समीपे मार्गः दुस्तरः दुर्गमश्च। अतः आङ्ग्लाः पुनः तूर्णमेव नायुध्यन्त। कश्चित् कालविलम्बमकुर्वन्। नाम्नः करनलमालकं सेनापतेः मुख्यसैन्यागमनं यावत् प्रतीक्षमाणा आसन्। सुरपुरपश्चिमसीम्नि स्थिताय

సైన్యానికి ప్రేరేపకుడైనాడు. మద్రాస్ అశ్వారోహుల బ్రిటిషు సైన్యపు 'క్యాప్టన్ న్యూబెరీ' నాయకుని పదునైన కత్తికి ప్రథమాహుతి అయ్యాడు. అతడి సహాయకుడు మహావీరుడు 'స్టువర్డ్' అనునతడు గాయాలతో భూమిపై పడి మరణించాడు. శతృసైన్యము హతమయినట్లుండెను. ఇద్దరు ఆంగ్లాధికారులు నరుకబడి చంపబడ్డారు. శతృసైన్యము పారిపోయింది. ఆ రోజు విజయోత్సాహంతో సంతుష్టులైన నాయకసైనికులు సహాయకులు కొండలనెక్కి దుర్గాన్ని వశపర్చుకున్నారు.

ఈనాటికీ రుక్మాపురంలో క్యాప్టన్ జార్జ్ న్యూబెరీ సేనాపతి సమాధి కనిపించును. సమాధి గోడపై చెక్కిన అతడి పేరు యుద్ధమందు అతడు చనిపోయిన తారీఖు కనిపించును.

సహజంగా కొండలనడుమనున్న సురపురదుర్గము అభేద్యము, చేరజాలనిదిగానుండెను. సురక్షితస్థానములైన అభేద్యదుర్గప్రాకారముల సంరక్షణకై తగిన సైన్యముండెను. దుర్గపు గోడల దగ్గరి తోవ దాటరానిది చేరలేనిదిగానుండెను. అందువల్ల ఆంగ్లేయులు తిరిగి వెంటనే యుద్ధమునకు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

तत्सैन्याय सन्देशः प्रेषितोऽभवत् क्षिप्रागमनाय।

इयानतीव बृहत्सैन्यसङ्ग्रहः सुरपुरमाक्रम्य दुर्गं भित्वा प्रवेष्टुं कृतसङ्कल्पः।

–रहस्यसमालोचना महान् विश्वासघातः मोसश्च–

प्रथमदिवससङ्ग्रामविजयसञ्जातकुतूहलाः सुरपुरभटा आसन्। चारैः राजा सर्वं क्रियमाणम् आङ्ग्लप्रयत्नं विदित्वा अभिमानिनः स्वातन्त्र्यप्रियान् आप्तान् सेनानायकान् चाहूय रहसि समालोचनामकरोत्।

अद्यतने सङ्ग्रामे शत्रवः पराजिता इव ते कूटयुद्धनिपुणा युद्धादद्यव्यरमन्निति अस्माभिस्तूष्णीं न भवितव्यमेव। आदावेव शात्रवं सैन्यं बृहदस्ति। युष्माभिः महाबलैः साहसिकैः तत्सैन्यं पराजितमिव। सर्वतः तेषां सैन्यानि आगमिष्यन्त्येव। भवतः किञ्चित् प्रष्टुमिच्छामि

పూనుకోలేదు. కొంత ఆలస్యము చేసారు. 'కర్నల్ మాలక్' సేనాపతి ముఖ్యసైన్యరాకకై వేచిచూసారు.

సురపురపు పడమటి సీమనందున్న ఆ సైన్యమును వెంటనే బయలుదేరి రావలసినదిగా సందేశము పంపబడినది. చాలా పెద్ద సైన్యము సురపురమునాక్రమించి దుర్గాన్ని భేదించి ప్రవేశించుటకు సంకల్పించింది.

- రహస్యసమాలోచనము-విశ్వాసఘాతము-మోసము -

మొదటిరోజు యుద్ధము యొక్క విజయము వలన సురపుర భటులు కుతూహలము కలిగినవారైరి. గూఢచారులద్వారా ఆంగ్లేయులు చేస్తున్న ప్రయత్నములనెరిగి అభిమానవంతులు స్వాతంత్ర్యప్రియులు, ఆప్తులు అయిన సేనానాయకులను పిలిచి రహస్యంగా మంతనాలను జరిపెను. నేటి యుద్ధంలో పరాజితులైన శత్రువులు కూటయుద్ధనిపుణులు, యుద్ధమును విరమించారని మనము ఊరకనే ఉండరాదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

अमात्याः – महाराजः आज्ञापयितुमर्हति।

राजा – यूयं प्रमाणम् । पर्याप्तं वा एतदस्माकं सैन्यं अहोस्वित् अधिकबलस्यावश्यकता इष्यते?

अमात्यः – अधिकस्याधिकं फलं ननु।

कश्चित् – महाराज! इह सर्वे युद्धनीतिविशारदाः सर्वेऽनुभवशालिनः। ह्यस्तनसङ्ग्रामे अस्मत्सैन्यमपि स्वर्गतम्। विजयः सम्पादित एव भवन्नेतृत्वे। वयं न पास्पर्धिनः परं केवलं स्वातन्त्र्याधिदेवताऽर्चकास्सेवकाश्च। नस्सर्वेषां रक्ततर्पणमपि पर्याप्तं न भवेत् सङ्ग्रामे। न चिन्तयामो वयं जयापजयौ। गोसलवंशीयानां महावीराणां पारम्परीयस्वातन्त्र्यानलनिर्वापणं न भवेत् कदापि। अस्मदनन्तरमपि स्वातन्त्र्यप्रियता जनानानन्दयतु सदा सिञ्चत्वानन्दजलम्। धिक्

పైగా శత్రుసైన్యము చాలా పెద్దది. మహాబలవంతులైన సాహసికులైన మీ చేత శత్రుసైన్యము ఓడింపబడినట్లేయున్నది. అన్ని వైపులనుండి వారి సైన్యములు తప్పక రాగలవు. మిమ్ములను కొంచెం అడగాలని వుంది.
'అమాత్యులు- మహారాజుల యాజ్ఞ.

రాజా – మీరే ప్రమాణము. మన యీ బలగము చాలినంతగా వుందా? లేక యింకా బలగము కావలసి యున్నదా?

అమాత్యుడు – ఎక్కువుంటే ఎక్కువ ఫలితము కదా!

ఒకవ్యక్తి - మహారాజ! ఇక్కడ అందరూ యుద్ధనీతి విశారదులు. అందరును అనుభవశాలురు. నిన్నటి యుద్ధంలో మన సైన్యము కూడా స్వర్గమును పొందినది. మీ నేతృత్వంలో విజయము లభించింది. మనము శత్రువులము కాము. కాని కేవలం స్వాతంత్ర్యాధి దేవత యొక్క అర్చకులము. సేవకులమును. యుద్ధమునందు మనందరి రక్తతర్పణము కూడా

पराधीनताम्। स्वातन्त्र्यहीनजीवनमेव दुर्मरणम्। भवादृशस्वातन्त्र्यप्रियस्य पुरतः स्थिता वयमतीव धन्याः।

अपरोऽमात्यः – प्रभो! दशवर्षपर्यन्तं तैलरेण विनीतः पाश्चात्यराजकीयनीतिज्ञो भवान्। आङ्ग्लानामुद्दिष्टाभिप्रायमपि सम्यक् जानात्येव। तेषाम् आक्रमणनीतिरपि दिनमणिप्रकाशवत् सुव्यक्ता। समस्तभरतखण्डे भवानेव तेषां न वशीभूतः स्वातन्त्र्यप्रियः। अतः कथं ते भवत्स्वातन्त्र्यं सहेरन्। तेषां बलमद्भुतम्। निजामोऽस्माकं प्रथमशत्रुः। पराधीनतायामेवात्मगौरवं तस्य। तस्य सहायेनैवेते उत्साहिताः। अद्यास्माकं प्राप्तः महान् स्वातन्त्र्यातङ्कः कथमपि निरस्तो भवितव्य एव पूर्वेषां गोसलमहाप्रभूणां गौरवरक्षणाय।

సరిపోకపోవచ్చు. జయాపజయముల గూర్చి ఆలోచించము. మహావీరులైన గోసలవంశీయుల పరంపరాగత స్వాతంత్ర్యాగ్ని ఎన్నడును ఆరిపోరాదు. మన తదుపరి కూడా స్వాతంత్ర్యప్రియత్వం జనులను ఎల్లప్పుడు ఆనందింపజేయును గాక. ఆనందజలము వారిని తడుపును గాక. పరాధీనతకు ధిక్కారము. స్వాతంత్ర్యహీనజీవనమే మరణము. మీవంటి స్వాతంత్ర్యప్రియుల ముందు నిలుచున్న మేము చాలా ధన్యులము.

మరియొక అమాత్యుడు - ప్రభూ! పది సంవత్సరముల పాటు టేలర్ చేత పెంచబడ్డావు. పాశ్చాత్యరాజకీయ నీతిజ్ఞుడవు. ఆంగ్లేయుల అభిప్రాయమును బహు చక్కగానెరిగినవాడవు. వారి ఆక్రమణనీతి కూడా సూర్యకాంతివోలె తేటతెల్లమే. మొత్తం భరతఖండంలో స్వాతంత్ర్యప్రియుడవైన నీవే వారికి వశుడవు కాలేదు. అందువల్ల నీ స్వాతంత్ర్యాన్ని వారెట్లు సహించగలరు? వారి బలము అద్భుతము నిజాము మనకు మొదటి శత్రువు. పరాధీనతయందే అతడికి ఆత్మగౌరవము. అతడి సహాయముతోనే వీరు ఉత్సాహపరచబడ్డారు. నేడు మనకు ఎదురైన పెద్ద గొప్ప స్వాతంత్ర్యాందోళనము పూర్వీకులైన గోసలమహాప్రభువుల గౌరవరక్షణకై ఎట్లైనను అణిచివేయబడవలయును.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

राजा – (गम्भीरमुखमुद्रस्स्न्) यशस्विनी मम माता रुष्टा एकदा मह्यमकथयत् "गोसलवंशीयोऽसि आत्मानं किं न जानीषे" इति। अद्यात्मानं वेत्तुं शोभनः समयः सम्प्राप्तः भवत्सन्निधाने। (इष्टदेवं वेणुगोपालं स्मृत्वा) प्रतिजानामि आत्मार्पणमपि कृत्वा तेषां गौरवरक्षणभारं वक्ष्यामि।

केचित् – धन्या वयं जीवामः अमृतमयीं वाणीं शृणुमः।

सर्वे – (शनैः) जयतु जयतु महाराजः गजगण्डभेरुण्डश्रीमन्तबलवन्तबहरीबहादुरः श्रीराजावेङ्कटनायकः।

राजा (कार्तज्ञं सूचयन्) राज्यस्वातन्त्र्यभारः भवत्सु निक्षिप्तः। अहं भवदाज्ञानुवर्ती।

రాజా – (గంభీర ముఖ ముద్ర తోడ) కీర్తివంతురాలైన నా తల్లి రోషంతో ఒకనాడిట్లు పలికింది. గోసలవంశీయుడవని నిన్నేల గుర్తించకున్నావు? అని. నేడు నన్ను నేను యెరుగుటకు తగిన సమయము మీ సన్నిధానంలో లభించింది. (ఇష్ట దేవతైన వేణుగోపాలుని స్మరించి) ఆత్మార్పణము చేసైనా నా పూర్వీకుల గౌరవరక్షణభారాన్ని మోస్తానని ప్రతినబూనెదను.

కొందరు సభ్యులు – ధన్యులమైన మేము జీవింతము. అమృతమయవాణిని విందుము.

సభ్యులందరు – మహారాజు గజగండ భేరుండ శ్రీమంత బలవంత బహరీ బహాదూర్ శ్రీరాజా వేంకటనాయకుడు జయించుగాక!

రాజా- (కృతజ్ఞతను తెలుపుతూ) రాజ్యస్వాతంత్ర్యభారము మీ పైనుంచబడింది. నేను మీ యాజ్ఞను పాలించువాడను.

सर्वे - को नु राजा एवं वदति। दीयतामाज्ञा गोसलान्वयरत्नदीप! स्वातन्त्र्यसर्वस्व!

राजा - शतृभिरविदित एव अतिशीघ्रम् अधिकसैन्यसङ्ग्रहं कर्तुं कोऽर्हति। स्वातन्त्र्याभिमानी इहागच्छतु।

केचित् - वयं सर्वेऽपि भवदाज्ञानुवर्तिनः। परमतिक्लिष्टपरिस्थितिरस्ति। दुर्गरक्षणे नगररक्षणे कोशरक्षणे सैन्यरक्षणे प्रजासान्त्वने च चारचक्षुषा अस्माभिर्निर्दिष्टकार्यं निर्वर्तितव्यमस्ति। अस्माभिः बहु जागरूका(जागरूकैः) भवितव्यम् एव। इतः परं भवान् प्रमाणम्।

कश्चित् वृद्धः - (ईषत् कम्पमानः) महाप्रभो अनेकवारम् अहम् इतः पूर्वमपि राजशासनं शिरसि धृत्वा हैद्राबादनगरं गतवान्। तत्र अरबाणां रोहिलानां नेता

సభ్యులు - ఏ రాజిట్లు పలుకును! గోసలవంశ రత్నదీపమా! స్వాతంత్ర్యసర్వస్వమా! యాజ్ఞనిమ్ము.

రాజా - శత్రువులకు తెలియకుండా చాలా తొందరగా సైన్యాన్ని సేకరించటానికి యెవడు సమర్థుడు? స్వాతంత్ర్యాభిమాని అయినవాడు ఇక్కడకు రాగలడు.

కొందరు సభ్యులు - మేమందరమూ మీ యాజ్ఞాపాలకులము. కాని చాలా క్లిష్టపరిస్థితి ఉంది. దుర్గరక్షణయందు, నగరరక్షణయందు, కోశరక్షణయందు, సైన్యరక్షణయందు, ప్రజలను ఊరడించుటయందు గూఢచారుల సహాయముతోడ నిర్దేశింపబడిన కార్యాన్ని చేయాలి. మనము జాగరూకులమై యుండవలయును. తదుపరి మీరే ప్రమాణము.

ఒకానొక ముదుసలి - (కొంచెం వణుకుచూ) మహాప్రభో! చాలాసార్లు నేను యింతకు మునుపు కూడా రాజాజ్ఞను శిరస్సున దాల్చి హైద్రాబాదు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

सुपरिचितः। स एव सैन्यं प्रेषितवाननेकवारम्। तत्रापि बहवः आङ्ग्लविरुद्धाः सन्ति। स नेता भवन्तं बहु मन्यते।

राजा – तर्हि त्वमेव गच्छातिशीघ्रं पर्याप्तं सैन्यमानय।

वृद्धः - महाप्रभो याचे प्राणरक्षाम्। क्षम्यताम्। भवत्तातपादस्य महाराजस्य कृष्णनायकस्यापि सेवकोऽहम्। तेन प्रभुणा साकं हैद्राबादतः सुरपुरमागतः। तदा प्रभृति एष दासः सेवकोऽस्ति। वृद्धोऽहम्। युद्धे प्राणान् त्यक्ष्यामि। अन्नऋणविमुक्तो भविष्यामि। क्षम्यतां पुनः। कृपया रणरङ्गे भवतः कृते प्राणार्पणं कर्तुं मेऽस्तु मङ्गलावसरः।

सर्वे आश्चर्यान्विता अभूवन्।

నగరానికి వెళ్ళియుంటిని. అక్కడ అరబ్బుల, రోహిలుల నాయకుడు సుపరిచితుడు. అతడే పలుమార్లు సైన్యాన్ని పంపించాడు. అక్కడ కూడా చాలామంది ఆంగ్లవిరోధులున్నారు. ఆ నాయకుడు మిమ్ము చాలా గౌరవిస్తాడు.

రాజా – అయితే నీవే వెళ్ళి చాలా తొందరగా చాలినంత సైన్యాన్ని తెమ్ము.

ముదుసలి. - మహాప్రభో! ప్రాణరక్షణను కోరెదను. మీ తండ్రిగారైన మహారాజు కృష్ణనాయకులవారి సేవకుణ్ణి. ఆ ప్రభువులతో కలిసి హైద్రాబాదు నుండి సురపురానికి వచ్చాను. అప్పటి నుండి ఈ దాసుడు సేవకుడై యున్నాడు. నేను వృద్ధుణ్ణి. యుద్ధమందు ప్రాణాలను విడుస్తాను. ఇచ్చట సేవించిన అన్నానికి బదులుగా ఋణాన్ని తీర్చుకుంటాను. దయతో రణరంగమందు మీ కొరకు ప్రాణాలర్పించుటకు నాకు శుభప్రదమైన అవకాశాన్ని కలుగజేయండి.

అందరూ చకితులయ్యారు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

राजा - भवतामभिप्रायानुसारेणाधिकबलमनिवार्यम्। आस्तां नाम। सभा विसर्जिता भवतु। अविलम्बितं गच्छन्तु भवन्तः। स्वकार्यतत्परा भवन्तु।

यथाज्ञापयति महाराजः।

झटिति राजा केवलं द्वे आप्तमित्रे मुख्यामात्यं चान्तःपुरमाकारयत् अतिरहसि। सर्वे वर्णतर्णिकायामुपविष्टाः।

राजा - यूयं मम प्राणसमानाः वृद्धाः पूज्याश्चानुभवशालिनः। एतत् महदनिवार्यं कर्मातिनिगूढं कार्यमेव। अहमेव निभृतं हैद्राबादनगरं गमिष्यामि। अस्य दिनस्य पञ्चमे वा षष्ठे दिने आगमिष्यामि। तावत्पर्यन्तमविश्रान्तं युद्धचेष्टा भवितव्या एव। युष्माभिरेव स्वातन्त्र्यरक्षणम्। भूयसा वचसा किम्? रहस्यमपि एतत् वेत्तुं न प्रभवेत्।

రాజా - మీ అభిప్రాయము ప్రకారం అధికబలము అనివార్యము. అట్లే కానిండు. సభ ముగియబడుగాక! మీరందరూ ఆలస్యం చేయకుండా వెళ్ళుడు. మీ మీ పనులలో నిమగ్నులు కండి.

అందరూ - మీ యాజ్ఞ మహారాజా!

వెంటనే రాజు కేవలం యిద్దరు ఆప్తమిత్రులను, ముఖ్య అమాత్యుణ్ణి అంతఃపురమునకు రహస్యంగా పిలిపించాడు.

అందరూ ఆసీనులయ్యారు.

రాజా - మీరు నాకు ప్రాణసములు. వృద్ధులు, పూజ్యులు, అనుభవశీలురు. ఈ అనివార్యకార్యాన్ని చాలా గోప్యంగా నిర్వర్తించాలి. నేనే రహస్యంగా హైద్రాబాదు నగరానికి వెళతాను. ఈ రోజు నుండి ఐదవరోజో ఆరవరోజో తిరిగి వస్తాను. అప్పటి వరకు యుద్ధము విరామము లేకుండా జరుగుతూనే ఉండాలి. మీ చేతనే స్వాతంత్ర్యము రక్షింపబడాలి. వేయి మాటలేల? రహస్యము కూడా దీన్ని తెలుసుకోరాదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

आरुह्याश्वम् अस्मद्युद्धभूमिं गमिष्यामि। सर्वत्र सञ्चरिष्यामि। रहस्यस्थानानि गुल्मानि दुर्गाणि च द्रक्ष्यामि सायंकालं यावत्। सर्वेषां अस्मज्जनानां दृष्टिपथे भविष्यामि। दीपाराधनानन्तरं कैश्चित् विश्वासार्हैः रहस्यमार्गेण निर्गमिष्यामि पुनरागमनाय द्राक्।

मुख्यामात्यः पर्यश्रुरभवत्। मित्राणि अभयवचनं ददुः ऊचुश्च श्रीवेणुगोपालो रक्षतु भवन्तम्।

राजा – सर्वान् पातु भगवान्। अस्मत्स्वातन्त्र्यं विलसतु।

–युद्धभूमौ वेङ्कटनायकः–

अकाण्डे राजा युद्धभूमौ दृष्टः। अश्वाध्यक्षस्त्वरितमुपस्थितः। प्रणिपत्य तस्थौ।

राजा – का वार्ता?

గుర్రాన్నెక్కి మన యుద్ధభూమికి వెళ్ళెదను. అంతటా తిరుగుతాను. సాయంకాలం వరకు రహస్యస్థానాల్ని, పొదల్ని, దుర్గాల్ని చూస్తాను. మన ప్రజలందరి దృష్టిలో పడతాను. దీపారాధన తరువాత విశ్వాసపాత్రులైన కొందరితో రహస్యమార్గములో బయలుదేరి వెళతాను. తిరిగి తొందరలో వస్తాను.

ముఖ్య అమాత్యుడు కన్నీటిపర్యంతమయ్యాడు. మిత్రులు అభయవచనాన్నిచ్చారు. మిమ్ము శ్రీ వేణుగోపాలుడు రక్షించును గాక!

రాజు – భగవంతుడు అందర్నీ రక్షించుగాక! మన స్వాతంత్ర్యము విలసిల్లును గాక!

- యుద్ధభూమి యందు వేంకటనాయకుడు -

వేళ కాని వేళలో యుద్ధభూమి యందు రాజు ప్రత్యక్షమయ్యెను. అశ్వాధ్యక్షుడు తొందరగా రాజుని సమీపించెను. నమస్కరించి నిలచెను.

अश्वाध्यक्षः – सर्वं शोभनम्।

राजा – समाहितमना जागरूको भव।

अश्वाध्यक्षः – यथाज्ञापयति प्रभुः। प्राच्यां दिशि सुसज्जितं सैन्यं दृष्ट्वा विनम्रं सेनाध्यक्षं निद्राहारं त्यक्त्वापि स्वकार्यं कुरु। जागरूको भव। को विशेषः?

बलाध्यक्षः – अधुनैव भीमरायः एतेन मार्गेण अश्वारूढो गतः।

राजा – कुत्र गतः?

बलाध्यक्षः – न जाने महाराज!

राजा (किञ्चित् विचिन्त्य) आगते तस्मिन् बन्धने प्रक्षिप तम्। अन्यत्र गत्वा

రాజు – ఏమి వార్త?

అశ్వాధ్యక్షుడు – అంతా చక్కగానే ఉన్నది.

రాజు – మనస్సును అదుపులో ఉంచుకొని జాగ్రత్తగా మెలగు.

అశ్వాధ్యక్షుడు – రాజు గారి ఆజ్ఞ.

తూర్పుదిక్కున సిద్ధంగానున్న సైన్యాన్ని చూచి వినయవంతుడైన సేనాధ్యక్షుడితో పలికెను. నిద్రాహారాలు మానియైనను నీ పనిని చేయి. జాగ్రత్తగా మెలగు. ఇంకేమిటి విశేషము?

బలాధ్యక్షుడు – ఇప్పుడే భీమరాయడు ఈ తోవగుండా గుర్రాన్నెక్కి వెళ్ళాడు.

రాజు - ఎక్కడికెళ్ళాడు?

బలాధ్యక్షుడు – తెలియదు మహారాజ!

రాజు – (కొంచెమాలోచించి) అతడు రాగానే కారాగారంలో పడవెయ్యి. వేరే చోటికి వెళ్ళి రోహిలసైన్యాన్ని చూస్తూ చెప్పాడు. 'యుద్ధం పూర్తయ్యేవరకు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

रोहिलसैन्यं वीक्षमाणोऽकथयत् "युद्धसमाप्तिं यावत् मद्यपानं न सेवत(सेवस्व)।

पुनश्चापृच्छत् कश्चित् –

कुत्र तव वृद्धसेनापतिः?

सः (नत्वा) अन्नदातः "प्रार्थनां करोति।"

राजा – वद तं अति जागरूको(जागरूकेण) भूयतामिति। एवं सायंकालपर्यन्तम् अश्वारूढः समन्तात् युद्धरङ्गावेक्षक आसीत्।

अभूद्दीपाराधनम्।

सैन्यसङ्ग्रहणाय स्वातन्त्र्यरक्षायै च अन्तःपुरजनरक्षणं कृत्वा कैश्चिद्विश्वासार्हैः अश्वारोहैः मातृभूमिं सुरनगरीं वन्दमानः रहस्यमार्गेण निर्ययौ हैद्राबादसंस्थानं प्रति।

మద్యపానాన్ని చెయ్యవద్దు.'

తిరిగి మరియొకడ్ని ప్రశ్నించాడు. 'మీ వృద్ధ సేనాపతి ఎక్కడ?

నమస్కరించి 'అన్నదాతా! ప్రార్థన చేస్తున్నాడు.'

రాజు – అతడికి చెప్పు. చాలా జాగ్రత్తగా ఉండమని.

ఇలా సాయంకాలం వరకు అశ్వారూఢుడై అన్ని దిక్కులా యుద్ధరంగాన్ని వీక్షించాడు.

- దీపారాధన అయ్యింది -

అంతఃపురజనరక్షణను కల్పించి, కొంతమంది విశ్వాసపాత్రులైన అశ్వారూఢులతోడ మాతృభూమియైన సురపురానికి నమస్కరించి, సైన్యసంగ్రహణకై, స్వాతంత్ర్యరక్షణకై రహస్యమార్గములో హైద్రాబాదు సంస్థానానికి వెళ్ళాడు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

–दैवदुर्विलासः–

राजा सुरपुरात् बहिर्गतः। तस्य हैद्राबादसंस्थानप्रवेशपूर्वमेव स जाल्मो नीचो वृद्धः तत्र गत्वा सालारजङ्गं दृष्ट्वा तस्मै सर्वम् अकथयत् प्रख्यानमदाच्च "इहैव सुरपुरराजावेङ्कटनायको दृश्यते" इति।

–सर्वं हुतं भस्मनि–

आदितः परमद्वेषी निजामः आङ्ग्लसहायेन सुरपुरराजं पराजितं द्रष्टुम् इच्छन् आसीत्। केचित् तस्य समीपवर्तिनः अन्तरङ्गे आङ्ग्लसहायकाः छद्मवेषिणः सुरपुरसंस्थाने केषुचिदधिकारेषु नियुक्तास्सन्तः राज्ञि महाविश्वासं जनयन्तः तस्य गौरवपात्रं बभूवुः। ते छिद्रान्वेषिणः विश्वासमहाघातुकाः समयं प्रतीक्षमाणा आसन्। तेषु केचित् दुर्गेषु अधिकारिणः केचित् दुर्गरक्षकाः।

- విధి విలాసము -

రాజు సురపురము నుండి బయటకు వెడలెను. అతడు హైద్రాబాదు సంస్థానమును చేరుకోకమునుపే నీచుడు, మోసకారి అయిన వృద్ధుడు అక్కడికి వెళ్ళి సాలార్ జంగ్ ను దర్శించుకొని అతడికి అంతా వివరించాడు. 'సురపురరాజు వేంకటనాయకుడు ఇక్కడే వున్నాడు' అనియు తెలిపాడు.

- అంతా బూడిదలో పోసిన పన్నీరైంది -

మొదట్నించీ పరమద్వేషియైన నిజాము ఆంగ్లేయుల సహాయము తోడ సురపురరాజును పరాజితుణ్ణిగా చూడాలని ఉవ్విళ్ళూరుచుండెను. అతడి ఆప్తులు కొందరు ఆంగ్లేయుల సహాయకులును అయినవారు మారువేషంలో సురపురసంస్థానమందు కొన్ని అధికారాలయందు నియమింపబడి రాజు విశ్వాసాన్ని చూరగొంటూ అతడి గౌరవానికి పాత్రులయ్యారు. తప్పుల్ని వెదకేవారు, విశ్వాసఘాతకులు, అవకాశం

In Public domain. Digitization Muthulakshmi Research Academy

मृतस्य पिड्डनायकस्याप्यनुयायिनः संस्थानविरुद्धं तन्त्रं रचयन्त आसन्। स्वाधिकारेभ्यः प्रच्युताः केचित् आङ्ग्लसहायका अभूवन्।

तैलरसर्वकारसमये सुरपुरसंस्थानाय एकादशलक्षरूप्यकाणि निजामेनैव देयानीति निर्णयः कृत आसीत् ननु!

एष निर्णयः निजामस्यापमानकारणमासीत्। सन्दग्धसर्वावयव इव भारतस्वातन्त्र्यपरमद्वेषी मतमदान्धः आङ्ग्लहृन्मित्रं भूत्वा स्वमतस्वसंस्थानयोरेव भद्रतां चिकीर्षुः तेषां सालभञ्जिकावदवर्तत। रोहिलेषु अरबेषु च केचित् भटाः अन्तरङ्गे निजामपक्षपातिनः सुरपुरजनेषु अन्तःकलहान् विरचयन्तः समये प्राप्ते सर्वनाशं कर्तुमीहमानाः।

కోసం కాచుకొని కూర్చున్నవారిలో కొందరు దుర్గమందు అధికారులు, మరికొందరు దుర్గరక్షకులు. చనిపోయిన పిడ్డనాయకుని అనుచరులు కూడా సంస్థానానికి విరుద్ధంగా కుతంత్రాలను రచిస్తూ వుండేవారు. తమ అధికారాల్ని కోల్పోయిన మరికొందరు ఆంగ్లేయులకు సహాయకులుగానుండిరి.

టేలర్ పరిపాలనసమయంలో సురపురసంస్థానానికి పదకొండు లక్షలరూపాయలు నిజాము యీయవలయునని నిర్ణయించబడినది కదూ! ఈ నిర్ణయము నిజామునకు అవమానకారణమయ్యింది. అట్టుడికిన శరీరావయవములు కలవాడివలె భారత స్వాతంత్ర్య పరమద్వేషి, మతమదాంధుడు, ఆంగ్లేయుల ఆప్తమిత్రుడును అయి తన మతము తన సంస్థానముల భద్రతనే కోరుకుంటున్నవాడై, ఆంగ్లేయుల తోలుబొమ్మయైనుండెను. రోహిలులందు, అరబ్బులందు కొందరు భటులు అంతరంగమందు నిజాము పక్షపాతులై యుండి సురపురజనులమధ్య

चनबस्सप्पानुयायिनः केवलं धनार्जनपराः कुसीदकाः राजनीतिस्वातन्त्र्यादिमहोच्चध्येयबहुदूरा आङ्ग्लप्रभुत्वे स्वलाभोऽधिको भवेदिति मन्यमानाः शत्रूणां सहायका एव बभूवुः।

तैलरमतानुसारेण कोऽप्यधिकारी वेङ्कटनायकस्य हितैषी नासीत्। अथवा तेन तथा कारितमासीत्।

परं महाधीरधौरेयः स्वातन्त्र्यप्रियैः स्वजनैरन्यैश्च पूर्वपराजितैः संस्थानाधिपैः स्वातन्त्र्यरक्षणार्थमेव पवित्रयुद्धं कर्तुमियेष।

वेङ्कटनायकस्य निभृतं निर्गमनानन्तरं तज्ज्ञाः गोमुखव्याघ्राः द्वेषिणः स्वातन्त्र्यमहावृक्षछेत्तारः "राजा भीतः पलायित" इति मिथ्याप्रवादं प्राचारयन्।

అంతఃకలహములను సృష్టిస్తూ సమయము దొరకగానే అంతా నాశనము చేయటానికి వేచియున్నారు.

చనబసప్ప అనుచరులు కేవలము ధనార్జనపరులు, వడ్డీవ్యాపారులు, రాజనీతిస్వాతంత్ర్యాది గొప్ప ధ్యేయములకు దూరముగానున్నవారు, ఆంగ్లప్రభుత్వము హయాములోనే తమకు చాలా లాభమున్నదని భావించేవారు శతృవులకు సహాయకులైనారు.

టేలర్ అభిప్రాయాన్ననుసరించి ఏ అధికారి కూడా వేంకటనాయకుని శ్రేయోభిలాషి కాడు. లేదా టేలరే అలా మార్చియుండవచ్చు.

కాని మహాధీరుడు, స్వాతంత్ర్యప్రియులైన తన ప్రజలతోటి, మునుపు ఓడిపోయిన సంస్థానాధీశుల తోటి కలిసి స్వాతంత్ర్యరక్షణ కొరకే పవిత్రయుద్ధం చేయటానికి నిశ్చయించుకున్నాడు.

వేంకటనాయకుడు గుట్టుగా వెడలిన పిదప అది తెలిసిన వారు, గోముఖవ్యాఘ్రము వంటి వారు, ద్వేషించేవారు, స్వాతంత్ర్యమహావృక్షమును నరికేవారు 'రాజు భయపడ్డాడు, పారిపోయాడు' అని అబద్ధపు ప్రచారాన్ని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

तदसत्यम् आलर्कं विषमिव सर्वतः प्रसृतम्। स्वातन्त्र्ययोद्धारः विह्वला अभूवन्। तेषां संशीतिरजायत।

प्रदेशेभ्यः आगताः स्वातन्त्र्यवीराः विफलमनोरथा ददृशुः। नायकरहिता निर्विण्णाश्च। संस्थाने सर्वत्र कोलाहलः।

कश्चित् परमद्रोही स्वातन्त्र्यभित्तिभेत्ता कुटिलयुद्धनीतियुद्धपरैराङ्ग्लैः विजयानन्तरं त्वमेवाधिकारीति विश्वस्तः लज्जाविहीनः पापी मातृभूमिद्रोही दुर्भेद्यदुर्गमदुर्गरहस्यमार्गम् अदर्शयत् आङ्ग्लसैन्यप्रवेशाय। सैन्यप्रवेशसमय एव स पापी हतः। दुर्गरक्षका युध्यमानाः स्वर्गताः। अपावृतानि दुर्गद्वाराणि। रोहिल–अरबसैनिकाः आङ्ग्लसैन्यममिलन्। तैस्सह शत्रवः केनाप्यातङ्केन विना अभ्यन्तरं प्रविष्टाः।

చేసారు. పిచ్చికుక్క విషంలాగా ఆ వార్త అంతటా పాకిపోయింది. స్వాతంత్ర్యయోధులు విహ్వలురైరి. వారికి సందేహము కలిగింది. వేరే ప్రదేశములనుండి వచ్చిన స్వాతంత్ర్యవీరులు తీరని కోరికలు గల వారిగా కనిపించిరి. నాయకరహితులైరి. నిర్వీర్యులైరి. సంస్థానంలో అంతటా కోలాహలము.

విజయం లభించిన తరువాత నీవే అధికారివి అవుతావన్న ఆంగ్లేయుల మాటను నమ్మిన ఒకానొక ద్రోహి స్వాతంత్ర్యకుడ్యభేదకుడు, లజ్జావిహీనుడు, పాపాత్ముడు, మాతృభూమి ద్రోహియైనవాడు దుర్భేద్యమైన దుర్గమమైన దుర్గము యొక్క రహస్యమార్గమును ఆంగ్లేయులు చొరబడటానికి చూపించాడు. సైన్యము చొరబడే సమయంలోనే ఆ పాపాత్ముడు హతుడయ్యాడు. దుర్గరక్షకులు యుద్ధం చేస్తూ స్వర్గస్థులైరి. దుర్గద్వారాలు తెరువబడ్డాయి. రోహిల అరబ్బు సైనికులు ఆంగ్లసైనికులతో చేతులు కలిపారు. ఏ ఆటంకము లేకుండానే వారి తోటి కలిసి శత్రువులు లోపలికి చొరబడ్డారు.

–सम्पत्समृद्धं सुरपुरं विनष्टम्–

गुलिकास्त्रशस्त्रधारिणः सहस्रावधि शतृसैनिका संस्थानं प्रविश्य अनर्थमेव कर्तुमारभन्त। 'सर्वं समञ्जसं भूयात् युद्धे प्रीतौ च सर्वदा' इति आङ्ग्लन्यायानुसारं तेषाम् अनायासेन षड्यन्त्रेण च विजयं प्राप्तवताम् उच्छृङ्खलवर्तिनां कोऽप्यातङ्को नाभूत्। लुण्ठनमारभन्त। मारणमसह्यकरं राजगृहं भवनानि चान्तःपुरं प्रविश्यापारधनमपाहरन्। वित्तकोशाः स्वाधीनीकृताः। कियन्ति च माणकानि स्वर्णाभरणानि स्वर्णवज्रवैडूर्यराशयश्च शकटेषु मद्रास–आङ्ग्लवित्तकोशं प्रापिताः। सर्वमुल्लोलकल्लोलम्। बहुदिनपर्यन्तं विध्वंसनकार्यं प्रावर्तत। सर्वत्र कोलाहलः। नगरवैभवं विनष्टं भस्मीकृतम्। धनाढ्याः सम्पादितं धनं विसृज्य विसृज्य येन केनापि प्रकारेण प्राणरक्षणं चक्रुः।

-సంపద సమృద్ధులతో విలసిల్లుతున్న సురపురము నాశనము చెందింది -

గులికాస్త్రములను, శస్త్రములను ధరించిన వేలకొలది శత్రుసైనికులు సంస్థానమందు చొరబడి విధ్వంసమొనరించసాగిరి. యుద్ధమందు, ప్రీతియందు ఎల్లప్పుడూ అంతా చక్కగానుండవలయునన్న ఆంగ్లేయుల న్యాయాన్ని అనుసరించి అనాయాసంగా, షడ్యంత్రముతో విజయమును పొందిన విశృంఖలముగా ప్రవర్తించేవారికి ఎదురేలేకపోయినది. సహింపరాని మారణకాండ సృష్టించబడింది. రాజగృహాన్ని, భవనాలను, అంతఃపురములను ప్రవేశించి డబ్బును దోచుకున్నారు. కోశాగారాలను వశపరచుకున్నారు. మాణకాలకొద్ది స్వర్ణాభరణాలు, వజ్రవైఢూర్యరాశులు బండ్లలో మద్రాసు ఆంగ్లకోశాగారానికి తరలించబడ్డాయి. అంతా అల్లకల్లోలమే. చాలా రోజులపాటు విధ్వంసకాండ చెలరేగింది. అంతటా కోలాహలమే. నగరవైభవము నాశనమయ్యింది. బూడిదపాలైంది. కూడబెట్టిన డబ్బును వదిలిపెట్టి ధనవంతులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని పారిపోయిరి. భార్యాబిడ్డలతో కొందరు గుహలనాశ్రయించారు. కొంతమంది దారిలోనే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

गुहाश्रिताः केचित् पत्नीपुत्रादिभिः। केचिन्मार्गे मृता हताश्च। मतमदान्धाः चतसृषु दिक्षु स्थितान् देवालयान् भित्त्वा अर्चकान् असह्यरीत्या हत्वा तत्स्थलेषु स्वप्रार्थनालयान् अरचयन्। बह्वयः स्त्रियः अनूढाभिः पुत्रीभिः तटाकेषु वापीषु कूपेषु च पेतुः।

जनान् भाययित्वा मूढान् स्वमते परिवर्तितान् कर्तुं प्रारभन्त बधिरदेवभक्ताः। बृहद्गोपालस्वामिमन्दिरे सर्वामूल्याभरणालङ्कारैर्भूषितं कान्तिहीनमकुर्वन्। मूलविग्रहो भिन्नश्चासीत्। उत्सवविग्रहा इतस्ततस्तटाकेषु प्रास्ताः।

स्वामिपुष्करिणीं मलिनीं चक्रुः। गोपुरं परितः अलङ्कारमूर्तयो विध्वंसिताः। षण्मासपर्यन्तं सैनिका देवालयेषु स्थिताः। ते गोवधशाला बभूवुश्च। महापण्डितानां कवीनां कलाभिमानिनां गृहाणि वशीकृतानि निवासाय।

మరణించిరి. మరికొందరు చంపబడ్డారు. నలుదిక్కులా ఉన్న దేవాలయాలను పడగొట్టి అర్చకులను భరింపరాని విధంగా హతమార్చారు. వాటి స్థానాలలో తమ ప్రార్థనాలయాలను నిర్మించారు. చాలా మంది ఆడవారు పెళ్ళికాని తమ కూతుళ్ళతో కలిసి చెరువుల్లో, బావుల్లో, నూతుల్లో ఆత్మార్పణము చేసుకున్నారు. బధిరదేవభక్తులు మూఢులైన జనాల్ని భయపెట్టి తమ మతంలోకి మార్చుకొనేటట్లు చేయనారంభించారు. అమూల్యాభరణములతో అలంకరింపబడిన గోపాలమందిరము కాంతిహీనమయ్యింది. మూలవిగ్రహము ముక్కలయ్యింది. ఉత్సవవిగ్రహాలు చెరువుపాలయ్యాయి. స్వామిపుష్కరిణి అపవిత్రమయ్యింది. గోపురం చుట్టూ వున్న అలంకారమూర్తులు ముక్కలుచెక్కలయ్యాయి. ఆరునెలల పాటు సైనికులు గుళ్ళలో తిష్ఠవేశారు. అవి గోవధశాలలైనవి. మహాపండితుల, కవుల, కళాభిమానుల ఇళ్ళు ఆక్రమించబడ్డాయి. శ్లేషయమకచక్రవర్తులైన

विदुषां श्लेषयमकचक्रवर्तिनां बहुग्रन्थकर्तॄणां राजगुरूणां गृहेषु बहवस्तालपत्रकोशाः विसृष्टाश्चासन्। तेषु केचित् प्राचीनाः केचिदत्रैव सुरपुरे रचिताः गैर्वाण्यां लिखिताश्च।

सैनिकानां चुल्लीषु केचित् दग्धाः केचित् अर्धदग्धाः केचित् किञ्चित् किञ्चिद्दग्धाः। दैववशात् कश्चित् साहित्याभिमानी संस्कृतज्ञः आङ्ग्लसैनिकान् भर्त्सयित्वा अर्धदग्धान् किञ्चित् दग्धान् अवशिष्टकोशाँश्च सङ्गृह्य अतिजागरूको भूत्वा मद्रासनगरं प्रेषयामास।

"कार्तज्ञं समर्पितं भवति तस्मै"।

अष्टादश च द्विसप्तति संवत्सरपर्यन्तं सुरपुरमाङ्ग्लसर्वकाराधीनम् आसीत्। अनन्तरं भारतमातुः सम्पूर्णं स्वराज्याधिगमं यावत् निजामसर्वकारस्य "सर्फेखास" अभवत्। अनन्तरं कर्णाटके विलीनमभूच्च।

విద్వాంసుల, బహుగ్రంథకర్తలైన రాజగురువుల ఇళ్ళయందు చాలా తాళపత్రకోశాలు వదిలివేయబడ్డాయి. వాటిలో కొన్ని చాలా పాతవి కాగా, మరికొన్ని ఇక్కడే సురపురమందు సంస్కృతభాషలో రచించబడ్డాయి.

సైనికుల పొయ్యిల్లో కొన్ని పూర్తిగా కాల్చబడ్డాయి. కొన్ని సగం కాలిపోయాయి. అదృష్టం కొలది సాహిత్యాభిమాని సంస్కృతజ్ఞుడు అయిన ఒక వ్యక్తి ఆంగ్లసైనికులను బెదిరించి సగం కాలిపోయినవాటిని కొంతమేరకు కాలిపోయినవాటిని, మిగిలిన తాళపత్రకోశాలను సంగ్రహించి చాలా జాగ్రత్తగా మద్రాసునగరానికి పంపివైచెను. అతడికి కృతజ్ఞతలు. క్రీ.శ. 1872 వ సంవత్సరము వరకు సురపురము ఆంగ్లప్రభుత్వపు అధీనంలోనుండినది.

తదుపరి భారతమాత సంపూర్ణస్వాతంత్ర్యప్రాప్తి వరకు నిజాము ప్రభుత్వమునకు 'సర్ఫేఖాస్' అయినది. తదుపరి కర్ణాటకలో విలీనమయినది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

– स्वातन्त्र्यमहावीरः सुरपुरवेङ्कटनायकः युवा कारागृहे –

गूढचारैः प्रागेव विदितसर्वोदन्तजातः सालारजङ्ग इति नामा निजामस्य मुख्यामात्यः वेङ्कटनायकं बद्धुम् आङ्ग्लसर्वकारवशीकर्तुं तदनुग्रहं प्राप्तुं यतमानः प्रतीक्षमाण आसीत्।

वेङ्कटनायकस्तु "मम संस्थाने युद्धविरामो न भविष्यत्येव अविलम्बितमेव पर्याप्तं सैन्यसङ्ग्रहं प्राप्य यास्यामि स्वातन्त्र्यरक्षणं करिष्यामि" इति शुभाशये मग्नः सैन्यसङ्ग्रहकरणे। अकाण्ड एव गूढचारैर्भटैश्च बद्धः। अनुयायिनः तत्र नासन्। नीतश्च सालारजङ्गसमीपम्। तत्र तस्य पार्श्वे तमेव वृद्धं जपमालाहस्तमैक्षत। मनसि अतीव दुःखितश्च। हा धिक् विश्वासघातुकान् स्वातन्त्र्यद्वेषिणो वञ्चकाँश्चेति शशाप। तदनु स रसदन्तशासकस्य वशीकृतः।

-స్వాతంత్ర్యమహావీరుడు, సురపురవేంకటనాయకుడు యువకుడు
కారాగృహములో బంధింపబడెను-

గూఢచారులద్వారా ముందుగానే వృత్తాంతమునంతయు నెరిగిన సాలార్ జంగ్ అను నిజాము ముఖ్య అమాత్యుడు వేంకటనాయకుణ్ణి బంధించి ఆంగ్లేయులకప్పగించి వారి అనుగ్రహమును పొందుటకై వేచియుండెను.

వేంకటనాయకుడేమో నా సంస్థానమందు యుద్ధవిరామము సంభవించబోదు. ఆలస్యం కాకుండానే చాలినంత సైన్యమును కూడబెట్టి వెళతాను. స్వాతంత్ర్యాన్ని రక్షిస్తాను అని ఉన్నతాశయములలో మునిగితేలుతున్నాడు. హఠాత్తుగా గూఢచారులచే, భటులచే బంధింపబడ్డాడు. అనుచరులు అక్కడలేకున్నారు. సాలార్ జంగ్ దగ్గరికి తీసుకుని పోబడ్డాడు. అక్కడ అతడి ప్రక్కన చేతిలో జపమాలను పట్టుకున్న పూర్వపు ముదుసలిని చూచాడు. మనస్సులో చాలా దుఃఖించాడు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

इदानीं निजामः आङ्ग्लप्रभुत्वस्य पूर्णकृपापात्रं बभूव। यावद्विचारणा समाप्तिं सेकन्दराबादकारागृहे निक्षिप्तः सुरपुरं वीराधिवीरो महानेता स्वातन्त्र्यसर्वस्वो निजामाङ्ग्लसर्वकारपरमद्वेषी गोसलवंशान्तिमनृपतिः बहरीबलवन्तबहादूर श्री वेङ्कटनायकः।

1. निजामो निष्कण्टकोऽभवत्।
2. तैलर् राजनीतिः सफला अभवत्।
3. आङ्ग्लप्रशासको गतचिन्तोऽदृश्यत।
4. निर्वैरमासीत् आङ्ग्लसाम्राज्याधिपत्यम्।
5. अतीव खिन्ना स्वातन्त्र्यदेवी अश्रूणि मुमोच।

तस्मिन्नेव समये वराडतः हैद्राबादसंस्थानमागतः तैलरः कारागृहे राजानं

విశ్వాసఘాతకులకు, స్వాతంత్ర్యద్రోహులకు, మోసకారులకు ధిక్కారమని శపించెను. పిమ్మట అతడు రసదంతశాసకునికి వశపరచబడ్డాడు.

ఇప్పుడు నిజాము ఆంగ్లప్రభుత్వపు కృపకు పూర్తిగా పాత్రుడయ్యాడు. సురపురవీరాధివీరుడు మహానాయకుడు, స్వాతంత్ర్యసర్వస్వుడు నిజాము ఆంగ్లప్రభుత్వములను బహుద్వేషించువాడు, గోసలవంశపు చివరిరాజు బహరీ బలవంత బహాదూర్ శ్రీ వేంకటనాయకుడు విచారణ పూర్తయ్యేవరకు సికిందరాబాద్ కారాగారంలో ఉంచబడ్డాడు.

1. నిజాము నిష్కంటకుడాయెను. 2. టేలర్ రాజనీతి ఫలించెను.
3. ఆంగ్లశాసకుల చింత దూరమాయెను. 4. ఆంగ్లసామ్రాజ్యాధిపత్యము శత్రురహితమైనది. 5. చాలా ఖిన్నురాలైన స్వాతంత్ర్యదేవి కన్నీరు కార్చింది.

అదే సమయంలో వరాడ్ నుండి హైద్రాబాద్ సంస్థానానికి విచ్చేసిన టేలర్ కారాగృహమందున్న రాజును చూచి మాట్లాడాడు. నిర్భయముగా రాజు 'శత్రువులు రచించిన కుటిలతంత్రాన్ని వివరించాడు. స్వాతంత్ర్యప్రియుడు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

दृष्ट्वाऽभाषत। निर्भयो राजा तस्मै शतृभि रचितं सर्वं कुटिलतन्त्रविवरणमदात्। "पुनश्च स्वायत्तप्रियो नापराधी। यथापराधी दण्ड्यस्तथा माभूत् मद्विषये। जातः स्वतन्त्रः म्रिये स्वतन्त्र इति तेनाभाणि।"

–सैनिकन्यायालये विचारणा –

सुरपुरराजा वेङ्कटनायक आङ्ग्ल(ब्रिटिष्) साम्राज्यविरुद्धे उद्देशपूर्वकं युद्धमकार्षीत् इति आपादितः। न्यायालये दीर्घविचारणा कृताऽभवत्। आपादना पञ्जीकृता। तैलरः रसदन्ताय वेङ्कटनायकस्य नृपतेः स्पष्टोक्तिं न्यवेदयत्।

पुनः सैनिकन्यायालये बहुदिनसुदीर्घविचारणानन्तरं राजा आङ्ग्ल (ब्रिटिष)साम्राज्यद्रोही महापराधीति निर्णयोऽभवत्। साम्राज्यद्रोहिणे तस्मै सैनिकन्यायालयो मरणदण्डमन्वमन्यत।

అపరాధి కాజాలడు. అపరాధిని దండించినట్లుగా నా విషయమందు వ్యవహరించరాదు. స్వతంత్రుడిగా పుట్టాను, స్వతంత్రుడిగానే మరణిస్తాను' అని బదులిచ్చాడు.

-సైనికన్యాయాలయములో విచారణ -

సురపురరాజు వేంకటనాయకుడు ఆంగ్లసామ్రాజ్యానికి విరుద్ధంగా ఉద్దేశపూర్వకంగా యుద్ధం చేసాడని ఆరోపించబడింది. న్యాయాలయంలో సుదీర్ఘమైన విచారణ కొనసాగింది. ఆరోపణ నమోదయ్యింది. టేలర్ రసదంతునికి రాజా వేంకటనాయకుని స్పష్టవచనాలను తెలిపాడు. సైనికన్యాయాలయములో చాలా రోజులపాటు సుదీర్ఘంగా విచారించిన పిమ్మట రాజు ఆంగ్లసామ్రాజ్యద్రోహి మహాపరాధియని నిర్ణయింపబడింది. సామ్రాజ్యద్రోహియైన యితడికి సైనికన్యాయాలయము మరణదండనమును విధించినది. రసదంతశాసకుడు ఆ మరణదండనమును తన అధికారబలంతో ఆజన్మకారాగారము క్రింద మార్పుచేయించాడు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

रसदन्तशासकः तन्मरणदण्डं स्वाधिकारबलेन आजन्मकारागृहवासे परिवर्तितमकरोत्। स्वानुग्रहप्रदर्शनं कुर्वता गवरनरजनरलप्रशासकेन दण्डावधिः अल्पीकृतः। तस्याध्यादेशे–

1. तस्य केवलं चतुर्वर्षकारागृहवासः। मद्रासचङ्गलपेट इति स्थाने।
2. तेन साकं तत्पत्न्यः गृहसेवकाश्च।
3. विधेये तस्मिन् राज्याधिकारः पुनः।

बाल्यात् प्रभृति आङ्ग्ल(ब्रिटिष्)सर्वकारकुटिलराजतन्त्रज्ञः राजा वेङ्कटनायकः महागम्भीरमुखमुद्रया अश्रुणोत् अध्यादेशम्। तद्रचितषड्यन्त्रं तस्यैकवीरस्य स्वातन्त्र्यप्रियस्य मनोरञ्जकमेवासीत्।

तं सैन्यसंरक्षणे मद्रासपट्टणं प्रेषयितुं प्रबन्धो जातः। निर्दिष्टे दिवसे कर्नूलप्रदेशे पत्न्यः सेवकाश्च सुरपुरादागमिष्यन्तीति श्रुत्वा सन्तुष्ट इवादृश्यत। शिबिकायामुपविष्टः रक्षकैस्सशस्त्रभटैः परिरक्ष्यमाण आसीत्।

తన అనుగ్రహాన్ని ప్రదర్శిస్తూ గవర్నర్ జనరల్ ప్రశాసకుడు శిక్షాకాలాన్ని తగ్గించాడు. అతడి ఆదేశంలో –

1. మద్రాస్ చంగల్ పేట అనే స్థానంలో నాలుగు సంవత్సరాల కారావాసము.
2. అతడితోపాటు అతడి భార్యలు, ఇంటి నౌకర్లు
3. విధేయుడుగా పరివర్తనము చెందగానే తిరిగి రాజ్యధికారమొసగబడును.

బాల్యము నుండి ఆంగ్లప్రభుత్వపు కుటిలరాజతంత్రాన్నెరిగినవాడైన రాజా వేంకటనాయకుడు చాలా గంభీరమైన ముఖముద్రతో తీర్పును విన్నాడు. వారి షడ్యంత్రము వీరుడైన ఆ స్వాతంత్ర్యప్రియునికి మనోరంజకముగానుండెను.

అతడిని సైన్యసంరక్షణలో మద్రాసు పట్టణానికి పంపించటానికి ఏర్పాట్లు జరిగాయి. నిశ్చయించిన రోజున కర్నూలు ప్రదేశమునుండి భార్యలు, సేవకులు సురపురమునుండి వస్తారని విని సంతోషించినట్లుగా

In Public domain. Digitization Muthulakshmi Research Academy

-अन्तः-

एतत्सर्वम् आटविकव्याघ्रायमाणस्य स्वातन्त्र्यप्रेमिणो वेङ्कटनायकस्य बन्धनमेवादृश्यत। स्वापजये आङ्ग्लैः दर्शिता दया तस्य मरणान्ताऽभवत्। स्वस्य स्वातन्त्र्याभिमानम् अपहसितमित्यमन्यत प्रायः। यदि स स्वतन्त्रो भवेत् सर्वान् तान् यमसदनं नयेत्। तस्य रुधिरं तप्तं भवेत् तस्य सर्वेऽवयवा उद्रिक्ताश्च भवेयुः। स्वातन्त्र्यमरणं श्रेयस्करं कीर्तिदं स्वर्गदं स्वायत्तप्रचोदनमिति तेन निर्धारितं भवेदेव। नेत्रे निमील्य तेन स्वेष्टदेवः वेणुगोपालः स्मृतो भवेदेव मनसा।

तस्य दिवसस्य निवासस्थाने सर्वे न्यवसन् जलाशयसमीपे। रक्षणाधिकारी स्वस्य गुलिकास्त्रस्य (रिवालवर) कटिपट्टिकां शिथिलीकृत्य राज्ञः पटके कूर्चेन संलग्नां कृत्वा गतो बहिः। स मुखप्रक्षालनसमये अग्निगुलिकास्फोटनघोरशब्दमशृणोत्। प्रधावन् तत्र गतः अधिकारी। मृतं

కనిపించెను. పల్లకిలో కూర్చున్నవాడు రక్షకులచేత శస్త్రధారులైన భటులచేత రక్షింపబడుచుండెను.

- అంతము -

• ఇదంతయూ అరణ్యవ్యాఘ్రముతో సమానుడైన, స్వాతంత్ర్యప్రేమికుడైన వేంకటనాయకుని బంధనములాగా కనిపించెను. అతడి అపజయమునందు ఆంగ్లేయులచే ప్రదర్శించబడిన దయ అతడి మరణమునకు కారణమాయెను. తన స్వాతంత్ర్యాభిమానము వెక్కిరించబడినదని వేంకటనాయకుడు తలచెను. అతడు స్వతంత్రుడైనట్లైతే వారందర్నీ యమసదనానికి పంపేవాడు. అతడి రక్తం సలసల మరుగుచుండవచ్చును. అతడి అవయవాలన్నీ ఉద్రిక్తములైయుండవచ్చు. స్వచ్ఛందమరణము శ్రేయస్కరము, కీర్తినొసగేది, స్వర్గాన్నిచ్చేది, స్వాతంత్ర్యప్రచోదకమని నిర్ధారించుకొనియుండవచ్చు. కళ్ళు మూసుకొని తన యిష్టదేవత అయిన వేణుగోపాలుని మనస్సులో తలచుకొనియుండవచ్చు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

राजानमैक्षत। अग्निगुलकं तस्य पृष्टं प्रविश्य उदरं भित्वा तं शयितमकार्षीत्। इदमाकस्मिकं वा मारणं वा इति सुस्पष्टं नाभवत्। राजा श्रीवेङ्कटनायको वीरमरणकीर्तिवनितामकुस्यत्। अन्यायात्याचार विरुद्धे क्रान्तिं विधाय सुरपुरराज्यस्यान्तिमनृपतिः हुतात्माऽभवत्। स्वातन्त्र्यदेवीं पूजयित्वा तस्याश्चरणयोः अम्लानस्वर्गीयसुभगकुसुममभवत्। स्वातन्त्र्यसमर सर्वजिद्यज्ञे स्वदेहम् आहुतीकृत्य स्वजीवनमणिं भारतमातुश्चरणकमलयोः उपायनीकृत्य च वीरस्वर्गभाजः श्रीमतो वेङ्कटनायकस्य स्मारकचिह्नरूपः कीर्तिस्तम्भः स्वातन्त्र्यान्दोलनशताब्द्युत्सवे सुरपुरे स्थापितः।

ఆ రోజు జలాశయసమీపంలో అందరూ బస చేసారు. రక్షణాధికారి తన తుపాకి ఉన్న బెల్టును వదులు చేసి రాజు గుడారంలో కొక్కేనికి తగిలించి బయటికి వెళ్ళాడు. అతడు ముఖాన్ని కడుక్కుంటున్న వేళలో తుపాకి పేలిన భయంకర శబ్దాన్ని విన్నాడు. అధికారి పరిగెత్తుకుంటూ అక్కడికి వెళ్ళాడు. చనిపోయిన రాజును చూచాడు. తుపాకి గుండు వీపులో నుండి చొచ్చుకొనిపోయి, పొట్టను చీల్చుకొని, అతడ్ని శాశ్వతనిద్రలోకి పంపినది. ఇది అకస్మాత్తుగా జరిగిందా లేక హత్యయా అన్నది స్పష్టము కాలేదు.

రాజా శ్రీ వేంకట నాయకుడు వీరమరణకీర్తి వనితను వరించెను. అన్యాయాలకు, అత్యాచారాలకు విరుద్ధంగా ఉద్యమాన్ని నడిపి సురపురరాజ్యపు చివరి రాజు ఆత్మార్పణము గావించెను. స్వాతంత్ర్యదేవిని పూజించి ఆమె చరణములందలి వసివాడని స్వర్గలోకపు అందమైన పూవాయెను. స్వాతంత్ర్యసమరమనే సర్వజిత్ యజ్ఞమునందు తన శరీరాన్ని ఆహుతినొనర్చి స్వజీవనమణిని భారతమాత చరణకమలములందు బహుమతిగా యిచ్చిన, వీరస్వర్గమునొందిన శ్రీమంతుడు వేంకటనాయకుడి స్మారకచిహ్నరూపమైన కీర్తిస్తంభము స్వాతంత్ర్యాందోళన శతాబ్ది ఉత్సవములో సురపురమందు స్థాపించబడింది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

सुरपुरराजवंशावलिः

कल्पनायकः (1515)

चिक्कहनुमनायकः (1523तः 1538 जलदुर्गे)

झम्पनायकः – गड्डेपामनायकः

(ज्येष्ठ) लिङ्गनायक (गुडगण्टे) गड्डेपिड्डनायकः मदगजमल्लः(वागिनगिरौ)

1653तः 1680

पीताम्बरबहरीपिड्डनायकः (1726)

पीताम्बरपामनायकः (सुरपुरे)1741

द्वितीयपिड्डनायकः (1742तः 1746)

छिन्नकरवेङ्कटनायकः (1747तः 1752)

राघवपामनायकः 1774

देवेन्द्रवेङ्कटनायकः 1801

कान्ताम्बा 1802

पिड्डनायकः

कृष्णनायकः

वेङ्कटनायकः1853तः 1858

In Public domain. Digitization Muthulakshmi Research Academy

- వంశవృక్షము -

కల్పనాయకుడు 1515

చిక్కహనుమనాయకుడు – 1523 – 1538 (జలదుర్గమందు)

ఝుంపనాయకుడు – గడ్డె పామనాయకుడు

లింగనాయకుడు (పెద్దకొడుకు) (గుడగుంటనందు

గడ్డెపిడ్డనాయకుడు మదగజమల్లు (వాగినగిరినందు) 1653-1680

పీతాంబరబహరీ పిడ్డనాయకుడు 1726

పీతాంబరపామనాయకుడు – (సురపురమందు) 1741

ద్వితీయపిడ్డనాయకుడు 1742-1746

ఛిన్నకర వేంకటనాయకుడు 1747-1752

రాఘువపామనాయకుడు 1774

దేవేంద్రవేంకటనాయకుడు 1801

కాంతాంట – 1802

పిడ్డనాయకుడు

కృష్ణనాయకుడు

వేంకటనాయకుడు 1853-1858

In Public domain. Digitization Muthulakshmi Research Academy

In Public domain. Digitization Muthulakshmi Research Academy

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ISBN-978-93-80171-29-6

Sanskrit Academy
Osmania University
Hyderabad